పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR)
మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 102 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మంగళవారం 14-7-2026 పేజీలు 12 వెల 5/-

# కలిసి సాధిద్దాం!

## రాష్ట్ర విశాల ప్రయోజనాలే లక్ష్యంగా పని చేద్దాం

**మెట్రో రైలు పనులు ముందుకు సాగేలా చూడండి**

**ఆర్ఆర్ఆర్‌కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం రావాల్సి ఉంది**

**మూసీ టెండర్లు అర్బన్ చాలెంజ్ ఫండ్ కిందకు వచ్చేలా చూడాలి**

**తుంగభద్రలో పూడిక తొలగింపుకు కేంద్ర మంత్రి ఓకే.. మీరూ కలవండి**

**తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుపై మహారాష్ట్ర ముఖ్యమంత్రిని కలుద్దాం**

**గోదావరి-కావేరీ అనుసంధానంతో మనకు నీళ్లు, నిధులు వస్తాయి**

**ఎంపీలకు సీఎం రేవంత్ నిర్దేశం**

**పార్టీలకతీతంగా ఎంపీలు ఏ సమాచారం అడిగినా ఇవ్వాలని అధికారులకు ఆదేశం**




**హైదరాబాద్, జూన్ 13 : మీడియా టుడే**
తెలంగాణ రాష్ట్ర విశాల ప్రయోజనాలే లక్ష్యంగా పని చేయాలని ఎంపీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఈ విషయంలో రాజకీయాలకతీతంగా కలిసి ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. నీటి పారుదల ప్రాజెక్టులు, మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన అనుమతుల సాధనపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈనెల 20వ తేదీ నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో కేంద్రంలో పెండింగ్‌లో ఉన్న అంశాలపై ఎంపీలకు ప్రజా భవన్‌లో సోమవారం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఏర్పాటు చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. "హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటుకు కేంద్ర ఆర్థిక శాఖ అనుమతి అవసరం. ఇందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి విజ్ఞప్తి చేయాలి. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలో 95 శాతం భూ సేకరణ పూర్తయింది. ఆ పనుల ప్రారంభానికి, దక్షిణ భాగం ఆర్ఆర్ఆర్ భూ సేకరణకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపాల్సి ఉంది. ఈ అంశంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. మూసీ పునరుజ్జీవ పనుల్లో మొదటి దశ టెండర్లకు వచ్చింది. వీటిని అర్బన్ చాలెంజ్ ఫండ్ కింద తీసుకునే విషయంలో కేంద్రం అప్రూవల్ లెటర్ ఇవ్వాల్సి ఉంది. ఇందుకు కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ను కలిసి విజ్ఞప్తి చేయాలి" అని ఎంపీలకు సూచించారు. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వానికి సహకరిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-1 స్వాధీనం, ఫేజ్-2 విస్తరణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంతో చర్చల సరళిని సీఎం రేవంత్ ఎంపీలకు వివరించారు. ఇందుకు ఎస్‌బీఐ క్యాప్స్‌ని కన్సల్టెంట్‌గా నియమించేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని, ఆ ప్రక్రియ త్వరగా ముందుకు సాగేలా చూడాలని ఎంపీలకు సూచించారు. ఈ విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డిలకు విజ్ఞప్తి చేశారు. అంతరాష్ట్ర నదీ జలాల విషయమై ఇటీవల కర్ణాటకలో జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ ఆధ్వర్యంలో ఏపీ, కర్ణాటక ముఖ్యమంత్రులతో చర్చించిన అంశాలను ఎంపీలకు సీఎం రేవంత్ వివరించారు. "తుంగభద్ర నుంచి తెలంగాణకు 15.09 టీఎంసీలు రావాలి. పూడిక కారణంగా 5 టీఎంసీలకు మించి రావడం లేదు. డ్యామ్‌తోపాటు కాలువల్లో పూడిక తొలగింపునకు ఏపీ, కర్ణాటక సహకరించేలా ఒప్పించాలని పాటిల్‌ను కోరాం. ఈ అంశంపై ఎంపీలు కేంద్రమంత్రిని కలవాలి" అని సూచించారు.

## ఉన్మాది రాజ్‌కుమార్

# ఆత్మహత్య..

**6 హత్యల కేసు నిందితుడు గడ్డిమందు తాగి బలవన్మరణం**

**పెంజర్ల గ్రామంలోని పొలంలో మృతదేహం లభ్యం**

**గుర్తించి డయల్ 100కు సమాచారమిచ్చిన స్థానికులు**

**హత్యాకాండకు ముందు నిందితుడి సెల్ఫీ వీడియో**



**హైదరాబాద్, జూన్ 13 : మీడియా టుడే**
రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన ఆరు హత్యల కేసు నిందితుడు రాజ్‌కుమార్ కథ ముగిసింది. మైనర్ బాలిక, భార్యాపిల్లలతో సహా ఆరుగురిని దారుణంగా చంపి తప్పించుకు తిరుగుతున్న ఉన్మాది ఆత్మహత్య చేసుకున్నాడు. సోమవారం తన మేనమామ గ్రామమైన పెంజర్లలో ఓ పొలంలో రాజ్‌కుమార్ మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. మృతదేహం పక్కన గడ్డిమందు డబ్బా పడి ఉంది. ఓ వెంచర్‌కు ఆనుకుని ఉన్న వ్యవసాయ భూమిలో ఓ మృతదేహం పడి ఉందంటూ స్థానికులు సాయంత్రం 4గంటల సమయంలో డయల్ 100కు ఫోన్ చేసి చెప్పారు. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని ముఖ కవళికల ఆధారంగా మృతుణ్ని రాజ్‌కుమార్‌గా గుర్తించారు. అతని సోదరుడిని అక్కడికి రప్పించి నిర్ధారించారు. నోటివెంట రక్తం, నురగ ఉండడంతోపాటు శరీరం పూర్తిగా బిగుసుకుపోవడంతో.. అతడు గడ్డిమందు తాగి అప్పటికే ఏడెనిమిది గంటలు గడిచి ఉంటుందని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్లకు తరలించారు. రంగారెడ్డి జిల్లా షాబాద్‌కు చెందిన రాజ్‌కుమార్.. ఓ మైనర్ బాలికపై వేధింపులకు పాల్పడి.. ఆమె కుటుంబ సభ్యులు పోక్సో కేసు పెట్టడంతో ఆమెను, ఆమె తల్లి, నానమ్మ సహా తన భార్యను, ఇద్దరు పిల్లలను గొంతు కోసి కిరాతకంగా హత్య చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ కేసులో నిందితుణ్ని పట్టుకునేందుకు పోలీసులు మూడు రోజులుగా విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు.

# మాకు క్షమాపణ చెప్పాలి..

## మెల్‌బోర్న్ మీట్స్ మోదీ కార్యక్రమ నిర్వాహకులు



**మెల్‌బోర్న్ మీడియా టుడే**
మెల్‌బోర్న్ మీట్స్ మోదీ కార్యక్రమంపై కొందరు కాంగ్రెస్ నేతలు చేసిన ఆరోపణలను కార్యక్రమ నిర్వాహకులు ఖండించారు. ఈ విషయమై తమకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు కూడా లేఖ రాశారు.

ఇటీవల ఆస్ట్రేలియాలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన సందర్భంగా మెల్‌బోర్న్ మీట్స్ మోదీ కార్యక్రమం జరిగిన విషయం తెలిసిందే. అయితే, ఈ కార్యక్రమానికి జనాల్ని డబ్బులు ఇచ్చి పిలిచారని సీనియర్ నేత పవన్ ఖేరాతో పాటు ఇతర కాంగ్రెస్ నేతలు చేసిన ఆరోపణలను కార్యక్రమ నిర్వాహకులు తమ లేఖలో ఖండించారు. కాంగ్రెస్ నేతల ఆరోపణలు అసత్యాలని, అమర్యాదకరమని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రధాని మోదీ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన వారందరూ తమంతట తాముగా సొంత ఖర్చులతో అక్కడికి వచ్చారని అన్నారు. బీజేపీగానీ, భారత ప్రభుత్వం గానీ ఆస్ట్రేలియా ప్రభుత్వం గానీ ఈ ఖర్చులకు డబ్బులు చెల్లించలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ బేరర్లు, ఇతరుల వ్యాఖ్యలు ఆస్ట్రేలియాలో ఎన్నారైల వ్యక్తిత్వంపై వేలెత్తి చూపేలా ఉన్నాయని అన్నారు. వారందరినీ డబ్బులిచ్చి రప్పించారని అనడం భారతీయ ఆస్ట్రేలియన్లను అవమానించడమేనని స్పష్టం చేశారు. దేశీయ రాజకీయాలకు ఎన్నారైలు మూల్యం చెల్లించేలా చేయకూడదని వ్యాఖ్యానించారు. మెల్‌బోర్న్ మీట్స్ మోదీ కార్యక్రమంలో ఆస్ట్రేలియా ప్రధాని ఆంథొనీ అల్బనీస్ కూడా పాల్గొన్న విషయం తెలిసిందే.

# మార్చి 31నాటికి పోలవరం సిద్ధం!

## అప్పటికల్లా తొలిదశ పూర్తిచేసి ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తాం

- 18న రాష్ట్రానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల
- మొదటి దశ పనులన్నిటికీ నిధులు కోరతాం
- రెండో దశ పనులకూ చాలా డబ్బు కావాలి
- ప్రాజెక్టును 37 సార్లు సందర్శించా.. 136 సార్లు వర్చువల్ రివ్యూ చేశా
- ఆగస్టు 14న అనకాపల్లిలో గోదావరి జలాలకు అఖండ హారతి
- శ్రీశైలంలో నిల్వలుంటే సెప్టెంబరు 1న వెలిగొండ నుంచి నీటి విడుదల
- మూడేళ్లలో 36 ప్రాధాన్య ప్రాజెక్టులు పూర్తి
- ఏపీ సీఎం చంద్రబాబు



**అమరావతి, జూలై 13 :మీడియా టుడే**
రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టు తొలిదశ పనులన్నీ వచ్చే మార్చి 31వ తేదీ నాటికి పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఆపై గోదావరి నదికి వరద వచ్చిన వెంటనే ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తామని వెల్లడించారు. ఈ నెల 18వ తేదీన రాష్ట్రానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వస్తున్నారని.. పోలవరం తొలిదశలో కేంద్రం నుంచి రావలసిన నిధులు మంజూరు చేయాలని కోరతామని చెప్పారు. సోమవారం ఆయన పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. అంతకుముందు మధ్యాహ్నం 12.15 గంటలకు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండల పరిధిలోని ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్దకు వెళ్లారు. రూ.153 కోట్ల వ్యయంతో చేపట్టిన 117 కొత్త గేట్ల ఏర్పాటు పనులకు శ్రీకారం చుట్టారు. అక్క డ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఇరిగేషన్ అధికారులతో మాట్లాడారు. ఆ తర్వాత పిచ్చుకలంకలో రైతులతో ఏర్పాటుచేసిన భారీ సభలో ప్రసంగించారు. తర్వాత పోలవరం ప్రాజెక్టు ప్రాంతంలో వర ద ప్రవాహాన్ని హెలికాప్టర్లో తిలకించారు. అనంతరం క్షేత్ర స్థాయికి వెళ్లి ఎర్త్ కమ్ రాక్ ఫిల్(ఈసీఆర్ఎఫ్) డ్యాం గ్యాప్-2, గ్యాప్-1, జలవిద్యుత్కేంద్రం, ట్విన్ టన్నెళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారుల తో, జిల్లా కలెక్టర్లతోనూ ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. తాను ఇప్పటికి 37 సార్లు పోలవరం ప్రాజెక్టు ను సందర్శించానని.. 136 సార్లు వర్చువల్‌గా సమీక్షించానని గుర్తుచేశారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..

**ఆ వెంటనే రెండో దశ పనులు..**
2019లో టీడీపీ గెలిచి ఉంటే 2021 నాటికి పోలవ రం పూర్తయ్యేది. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పనుల ను మరింత వేగవంతం చేసి ప్రస్తుతం 89 శాతం పురోగతి సాధించాం. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ నాటికి పోలవరం తొలిదశ పనులు పూర్తయిన వెంట నే.. రెండో దశ పనులు ప్రారంభిస్తాం. అధిక నిధులు వ్యయం చేయాల్సి ఉన్నందున.. రానున్న మూడేళ్లలో రెండో దశ పనులు పూర్తి చేయడం కష్టమే. శ్రీశైలం జలాశయంలోకి కృష్ణా జలాలు వచ్చి నీటి నిల్వలు చేరితే.. సెప్టెంబరు 1న వెలిగొండ ప్రాజెక్టు నుంచి నీరు విడుదల చేస్తాం. ప్రాజెక్టు టన్నెల్ పనులు పూర్తికాకుండా.. ఎన్నికలకు ముందు హడావుడిగా వెలిగొండను జాతికి అంకితం ఇస్తున్నట్లు ప్రకటించి నాటి సీఎం జగన్ ప్రజలను మోసం చేశారు.

# వరి సాగును నియంత్రించండి

**ఆరు తడి పంటలను ప్రోత్సహించండి.. వర్షాల్లేవు, డెడ్ స్టోరేజీకి రిజర్వాయర్లు**

**ఆగస్టులోనూ వానలు అనుమానమే**

**3దశల్లో ప్రత్యామ్నాయ ప్రణాళిక**

**రైతులు వరికి బదులుగా చిరుధాన్యాల సాగు చేసేలా అవగాహన కల్పించాలి**

**ఎల్‌నినోపై సమీక్షలో మంత్రి తుమ్మల**




**హైదరాబాద్, జూలై 13: మీడియా టుడే**
రాష్ట్రంలో కరువు పరిస్థితులతో పాటు రిజర్వాయర్లన్నీ డెడ్‌స్టోరేజీకి చేరుకున్నందున వరిసాగును నియంత్రించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. నీళ్లు ఎక్కువగా అవసరం రాని ఆరుతడి పంటలను సాగుచే యాలని రైతులకు పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులోని ఇక్రిశాట్‌లో వ్యవసాయ, విద్యుత్తు, ఉద్యానవన, వాతావరణ, పశుసంవర్ధక, భూగర్భజల, నీటిపారుదల శాఖల అధికారుల తో సోమవారం తుమ్మల సమీక్ష నిర్వహించారు. ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు అనుసరించాల్సిన వ్యూహం, ప్రత్యామ్నాయ పంటల సాగుపై చర్చించారు. ఎల్‌నినోను ఎదుర్కోవటానికి జిల్లాల వారీగా ప్రణాళికలను రూపొందించి అమలుచేయాలని అధికారులను ఆదేశించారు.

# దోపిడీ యంత్రాంగంగా విద్యా వ్యవస్థ

## విప్లవాత్మక మార్పులకు ఇదే సమయం: రాహుల్



**న్యూఢిల్లీ, జూలై 13: మీడియా టుడే**
దేశ విద్యా వ్యవస్థ మోసపూరిత దోపిడీ యంత్రాంగంగా మారిపోయిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మండిపడ్డారు. విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తేవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఇప్పటికే ఎన్నికల వ్యవస్థను భ్రష్టు పట్టించారని.. విద్యా వ్యవస్థలో పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నా ప్రధాని మోదీ, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మౌనం వహించి జవాబుదారీతనం నుంచి తప్పుకొన్నారని దుయ్యబట్టారు. 'అవినీతి, అన్యాయం, పక్షపాతం, నిజాయితీ లోపించడం.. ఈ నాలుగు పదాలు నేను చెబుతున్నవి కాదు.. దేశంలోని విద్యార్థులు మన విద్యా వ్యవస్థను ఉద్దేశించి వాడుతున్న పదాలు' అని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ చేపట్టిన 'ఛత్రోన్ కీ గూంజ్' కార్యక్రమంలో భాగంగా ఈ నెల 17న డెహ్రాడూన్‌లో తలపెట్టిన ర్యాలీకి భారీగా తరలిరావాలన్నారు.

# మా రక్తం తీసుకో.. రైతులను ఆదుకో

**ఎల్లంపల్లి వట్టిపోతే హైదరాబాద్‌కు తాగునీరెట్లా?**

**బేషజాలు వదిలి నీటిని ఎత్తిపోయండి**

**సీఎంను ఉద్దేశించి కేటీఆర్ వ్యాఖ్యలు**

**రక్తం ఇచ్చి ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి నిరసన**

**రక్తం ప్యాకెట్లతో రేవంత్ ఇంటికి వెళ్తున్న బీఆర్ఎస్ నేతల అరెస్ట్**



**కరీంనగర్ జూలై 13 మీడియా టుడే**
'సీఎం రేవంత్‌రెడ్డీ.. కావాలంటే మా రక్తం తీసుకో.. కానీ, రైతులకు సాగు నీరిచ్చి ఆదుకో' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలోని అన్ని జలాశయాల్లో నీటి మట్టాలు 20 శాతానికి పడిపోయాయన్నారు. మేడిగడ్డ వద్ద నీటి మట్టం 92.5 మీటర్లు ఉన్నప్పుడు నిరభ్యంతరంగా నీళ్లు ఎత్తిపోయవచ్చని వెల్లడిం చారు. అక్కడి నుంచి అన్నారం, సుందిళ్ల, మిడ్‌మానేరుకు రోజూ 2-3టీఎంసీల నీటిని ఎత్తిపోస్తే.. 50 రోజుల్లో రాష్ట్రంలోని అన్ని జలాశయాలను నింపవచ్చని తెలిపారు. మేడిగడ్డతో తమకు సంబంధం లేదని, అక్కడి నుంచి సుమారు 18 కిలోమీటర్ల దూరంలో ఉన్న కన్నెపల్లి పంపులను ప్రారంభించాలని మాత్రమే కోరుతున్నామన్నారు. కరీంనగర్ సమీపంలోని లోయర్ మానేరు డ్యామ్(ఎల్ఎండీ)ను సోమవారం ఆయన సంద ర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు లపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమ ర్శించారు. ఎల్లంపల్లికి నీటిని ఎత్తిపోయకపోతే సాగునీటికే కాదు భవిష్యత్తులో హైదరాబాద్‌కు తాగునీటి ఎద్దడి ఏర్పడుతుందన్నారు. "మేడిగడ్డ దెబ్బతిన్న తర్వాత రెండు రోజుల్లోనే క్షేత్ర స్థాయిలో పరిశీలించకుండానే ఎన్‌డీఎస్ఏ రిపోర్టు ఇచ్చింది. అది ఎన్‌డీఎ?సఏ కాదు.. ఎన్డీఏ రిపోర్టు" అని విమర్శించా. ఇప్పటికైనా బేషజాలకు పోకుండా గోదావరి నీటిని ఎత్తిపోయాలని కోరారు. కాగా, 'నా రక్తం తీసుకోండి.. రైతులకు నీళ్లు ఇవ్వండి..' అంటూ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి స్వయంగా రక్తదానం చేసి నిరసన తెలిపారు. శ్రీరామ్‌సాగర్ పరిధిలోని ముప్కాల్ పంప్‌హౌజ్ వద్ద రైతులతో కలిసి ఆయన మాట్లాడుతూ పంటలు కాపాడేందుకు కాళేశ్వరం నీటిని ఎత్తిపోయాలని డిమాండ్ చేశారు. అనంతరం బాల్కొండ రైతులు ఇచ్చిన రక్తం ప్యాకెట్లు, వినతిపత్రాన్ని ఎస్సారెస్పీ అధికారులకు అందజేసి.. సీఎం రేవంత్‌కు పంపించాలని కోరారు. కాగా, తెలంగాణ భవన్‌లో 'రేవంత్‌రెడ్డికి రక్తదానం' పేరిట బీఆర్ఎస్ యువజన విభాగం, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.

# 30-32 మంది మానవ మృగాలు 13సంవత్సరాల అమ్మాయిపై అత్యాచారం

**అమ్మాయి వాంగ్మూలం వింటుంటే వళ్ళు జలదరించింది**

**2012 లో జరిగిన నిర్భయ ఘటన ఇంకా కళ్ళ ముందే ఉంది, ఇది మరో నిర్భయ కేసు**

**అనూరాధ రావు అధ్యక్షురాలు - బాలల హక్కుల సంఘం**






**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జులై 13:** రాజస్థాన్లోని శ్రీనగర్ జిల్లాలో జూన్ 18, 2026 న ఇంటికి వెళ్లాలని ఆటో ఎక్కిన 13 సంవత్సరాల బాలిక, , హోటల్ జాయ్ ఇన్ ఈ బాలికను డ్రైవర్ నేను తీసుకెళ్లి, హోటల్ యజమాని మయాంక్ సైన్కు 50 వేలకు అమ్మేశాడు.అక్కడ నుంచి వివిధ హోటళ్లలో 30-32 మంది మానవ మృగాలు ఆ అమ్మాయిపై అత్యాచారం. చేశారు ఐదు రోజులు. ఆ పాపను చేతులు కట్టి, మద్యం తాగించి నరకం చూపించారు. బాలిక అరుపులు,బాధ, దుఃఖం ఎవరికి వినపడలేదు, కరగలేదు. పైశాచికత్వం ప్రదర్శించారు.జూన్ 22న పోలిసులు హోటల్ రైడ్ చేసినపుడు ఈ పాపను అపస్మారక స్థితిలో రక్షించి, హాస్పిటల్లో జాయిన్ చేసి వైద్యం, కౌన్సిలింగ్ చేస్తున్నారు.ఆ పాపకు జరిగిన గాయం మాయని గాయం. 2012 లో జరిగిన నిర్భయ ఘటన ఇంకా కళ్ళ ముందే ఉంది, ఇది మరో నిర్భయ కేసు. ౹ా0జూూ కేసు నమోక్ష అయ్యింది, కొంతమంది మృగాలను పట్టుకున్నారు,ఆ అమ్మాయి వాంగ్మూలం వింటుంటే వళ్ళు జలదరించింది.అయితే ఇది ఒక్క కేసు కాదు ఆ లేక్కలు చూసే భయం వేస్తుంది.చీజ=దీ నివేదిక ప్రకారం భారత దేశంలో ప్రతి సం॥ 1లక్ష పైగా ౹ా0జూూ కేసులు నమోదు అవుతున్నాయి. రోజుకు సగటున 100 - - 120 మంది బాలికలపై లైంగిక దాడులు ఆవుతున్నాయి.రాజస్థాన్ పిల్లల పై జరిగే లైఃగిక దాడుల్లో మొదటి రాష్ట్రాల్లో ఉంది.రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఢిల్లీ ఈ రాష్ట్రాల్లో ఎక్కువ సంఘటనలు జరుగుతున్నాయి .ప్రపంచ వ్యాప్తంగా ఈ సామూహిక అత్యాచారాలు మరియు ట్రాఫికింగ్ క్రైం గురించి నివేదికల ప్రకారం, ఎక్కువగా ఈ సమస్య ఉన్న దేశాలు - భారతదేశం, పాకిస్తాన్, బంగ్లాదేశ్ దక్షిణాఫ్రికా, బ్రెసిల్, మెక్సికో, యూరప్ లోని కొన్ని ప్రాంతాల్లో ఉంది. కొన్ని దేశాల్లో ఈ క్రైం రేట్ అతి తక్కువగా ఉంది కారణం ఆ దేశాలు పిల్లల రక్షణ కోసం తీసుకునే జాగ్రత్తలు -కఠిన నిబంధనల,బలమైన చట్టలు, కఠిన శిక్షలు, నిరంతరం పోలీసింగ్, త్వరితగతిన న్యాయం దొరకడం, నిరంతరం సి సి టివీల పర్యవేక్షణ, చిన్న తరగతుల్లో సెక్సు ఎడ్యుకేషన్ ఇవ్వడం, సమాజం మంచి అవగాహనతో ఉండడం.ఆ దేశాలు- ఐస్లాండ్, డెన్మార్క్, నార్వే, స్వీడన్, ఫిన్లాండ్, జపాన్, సింగపూర్, స్విట్జర్లాడ్జ్,ఉత్తర యూరప్ దేశాలు.ఈ దేశాల్లో జీరో క్రైం అని చెప్పుకోవచ్చు.సమస్యలు పునరావృతం కాకుండా,ఈ క్రైమ్స్ అధికం కావడానికి కారణాలు ఆలోచిద్దాం, ఇంత కౄరంగా ఎందుకు ప్రవర్తిస్తారు అని చూస్తే ,కారణం - 1.మానసిక రుగ్మతలు. దాంట్లో రకరకాలు ఉన్నాయి. పెడోఫిలియా-అంటే చిన్నపిల్లలతో లైంగిక సంపర్కం చేయాలి అని ఆలోచిస్తారు, ఇది ఒక మానసిక వ్యాధి.ఎంపతీలోపం - అంటే ఎదుటి వ్యక్తి లేదా ఇతరులు బాధలో ఉన్నప్పుడు లేదా సమస్యలను చెప్పుకుంటున్నప్పుడు ఎలాంటి భావోద్వేగ స్పందన చూపకపోవడం, నాకేం సంబంధం అనే భావన ఉన్న వ్యక్తులు.పవర్ ఫిలింగ్ - ఇది ఒక మానసిక వ్యాధి. బలహీనులైన బాలికలపై, మహిళల పై హింస చేసి తాను బలవంతుడి అని అనుకోవడ. 2.సామాజిక కారణాలు - బాలికలను / మహిళలను వస్తువులుగా చూడడం, కేవలం వారు శారీరక సుఖాన్ని ఇచ్చే వస్తువులుగా చూడడం.పోర్నోగ్రఫీ, హార్డ్ కోర్ కంటేంట్ ఎక్కువగా చూస్తారు, ఆ విధంగా నిజ జీవితంలో ప్రవర్తించాలి అని దాడులకు పాల్పడ్డారు.3. అసాంఘిక కార్యకలాపాలకు బానిసలు - డ్రగ్స్కు బానిసలు, మద్యానికి బానిసలు,మత్తు పదార్థాలకు బానిసలుగా మారి, విచక్షణ రహితంగా ప్రవర్తిస్తారు.4.సిస్టం ఫెయిల్యూర్ - శిక్షల గురించి భయం లేక పోవడం, న్యాయం ఆలస్యం, చాలా లొసుగులు ఉండడం,పోలిసింగ్ బలహీనత, హోటల్స్ పై ట్రాన్స్ పోర్ట్ పై నియంత్రణ, నిఘా లేకపోవడం.5.నా కెందుకు అని మౌనం వహించే సమాజం.6.రక్షణ వ్యవస్థ బలహీనం, బాలల రక్షణ వ్యవస్థ పూర్తిగా బలహీనం .ప్రస్తుతం మనం పరిష్కార మార్గాలు చూడాల్సిన సమయం: ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేయాలి, కఠిన శిక్షలు / మరణశిక్ష /జీవిత ఖైదు లాంటివి త్వరగా అమలు చేయాలి దానికోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఎక్కువగా ఏర్పాటు చేయాలి.సమాజం మౌనం వీడాలి,గానం విప్పాలి, బాధితులకు అండగా ఉండాలి. చిన్న తరగతుల్లోనే / పాఠశాల స్థాయి నుంచే సెక్స్ ఎడ్యుకేషన్ ఇవ్వాలి. పిల్లల్లో కాన్ఫిడెన్స్ పెంపొందించాలి. పాఠశాలల్లో ఆత్మరక్షణ కోసం కొన్ని మెళకువలు నెర్పించాలి కరాటే లాంటివి.రక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలి. నిరంతరం జజుఎ పర్యవేక్షణ ఉండాలి, ట్రాన్స్ పోర్టు కోసం ఉపయోగించే ఆటోలు, బస్సులు, కార్ల పై నిరంతరం నిఘా ఉండాలి.చిన్నారుల కోసం మన గళం విప్పాలి.ఈ పాపకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేయాలి, మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. మీరు మీ ఆలోచనలు చెప్పండి ఎలాంటి చర్యలు తీసుకోవడం వల్ల కంట్రోల్ చేయవచ్చు.

## SIR ఓటర్ ఎన్యూమరేషన్ ఫారం ప్రక్రియ పూర్తి చేసి దీూ కు అందచేసిన మీడియా టుడే జర్నలిస్ట్ బాపట్ల కృష్ణమోహన్

**అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడడమే ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (SIR--2026) కార్యక్రమం ప్రధాన ఉద్దేశం**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జులై 13:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం రామంతాపూర్ గాంధీ నగర్ కమ్యూనిటీ హాలో లో తన ఓటర్ ౹ా×= ఎన్యూమరేషన్ ఫారం ప్రక్రియ పూర్తి చేసి దీూ బందెల ప్రేమలత కు అందచేసిన సామజిక కార్యకర్త, ప్రజాసంకల్పం ఫౌండర్, మానవహక్కుల బాద్యులు, అల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ సోషల్ మీడియా కన్వినర్ (ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ), మీడియా టుడే జర్నలిస్ట్ బాపట్ల కృష్ణమోహన్. ఈ సందర్బంగా కృష్ణమోహన్ మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులు (దీూలు)వీ. శ్రీనివాస్ రెడ్డి, దీూ సూపర్వైజర్ రవికుమార్ తో మాట్లాడి కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ, ఆన్లైన్ డిజిటైజేషన్ ప్రక్రియను భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పూర్తి పారదర్శకతతో, నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అన్నారు.ప్రతి అర్హ ఓటరికి ఎన్యూమరేషన్ ఫారం అందేలా చర్యలు తీసుకోవాలని, ఫారాలను పూర్తిగా నింపించి నిర్దేశిత గడువులోగా తిరిగి స్వీకరించేలా విస్తృత ప్రజా అవగాహన కల్పించాలని సూచించారు.బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు అవసరమైన సహాయం అందించడంతో పాటు, అందిన ఫారాలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులో డిజిటైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (౹ా×=--2026) కార్యక్రమంలో భాగంగా పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి వివరాలతో నింపి నిర్దేశిత గడువులోగా సంబంధిత బూత్ స్థాయి అధికారులకు (దీూలు) తప్పనిసరిగా సమర్పించాలని తెలిపారు.అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడడమే ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (౹ా×=--2026) కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా సహకరించి తమ ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి వివరాలతో సమర్పించాలని విజ్ఞప్తి చేశారు.

# కాళేశ్వరం పై కథలొద్దు

**నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి - వర్షాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు**

**వర్షాల కోసం ఆకాశం వైపు చూస్తున్న.. రైతన్న - ఇది ఇలాగే కొనసాగితే సాగు మరియు తాగునీటికి కూడా అవసరం...?**

**రాజకీయాలు మాని రైతు శ్రేయస్సు పై అధికార - ప్రతిపక్షాలు దృష్టి పెట్టాలి - తక్షణమే మేడిగడ్డ బ్యారేజ్ కు మరమ్మతులు చేయాలి..**

**ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన అన్యాయం.. - కాళేశ్వరం దానికి ప్రత్యాన్మయం..! - మేడిగడ్డ నిర్మాణ వ్యయం కేవలం 4700 కోట్లు**

**ఇంకో 500 కోట్లు పెడితే నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవచ్చు.. - కేంద్ర జల వనరుల అనుమతితోనే బ్యారేల నిర్మాణం జరిగింది..**

**అంతగా అనుకుంటే కాళేశ్వరం దోషులను శిక్షించండి...**

**జగిత్యాల మీడియా టుడే- జూలై 13**

మహారాష్ట్ర ప్రభుత్వం గోదావరి నదిపై బాబ్లీ తో సహా 14 ప్రాజెక్టులు నిర్మించింది.. అందువల్ల శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు లోకి నీటి రాక(ఫ్లో) తగ్గింది..అప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది.. ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ, మరియు తెలంగాణ రాష్ట్ర పార్టీ అయిన టిఆర్ఎస్ పార్టీలు బాబ్లీ ప్రాజెక్టు నిర్మించడం వలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యంగా తెలంగాణ ప్రాంతం ఎడారిగా మారుతుందని ఎంతో పోరాడారు.. దాని ఫలితంగా బాబ్లీ ప్రాజెక్టు సందర్శన కు వెళ్లి ధర్మబాత్ వద్ద అరెస్టు కూడా అయ్యారు.. మొన్న మొన్నటి వరకు కూడా ప్రస్తుత బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మహారాష్ట్ర ప్రభుత్వం బనాయించిన కేసుల విషయంలో మహారాష్ట్ర కోర్టుకు వెళ్లారు..అయితే అప్పుడు మహారాష్ట్రలోను, ఆంధ్రప్రదేశ్లోనూ, మరియు కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంది.. ఆ తర్వాత జరిగిన తదినంతర పరిణామాల నేపథ్యంలో రాష్ట్ర విభజించబడి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి కెసిఆర్ నేతృత్వంలో టి. ఆర్. ఎస్. పార్టీ అధికారంలోకి వచ్చింది..అప్పటివరకు బాబ్లీ ప్రాజెక్టు వల్ల తెలంగాణ ప్రాంత రైతులు ముఖ్యంగా ఉత్తర తెలంగాణ ప్రాంతంలో అరీ గోస పడ్డారు.. తాగునీటికి సాగునీటికి కూడా అనేక ఇబ్బందులను రైతులు ఎదుర్కొన్నారు.. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందంటే రైతులు ఆకాశం వైపు చూసేవారు.. రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత ఇలాంటి సమస్యలు రాష్ట్ర ప్రజలు ముఖ్యంగా రైతులు ఎదుర్కోకూడదని ముందుచూపుతో టిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టింది...అందులో భాగంగా గోదావరి నదిపై మూడు బ్యారేజీలను నిర్మించింది..మేడిగడ్డ (లక్ష్మి) బ్యారేజ్ నీటి సామర్థ్యం సుమారు 16.17 టీఎంసీలు..అన్నారం (సరస్వతి) గ్యారేజ్ సామర్థ్యం 10.87 టీఎంసీలు..సుందిళ్ల (పార్వతి) బ్యారేజ్ సామర్థ్యం 8.83 టిఎంసిలు..మొత్తంగా ఈ మూడు బ్యారేజీల నీటి నిల్వ సామర్థ్యం 35.87 టీఎంసీలు..ఈ సామర్థ్యంతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయింది.. అప్రోచ్ కెనాల్ ద్వారా నీటిని మోటార్ల సహాయంతో ఎత్తిపోస్తారు..గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం నీటిని పూర్తిస్థాయిలో రైతుల కోసం ఉపయోగించిందని చెప్పుకోవచ్చు.. కానీ అప్పుడు కొన్ని వర్షాలు కూడా సమృద్ధిగా పడి కాలం రైతులకు సహకరించింది..కానీ కాలేశ్వరం ప్రాజెక్టు ఇంజనీర్లు రూపకల్పన చేసినప్పుడే దాని యొక్క రూట్ మ్యాప్ రూపొందించారు.. ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం నీటి జలాలను ఎగువ ప్రాంతాలకు మోటార్ల ద్వారా ఎత్తిపోయడం..అందుకు అనుగుణంగా బ్యారేజీలు నిర్మించారు..అందులో భాగంగానే గోదావరి నది నుండి నీటిని దశలవారీగా మేడిగడ్డ బ్యారేజ్ నుండి అన్నారం, సుందిళ్ల మీదుగా ఎత్తిపోసి మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ తదితర రిజర్వాయర్లకు తరలించవచ్చు అక్కడి నుంచి తాగు సాగు నీరు అవసరమైన ప్రాంతాలకు సరఫరా చేయొచ్చు..



**వర్షాలు లేక ఆకాశం వైపు చూస్తున్న రైతులు...!**

అయితే ప్రస్తుతం రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్ ఆరంభమై రోజులు గడుస్తున్న వర్షాలు పడక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. వర్షాలు ఎప్పుడు పడతాయో అంటూ ఆకాశం వైపు చూస్తున్నారు.. అంతేకాకుండా రైతులు వర్షాలు పడతాయేమో అన్న ఆశతో లేక కాళేశ్వరం ప్రాజెక్టు నుండి ప్రభుత్వం నీటిని సరఫరా చేస్తుందన్న ధీమాతోను విత్తనాలను సిద్ధం చేసుకుంటున్నారు. ప్రస్తుత వర్షాలు లేకపోవడం వలనరాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నుండి నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవచ్చు.. కానీ మేడిగడ్డ బ్యారేజ్ వద్ద పగుళ్లు ఉన్నాయి అనే కారణంతో ఆ విధంగా ప్రభుత్వం ఆలోచన చేయడం లేదేమో అనిపిస్తుంది..కానీ కాళేశ్వరం ప్రాజెక్టు నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవడానికి ప్రభుత్వం ఎందుకో ఆసక్తి చూపడం లేదు అనిపిస్తుంది.. దానివలన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది..

**కాళేశ్వరం ప్రాజెక్టు రూపకల్పన చేసిన విధానం...**

ముందుగా గోదావరి నది నుంచి నీటిని మేడిగడ్డ బ్యారేజ్ లోకి తరలించి అక్కడినుండి భారీ (బాహుబలి) మోటార్ల ద్వారా అన్నారం, సుందిళ్ల లకు నీటిని తరలించి ఎత్తిపోస్తారు..



అక్కడినుండి భూగర్భ సొరంగాలు, పైప్ లైన్ ద్వారా మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ వంటి రిజర్వాయర్లకు నీటిని తరలింపు చేయడం జరుగుతుంది..కాలువలు పైపులైన్ల ద్వారా సాగునీరు తాగునీరు అవసరమైన ప్రాంతాలకు ఆ నీటిని తరలిస్తారు..మోటార్ల ద్వారా నీటిని ఎత్తిపోవడం వలన ఎత్తయిన రిజర్వాయర్లకు మీరు చేరి ఆ తర్వాత అనేక ప్రాంతాలకు గురుత్వాకర్షణ శక్తి (గ్రావిటీ) ద్వారా మీరు చేరుతుంది..

**మేడిగడ్డ బ్యారేజ్ కు మరమ్మత్తులు చేయాలి..**

రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నట్టు మేడిగడ్డ వద్ద పిల్లర్లు కుంగిపోయాయి.. కానీ దానికి మరమ్మతులు చేసి ఆ నీటిని తరలించవచ్చు.. అందుకు కావలసిన సాంకేతిక పరీక్షలు, భద్రతాపరమైన చర్యలు ప్రభుత్వం పూర్తి చేయాలి.. మేడిగడ్డ బ్యారేజ్ నీటిని ఎత్తిపోసేందుకు సురక్షితమైన స్థితిలో ఉంది అని ప్రభుత్వం నిర్ధారణకు వచ్చిన తర్వాత ఆ దిశగా నీటిని ఎగువ ప్రాంతాలకు తరలించాలి..

రాష్ట్ర రైతుల అవసరాల దృష్ట్యా ప్రభుత్వం ఎలాంటి భేషజాలకు పోకుండా కాళేశ్వరం ప్రాజెక్టు ను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి.. అప్పుడే తాగు సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్రం సస్య శ్యామలంగా ఉంటుంది..

**అవసరమైతే కాళేశ్వరం దోషులను శిక్షించాలి..**

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ప్రభుత్వం చెబుతున్నట్టు ఏమైనా అవినీతి జరిగితే అందుకు కారకులైన వారిని ఏ స్థాయిలో ఉన్న ప్రభుత్వం ఆధారాలతో సహా బయటపెట్టి , సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి శిక్షించాలి...

అంతేకాకుండా ప్రాజెక్టులో ఏమైనా లోపాలు ఉంటే వాటిని తక్షణమే సరిదిద్ది రైతాంగాన్ని ఆదుకోవాలని పలువురు సూచిస్తున్నారు..

**రాజకీయాలు పక్కన పెట్టి రైతు శ్రేయస్సుకు ఆలోచించాలి... జీవన్ రెడ్డి..**

రాష్ట్రంలో ఇప్పటివరకు కావాల్సిన స్థాయిలో వర్షాలు పడకపోవడం వలన రైతులకు సాగు చేయడం కష్టంగా మారింది.. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే తాగునీటికి కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.. అందుకు ప్రభుత్వం ఎలాంటి భేషజాలకు పోకుండా మేడిగడ్డ బ్యారేజ్ ను రిపేర్ చేయించి నీటిని వినియోగించుకోవాలి..

ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిన తర్వాత ఏమైనా పిల్లర్లు కానీ బ్యారేజీలు కానీ దెబ్బతింటే వాటిని సరిదిద్దుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే..

**ప్రాణహిత జలాలు వినియోగంలోకి కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పింది..**

అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా ప్రాణహిత జలాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు.. అవసరమైతే రిటైర్డ్ ఇంజనీర్లతో, ప్రభుత్వ ఇంజనీర్లతో కలిసి చర్చించి ఆ దిశగా ప్రభుత్వం పనిచేయాలని సూచించారు..

**మేడిగడ్డ నిర్మాణం 4700 కోట్లు..**

మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణ వ్యయం కేవలం 4700 కోట్లు మాత్రమేనని అందులో ఇంకొక 500 కోట్లు పెట్టి బ్యారేజ్ కు మరమ్మతులు చేస్తే నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవచ్చు అని జీవన్ రెడ్డి సూచించారుఅంతేకాకుండా కన్నెపల్లి పంపు హౌస్ నుండి ఎగువకు నీటిని ఎత్తిపోసే అవకాశం ఉంది దానిని వినియోగించుకోవాలి..

**కేంద్ర జల వనరుల అనుమతితోనే బ్యారేల నిర్మాణం జరిగింది..**

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా మేడిగడ్డ ,అన్నారం, సుందిళ్ల బ్యారేజ్లో నిర్మాణానికి కేంద్ర జలవనరుల కమిటీ ఆమోదం ఉందని జీవన్ రెడ్డి అంటున్నారు..

ఇకనైనా ప్రభుత్వ పెద్దలు అధికారులతో చర్చించి సరైన నిర్ణయం తీసుకొని రైతులను, రాష్ట్రాన్ని నీటి ఎద్దడి నుండి కాపాడాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలు కోరుతున్నారు

మీడియా టుడే
మంగళవారం, జూలై 14, 2026

## పట్టు చేనేత సహకార సంఘం ఏకగ్రీవం

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 13 :**



ఆర్మూర్ పట్టణంలో ఇటీవల గెలుపొందిన పట్టు చేనేత సహకార సంఘంలో 9 మంది డైరెక్టర్లతో సోమవారం చైర్మన్, వైస్ చైర్మన్, కార్యదర్శి, సెక్రటరీ పోస్టులకు ఎన్నిక నిర్వహించామని ఎన్నికల అధికారి సాయికుమార్ తెలిపారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా బోచ్కర్ కోలు గంగ మోహన్, ఉపాధ్యక్షులుగా శికారి శ్రీనివాస్, కార్యదర్శిగా బోచ్ కర్ లక్ష్మీనారాయణ, కోశాధికారిగా బదాం రాజ్ కుమార్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి సాయి కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బోచ్కర్ కోలు గంగ మోహన్ చక్రు మాట్లాడుతూ పట్టు చేనేత సహకార సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, సంఘం సభ్యులకు ప్రభుత్వ పథకాలు, ఐడి కార్డులు కూడా అందేలా చూస్తానని తెలిపారు. గెలుపొందిన డైరెక్టర్లందరిని పూలమాల శాలువతో క్షత్రియ ఖత్రి సమాజ్ మాజీ కార్యదర్శి బారడ్ గంగా మోహన్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పోహర్ శైలేష్, ఖాందేష్ సత్యం, బచ్చేవాళ్ రెడ్డి శ్రీనివాస్, పడాల్ నరేందర్, పడాల్ గణేష్, మాజీ అధ్యక్షులు పోహర్ మోహన్, కర్తన్ గణేశ్యామ్, కౌన్సిలర్ పాన్ శ్రీనివాస్, బారడ్ కిషోర్, పోహర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

**పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**జాతీయ జల మిషన్ క్యాచ్ ద రైన్ జల ప్రతిజ్ఞ చేసిన అధికారులు**

**ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య : 87**




**జగిత్యాల మీడియా టుడే- జూలై 13**

ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 87 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం నీటిని ఆదా చేయడం మరియు ప్రతి నీటి చుక్కను సేకరించుటకు సహకారం అందిస్తామని జాతీయ జల మిషన్ జల ప్రతిజ్ఞ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ లు, జిల్లా అధికారులుఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత, బి. రాజ గౌడ్, జిల్లా రెవెన్యూ అధికారి ప్రసాద్, సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు మరియు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నాగలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 13 :**



ఆర్మూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గల శ్రీ నాగలింగేశ్వర ఆలయంలో సోమవారం చతుర్దశి స్థితి మరియు ఆర్త నక్షత్రం కలిసి వచ్చిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని తెల్లవారుజామున 5 గంటల నుండి వేలాది మంది భక్తులు పరమశివునికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాస శివరాత్రి ఆరుద్ర నక్షత్రం సోమవారం ఈ మూడు విశేషాలు ఒకేరోజు రావడం అత్యంత అరుదైన పరమ పవిత్రమైన పుణ్యకాలంగా మనం భావిస్తాం శివారాధనకు ఇంతకంటే అనుకూలమైన రోజు మరొకటి ఉండదు కాబట్టి సోమవారం సుమారు నాలుగు వేల మంది వరకు భక్తులు కుటుంబ సమేతంగా ఈ పరమశివుని దర్శించుకుని అభిషేకాలు చేసి ప్రత్యేకమైన పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రతినిధులు లోకం సత్య శ్రీనివాస్, గజవాడ రాజయ్య, జి.వి. రమణ, బండి రాజు, అంబికా బాసరమేష్, పూజారి నారాయణ, అజయ్, కలిగోట గంగాధర్, సడక్ క్రాంతి భక్తులకు ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లను చేశారు. సాయంత్రం ప్రత్యేక హారతి పూజా కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

## ప్రభుత్వ భూమిని కబ్జాకోరుల చెరనుండి కాపాడుకోండి

**కోస్గి,మీడియా టుడే,జూలై 13:**



పట్టణ కేంద్రంలో గల ప్రభుత్వ భూమిని కబ్జాకోరుల చెర నుండి కాపాడాలని కోరుతూ కోస్గి బిఆర్ఎస్ ఇంచార్జ్ వెంకట్ నర్సిములు అన్నారు. సోమవారం ఆయన కోస్గి బారాస నాయకులతో పాటు బిజెపి నాయకులతో కలిసి తహసిల్దార్ శ్రీనివా సులుకు వినతిపత్రం అందిం చారు. పట్టణంలోని ఇసుకబావి దగ్గర గల ప్రభుత్వ పరంపోగు 25 గుంటలు ఉందని, ఆ భూమిని కొందరు ప్రజాప్రతినిధులతో కలిసి ఇప్పటికే దాదాపుగా 15 గుంటలు కబ్జాచేశారని, మిగిలిన భూమిని కూడా కబ్జ చెయ్యడానికి సిద్ధంగా ఉన్నారని పిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే భూమి హద్దులను ప్రజల సమక్షంలో చూపించి కబ్జాకోరుల చెరనుండి కాపాడాలని విన్నవించారు. అనంతరం వారు అక్కడి నుండి నేరుగా మున్సిపల్ కమీష్నర్ కార్యాలయానికి చేరుకొని కమీష్నర్ నాగరాజుకు ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను ఆపాలని మరో వినతిపత్రం అందించారు. కబ్జాదారుల నుండి భూమిని కాపాడకపోతే కోస్గి చౌరస్తాలో దర్నా కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజి కౌన్సిలర్ జనార్ధన్ రెడ్డి, కోనేరు సాయప్ప, వెంకటేష్, మన్నె నరేష్ యాదవ్, మహేష్ గౌడ్,రామకృష్ణ, పద్మ,నరేష్, బెజ్జు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ జిల్లాలో రెచ్చిపోతున్న భూ మాఫియా

**శాలిగౌరారం మండలం ఊటుకూరు గ్రామంలో పడగ విప్పిన భూ మాఫియా**

**ప్రభుత్వ భూములు,చెరువు శిఖం భూములపై అక్రమాల ఆరోపణలు - ప్రశ్నించిన సామాజిక ఉద్యమకారుడిపై దాడి!**





**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూలై 13:**

నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం ఊటుకూరు గ్రామంలోని ఎల్మరాజు కుంట అలుగుల ప్రాంతంలో ప్రభుత్వ భూమి, చెరువు శిఖం భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించి, అనంతరం అక్రమ పట్టాలు పొందినట్లు గ్రామస్థులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఇట్టి విషయంపై గతంలో ఇప్పుడు దాడికి పాల్పడిన వ్యక్తులపై కలెక్టర్ గారికి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది.మరియు కలెక్టర్ గారు ఇట్టి విషయం పై విచారణకు ఆదేశించడం కూడా జరిగింది.ఎల్ ఆర్ నెంబర్ (Lr.no.F1 /3431/2025.తేది:-17/07/2025). కానీ ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇంకా రెచ్చిపోయి న భూ ఆక్రమణదారులు ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారు. ఈ అంశంపై పూర్తి స్థాయి రెవెన్యూ విచారణ నిర్వహించి, నిజానిజాలు వెలికితీయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఇదే ప్రాంతంలో ఊటుకూరు నుండి కొండారం వైపు వెళ్లే ప్రజా బాటతో పాటు రైతులు తమ వ్యవసాయ పొలాలకు వెళ్లే దారిని కూడా అడ్డుకుంటూ, ప్రభుత్వ భూమిలోని మట్టిని రైతులు తీసుకెళ్తున్న సమయంలో పనులను నిలిపివేశారని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూమిని వ్యక్తిగత ఆస్తిగా చూపించి ప్రజల రాకపోకలను అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం అని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు.ఈ సందర్భంగా రైతులందరికీ ఉపయోగపడే ప్రజా బాటను మూసివేయడం సరికాదని, సమస్యను చట్టబద్ధంగా పరిష్కరించాలని సామాజిక ఉద్యమకారుడు వేముల శ్రీను సూచించగా, ఆయనపై దాడి జరిగి తీవ్రంగా గాయపడ్డారని ఆరోపణలు ఉన్నాయి.ప్రభుత్వ భూములను కాపాడాలని అడిగితే దాడులా? ప్రజల హక్కుల కోసం మాట్లాడితే హత్యాయత్నమా? ఇదేనా ప్రజాస్వామ్యం?.ఈ ఘటనపై గ్రామ ప్రజల్లో తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఒక నియోజకవర్గ ఎమ్మెల్యే పేరును వాడుకుంటూ ప్రజల్లో ఎమ్మెల్యేను బధనాం చేస్తూ... అతని ప్రధాన అనుచరుడిగా చలామణి అవుతున్న, చెప్పబడుతున్న రియల్ ఎస్టేట్ బ్రోకర్ మరియు ఆయన సోదరుల పాత్రపై వస్తున్న ఆరోపణలను కూడా సమగ్రంగా విచారించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రాజకీయ, ఆర్థిక లేదా ఇతర ప్రభావాలకు అతీతంగా నిజానిజాలను వెలికితీసి, ఎవరి ప్రమేయం ఉన్నా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గ్రామాలలో ఇలాంటి భౌతిక దాడులను ప్రోత్సహిస్తున్న భూ కబ్జాకోరులు, మాఫియా అక్రమ దారుల ను ఉపేక్షించవద్దు. ప్రభుత్వ భూములు, చెరువు శిఖం భూములు ప్రజల ఆస్తి. వాటిని ఆక్రమించే హక్కు ఎవరికీ లేదు. ప్రజా బాటలను మూసివేసే హక్కు ఎవరికీ లేదు. ప్రశ్నించే గొంతులను అణచివేసే హక్కు ఎవరికీ లేదు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, రెవెన్యూ శాఖ, పోలీసు శాఖ సంయుక్తంగా విచారణ జరిపి, ప్రభుత్వ భూముల రికార్డులను బహిర్గతం చేయాలి. అక్రమాలు జరిగి ఉంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. వేముల శ్రీనుపై జరిగిన దాడి ఆరోపణలపై కూడా సమగ్ర విచారణ నిర్వహించి, దోషులను చట్టం ముందు నిలబెట్టాలి.భూ మాఫియా ఎంతటి ప్రభావశీలులైనా చట్టం కంటే గొప్పవారు కాదు. ప్రభుత్వ భూములను కాపాడటం, ప్రజల హక్కులను రక్షించడం ప్రభుత్వ రాజ్యాంగబద్ధ బాధ్యత. న్యాయం జరిగే వరకు ప్రజాస్వామ్యవాదులు, రైతు సంఘాలు, ప్రజా సంఘాలు తమ పోరాటాన్ని కొనసాగిస్తాయి.

# చేనేత సహకార సంఘం పాలకవర్గంకు ఘన సన్మానం

**చేనేత కార్మికుల సంక్షేమం సమగ్ర అభివృద్ధికి, ప్రభుత్వం ద్వారా నిధుల మంజూరు కి కృషి**

**చేనేత కార్మికులకు నూతన ఉపాధి అవకాశాలు కల్పించుట**

**సమిష్టి నిర్ణయాలతో కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తాం**

**గజ్వేల్ చేనేత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు స్వర్గం రాజేశం**



**గజ్వేల్ జులై 13(మీడియా టు డే )**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చేనేత పారిశ్రామిక సహకార సంఘంలో నూతన పాలకవర్గము సభ్యులను దేవసాని బలగం కుటుంబ పరివార్ అక్కారం గజ్వేల్కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు. పాలకవర్గ సభ్యులకు శాలువా తోసన్మానించి మేమెంటో అందజేసి స్వీట్లు పంచుకు న్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చేనేత సహకార సంఘం అధ్యక్షులు స్వర్గం రాజేశం మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా చేనేత సహకార సంఘమునకు ఎలక్షన్స్ లేక చేనేత సంఘం అభివృద్ధికి నోచుకోలేదని రాష్ట్రవ్యాప్తంగా నూలు వస్త్రాల తయారీ కుంటుపడిందని అన్నారు. నేతన్న భరోసా నేతన్న మిత్ర, నేతన్న పింఛన్స్ నేతన్నపొదుపు పథకాలు నేత కార్మికులకు5 లక్షల ప్రమాద బీమా ప్రభుత్వం ద్వారా ముడిసరుకులు, నూలు రసాయనాల సబ్సిడీకి సమిష్టి నిర్ణయాలతో కార్మిక సంక్షేమమే మా లక్ష్యశీ మన్నారు. చేనేత కార్మికులకు నూతన ఉపాధి అవకాశములను కల్పించుటకు, మా పాలకవర్గం కృషి చేస్తుందన్నారు. చేనేత కార్మికులకు ఉపాధి లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారిని అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని కార్పొరేట్ కంపెనీలు రావడం వల్ల నిరుపేద చేనేత కార్మికులకు జీవన ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వము ప్రత్యేక నిధులు కేటాయించి పద్మశాలీలను ఆదుకోవాలని కోరినారు. సంఘంలో సభ్యత్వం లను పెంచాలని చేనేత అభివృద్ధి కి మా పాలకవర్గం కట్టుబడింది అన్నారు. సిద్దిపేట జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి దేవసాని మాట్లాడుతూ అక్కారం- గజ్వేల్ పరిసర ప్రాంతంలో దేవసాని బలగం కుటుంబ పరివార్ కుటుంబాలు 27 ఉన్నాయని పద్మశాలి సేవా సంఘం గజ్వేల్- ప్రజ్ఞాపూర్ లో 126 ఓటు హక్కు కలిగిన సభ్యులు ఉన్నారని చేనేత సంఘంలో కూడా దేవసాని కుటుంబ సభ్యులను సభ్యతలు ఇంటికి ఒకరు చొప్పున సభ్యత్వం ఇవ్వాలని కోరినారు. పద్మశాలి సంఘం ఎలక్షన్లో లో దేవసాని బలగం కుటుంబ పరివార్ సభ్యులు చురుకుగా పాల్గొంటామని సమిష్టి కృషితో విజయానికి దోహదపడ్డమన్నారు. గతంలో కూడా పద్మశాలి సేవ సంఘం గజ్వేల్ -ప్రజ్ఞాపూర్ ఎలక్షన్ లో దేవసాని హనుమన్ దాస్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ చేనేత పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు పూల సత్యశీ, ప్రధాన కార్యదర్శి ఎనగందుల రామచంద్రం , డైరెక్టర్లు దొంతుల ప్రసాదు భాగ్యలక్ష్మి ,పద్మశాలి కుల పెద్దలు ఆడెపు బాలచంద్రం, సిలువేరు బలరాం, పద్మశాలి యువజన సంఘం ప్రధాన కార్యదర్శి నాగరాజు నేత,దేవసాని బలగం కుల పెద్దలు దేవసాని నాగభూషణం ,దేవసాని వాసుదేవ్,పోశెట్టి,దేవసాని భాస్కర్,దయానంద సత్యానందు, పద్మశాలి సంఘం కోశాధికారి దేవసాని హనుమాన్ దాస్,సుధాకర్,శ్రీనివాస్,రాజారాం, ఓం ప్రకాష్,వేణు,రవి,రాజేందర్, బాలరాజు, ప్రసాద్ నవీన్, పద్మశాలి కుల పెద్దలు దేవసాని కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేశారు.

# భూ కబ్జా దారులపై చర్య తీసుకోవాలి

**-మీడియా సమావేశంలో ఏ.వై.ఎస్ జిల్లా అధ్యక్షులు లింగన్న**




**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జులై 13 :**

ఆర్మూర్ నియోజకవర్గంలోని మగ్గిడి గ్రామం లో దమ్మడి ఎర్రవ్వ ఎస్సీ మాల కుటుంబానికి సంబంధించిన భూమిని కొందరు అక్రమ దారులు కబ్జా చేసి భూమిలోకి వస్తే భూమిలో పాతిపెడతాం అని కులం పేరుతో బూతులు తిడుతూ ఎర్రవ్వ పై ఆమె కూతురు పై దాడి చేస్తున్నారు. భూమి లోకి రాకుండా బెదిరిస్తున్నారు కాబట్టి మాకు 2005 లో జోగిన వ్యవస్థ రద్దు కావడానికి ప్రభుత్వం మగ్గిడి గ్రామం లో 360/1/3 నందు 1.18 గుంటల భూమిని ఇచ్చారు. అయితే ప్రభుత్వం ఇచ్చిన భూమిని నాకు దక్క కుండా కొందరు అక్రమంగా భూమిలో దోబీ ఘాట్ కట్టి రిగ్గు వేసిన మామిడి చిన్న గంగారాం, మామిడి గంగాధర్, మగ్గిడి పోశెట్టి, ఔట్ల చిన్న గంగారాం, రామాయొళ్ల భూమేష్, నూతిపల్లి శ్రీనివాస్ దౌర్జన్యం కు పలుపడుతున్నారు. వీరిపై ఆర్మూర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. కలెక్టర్ కి ఎమ్మార్వో కి సంబంధిత అధికారులకు పిర్యాదు చేశారు. కానీ మాకు ఎలాంటి న్యాయం జరుతలేదు. కాబట్టి నాకు ప్రభుత్వం ఇచ్చిన భూమి నాకు చెందకుండా చేస్తే నేను చనిపోతాను అని ఎర్రవ్వ పత్రిక ముఖంగా తెలియచేశారు. అందుకు మద్దతుగా డాక్టర్ అంబెద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఇత్వర్ పేట్ లింగన్న, ఆర్మూర్ మండల ఏ.వై.ఎస్ అధ్యక్షులు పింజ సుదర్శన్, ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు మార్క్ ఏ.వై.ఎస్ నాయకులు కళ్లెం భోజన్న తదితరులు పాల్గొని బాధితులకు అండగా ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా సమస్య ను ఉదృతం చేస్తామని లింగన్న అన్నారు.

# నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చలో హైదరాబాద్ ను జయప్రదం చేయాలి

**-విద్యార్థులు నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనండి - సిపిఎం**




**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూలై13:**

నిరుద్యోగుల సమస్యలు పరిష్కరం కోసం జులై 15 న నిర్వహిస్తున్న చలో హైద్రాబాద్ కు విద్యార్థులు నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చెయ్యాలని సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్ పిలుపునిచ్చారు. సోమవారం రోజున మోత్కూర్ మండల పరిధిలోని రాగిభావి గ్రామంలో ధర్నాకు సంబందించిన కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,కేంద్రంలో మోడీ సర్కార్ అధికారంలోకి వచ్చి పన్నెండేళ్లు గడుస్తున్నా సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నా హామీ నెరవేర్చలేదని,పైగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ ఉన్న ఉద్యోగాలను కూడ తొలగిస్తున్నారని, ఉద్యోగాల కోసం ప్రశ్నించే యువతకు సమాధానం చెప్పాల్సిన పాలకులు "పకోడీలు" బజ్జీలు" వేయడం కూడ ఉద్యోగాలే అంటూ వాఖ్యాలు చేయడం అత్యంత బాధ్యతరహిత్యమైన వైఖరని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి, నోటిఫికేషన్ ఇవ్వకుండా, జాబ్ క్యాలెండర్ ప్రకటించకుండా ప్రజలను మాయచేస్తుందని, ఫలితంగా అనేక మంది నిరుద్యోగులు ఉద్యోగ అన్వేషణ కోసం తఫిస్తున్నారని, అప్పుల పాలై నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, వీటికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలను అన్నారు. ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చెయ్యాలని డిమాండ్ చేస్తూ, ఈ నెల 15 న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తునట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే జాబ్ క్యాలెంబర్ ప్రకటించడంతో పాటు నోటిఫికేషన్ జారీ చేసి ఇరవైవేల పోలీసు ఉద్యోగాలను భర్తీ చెయ్యాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చెయ్యాలని డిమాండ్ చేస్తూ,ఈ నెల15 న హైద్రాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే మహా ధర్నాలో యువకులు నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పానుగుల రమేష్, ఎన్నం వెంకట్ రెడ్డి, మెండు శేఖర్ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ పానుగుల లక్ష్మి, పిట్టల చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు

# ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక అమలు

**మూడు దశల్లో కంటింజెన్సీ ప్లాన్ అమలు**

**- రైతులకు ముందస్తు అవగాహన, ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలి**

**పటాన్‌చెరులోని ఇక్రిశాట్‌లో రాష్ట్రస్థాయి సమీక్ష నిర్వహించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**




**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో,జూలై 13.**
రాష్ట్రంలో ఎల్‌నినో (జుశ్రీ చీఅఅశీ) ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలను ముందుగానే అంచనా వేసి, రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా శాస్త్రీయ ప్రణాళికతో ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు.సోమవారం పటాన్‌చెరులోని లిఇక్రిశాట్ (ICRISAT)*లో రాష్ట్రస్థాయి వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, నీటిపారుదల, భూగర్భ జలాలు, విద్యుత్, వాతావరణ తదితర అనుబంధ శాఖల ఉన్నతాధికారులతో "రాష్ట్రంలో ఎల్‌నినో నేపథ్యంలో కంటింజెన్సీ ప్లానింగ్" పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.సమావేశంలో రాష్ట్రంలోని ప్రస్తుత వర్షపాత పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం, వర్షాలు ఆలస్యం అయ్యే అవకాశాలు, అధిక ఉష్ణోగ్రతల ప్రభావం, భూగర్భ జలాల లభ్యత, ఖరీఫ్ పంటలపై ప్రభావం, రైతులకు అందించాల్సిన సాంకేతిక సూచనలు, ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి సంరక్షణ చర్యలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జూలై 15, జూలై 30, ఆగస్టు 15 తేదీలను ప్రామాణికంగా తీసుకుని మూడు దశల్లో కంటింజెన్సీ ప్రణాళికను అమలు చేయాలని సూచించారు. వర్షపాత పరిస్థితులను నిరంతరం సమీక్షిస్తూ ప్రతి జిల్లాకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని రైతులకు ముందస్తుగా పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని, వాతావరణ మార్పులు వ్యవసాయ రంగానికి సవాలుగా మారిన నేపథ్యంలో శాస్త్రీయ వ్యవసాయ విధానాలను అనుసరించాలని తెలిపారు.వర్షాలు ఆలస్యమైనా లేదా తక్కువగా కురిసినా రైతులు ఇబ్బందులు పడకుండా వరికి బదులుగా పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, నూనెగింజలు, వేరుశనగ, పెసలు, మినుములు, కందులు, సజ్జలు, జొన్నలు వంటి తక్కువ నీటి అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. అలాగే తక్కువ కాల వ్యవధిలో దిగుబడి ఇచ్చే స్వల్పకాలిక విత్తనాలను అందుబాటులో ఉంచి రైతులకు అవసరమైన విత్తనాల సరఫరాలో ఎలాంటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి జిల్లాలో వర్షపాతం, నీటి లభ్యత ఆధారంగా ఏ పంటలు సాగు చేయాలో రైతులకు స్పష్టమైన సూచనలు అందించాలని, వాతావరణ శాఖ, నీటిపారుదల శాఖ, భూగర్భ జలాల శాఖల నుంచి రోజువారీ సమాచారం సేకరించి రైతులకు చేరవేయాలని మంత్రి తెలిపారు. వాతావరణ సమాచారం, వర్షాభావ పరిస్థితులు, భూగర్భ జలాల స్థితి వంటి అంశాలపై విస్తృత ప్రచారం నిర్వహించి రైతులు ముందస్తు నిర్ణయాలు తీసుకునేలా చూడాలని సూచించారు. వ్యవసాయ శాఖ రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్న కంటింజెన్సీ ప్లాన్‌ను వెంటనే విడుదల చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు .సమావేశంలో ఇక్రిశాట్, భారత వాతావరణ శాఖ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఉద్యాన విశ్వవిద్యాలయం, ఐసీఏఆర్, ఐఐఓఆర్, ఐఐఎంఆర్ తదితర సంస్థల శాస్త్రవేత్తలు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎల్‌నినో ప్రభావం, వర్షపాతం అంచనాలు, పంటలపై ప్రభావం, తేమ సంరక్షణ, సూక్ష్మ నీటిపారుదల, పంటల వైవిధ్యీకరణ, వాతావరణ ఆధారిత వ్యవసాయం పై వివరించారు, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సహకారంతో ప్రతి జిల్లాకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని మంత్రి సూచించారు.ఈ సమావేశంలో వ్యవసాయ ఱ సహకార శాఖ ప్రభుత్వ కార్యదర్శి కే.సురేంద్రమోహన్, ఉద్యాన ఱ సెరికల్చర్ శాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాష, స్పెషల్ కమిషనర్ ఱ రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ రాహుల్ రాజ్, వ్యవసాయ ఱ పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ బి. గోపి, టీజీఎస్‌డబ్ల్యూసీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ కె. లక్ష్మి, టీజీఎస్పీడీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి. పాటిల్, హాకా మేనేజింగ్ డైరెక్టర్ కె. చంద్రశేఖర్, భారత వాతావరణ శాఖ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఉద్యాన విశ్వవిద్యాలయం, ఐసీఏఆర్, ఐఐఓఆర్, ఐఐఎంఆర్, ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు, అలాగే వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, భూగర్భ జలాలు, నీటిపారుదల, విద్యుత్ తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గ్రామీణ విద్యార్థుల విద్యాభివృద్ధికి వృత్తి విద్య అధ్యాపకుల చేయూత

**పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నుల పంపిణీ**



**ఖమ్మం జులై 13 (మీడియా టుడే)**
ఖమ్మం జిల్లా: తిరుమలాయపాలెం మండలం: పిండిప్రోలు: గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులను అధిగమించి విద్యలో రాణించాలనే సదుద్దేశంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల, పిండిప్రోలు వృత్తి విద్య అధ్యాపకులు సేవా స్ఫూర్తిని చాటుకున్నారు. కళాశాలలో చదువుతున్న ఒకేషనల్ విద్యార్థులకు అవసరమైన నోట్‌బుక్స్, పెన్నులను వృత్తి విద్య అధ్యాపకులు పాల్వాయి నారాయణరావు, చంద్రమౌళి, శ్రీనివాస్, పరుశురాం, శ్రీలత, ఉపేంద్ర చారి, వీరభద్రం, ఉపేందర్ తమ సొంత ఖర్చులతో సమకూర్చి విద్యార్థులకు పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంతాల నుంచి కళాశాలకు వచ్చే విద్యార్థులు చదువుపై మరింత శ్రద్ధ చూపి, క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను సాధించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధ్యాపకులు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన కనీస విద్యా సామగ్రిని అందించడం ద్వారా వారిలో చదువుపై ఆసక్తి, ఆత్మ విశ్వాసం పెంపొం దించ వచ్చని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ వృత్తి విద్య అధ్యాపకుల సేవా దృక్పథాన్ని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం అధ్యాపకులు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభి నందనీయమని పేర్కొ న్నారు. తనవంతుగా కూడా విద్యార్థులకు మరికొన్ని నోట్‌బుక్స్ అందజేస్తానని ప్రిన్సిపాల్ హామీ ఇచ్చారు. అధ్యాపకుల చేయూత పట్ల విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలి పారు. విద్యార్థుల విద్యా భివృద్ధికి కళాశాల సిబ్బంది చేస్తున్న కృషిని పలువురు అభినందించారు.

# తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల వేదిక ఆవిర్భావం

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జులై 13:**
ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల వేదిక ఆవిర్భావం,తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రత్యక్షంగా ఉద్యమించిన బ్రాహ్మణ ఉద్యమకారులు, వివిధ బ్రాహ్మణ సంఘాల నాయకులు, మేధావులు, విద్యావంతులు రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి పాల్గొనిఉస్మానియావిశ్వవిద్యాలయంలో తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల వేదికను ఆవిష్కరించి తొలి రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ ప్రేరణాదాత మాజీఎమ్మెల్సీబ్రహ్మశ్రీ చుక్కా రామయ్య ఆశీస్సులు అందుకున్నారు.సమావేశంలో తెలంగాణ ఉద్యమంలో బ్రాహ్మణుల పాత్రను చరిత్రలో చిరస్థాయిగా నిలపడంతో పాటు, బమ్మెర పోతన, వట్టికోట ఆళ్వారుస్వామి, బూర్గుల రామకృష్ణారావు, సర్దార్ జమలాపురం కేశవరావు, పి.వి. నరసింహారావు, దేవులపల్లి వెంకటేశ్వరరావు, అక్కిరాజు వాసుదేవరావు, కాంచనపల్లి చిన్న వెంకట్ రామారావు,కాళోజి, దాశరథి చకిలం శ్రీనివాసరావు వంటి మహనీయుల స్ఫూర్తితో తెలంగాణ సమగ్ర అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరులకు ఘనంగా నివాళులర్పించారు.తెలంగాణ బ్రాహ్మణుల ఆత్మగౌరవం,అస్తిత్వం మరియు సముచిత ప్రాతినిధ్యాన్ని పరిరక్షించాలని వేదిక ప్రభుత్వాన్ని కోరింది. ముఖ్యంగా తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ నియామకాలలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నవారికి, రాష్ట్ర నిర్మాణంలో సేవలందించిన బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులకు, మహిళలకు మరియు అన్ని పాత జిల్లాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేసింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తూ, బ్రాహ్మణుల సంక్షేమంతో పాటు రాష్ట్రంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి బాధ్యతాయుతంగా పనిచేస్తామని వేదిక స్పష్టం చేసింది.ఈ వేదిక ఎవరికీ వ్యతిరేకం కాదని, తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని గౌరవించే ప్రతి ఒక్కరితో కలిసి ముందుకు సాగుతుందని, తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీసే చర్యలను మాత్రం ప్రజాస్వామ్య పద్ధతుల్లో గట్టిగా వ్యతిరేకిస్తామని సమావేశం ఏకగ్రీవంగా ప్రకటించింది. ఈ కార్యక్రమం తర్వాత తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యజ్ఞం పవన్ కుమార్ శర్మ,



పోచంపల్లి రమణారావు, అక్కినేపల్లి వేణుగోపాలరావు, డాక్టర్ వింజమూరు సుధాకర్,బి నీలకంఠం,ఆవునూరి రమణారావు కొండపాక రామ్మూర్తి నారపరాజు రజనీరావు,కోట్రా సతీష్ శర్మ, చెన్నూరి లక్ష్మీనరసింహారావు, దేవులపల్లి రంగారావు,ఊరే ప్రసాదరావు,గూడ రాజేశ్వరరావు,గంప రామ శర్మ,గూడ జయరాం, సంబరాజు రూప,చకిలం నరసింహారావు,ఎస్ మహేష్ శర్మ, వివిధ జిల్లాల నుంచి వచ్చిన బ్రాహ్మణ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# లోతుకుంట మోడల్ స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జులై 13:**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోనిలోతుకుంట గ్రామంలోని బాలికల మోడల్ స్కూల్ హాస్టల్‌లో సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీఓ మరియు స్పెషల్ ఆఫీసర్ జి. జలంధర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మోడల్ స్కూల్ హాస్టల్‌లోని సౌకర్యాలు,స్టోర్ రూమ్‌లలో అందుబాటులో ఉన్న నిత్యావసర వస్తువుల నిల్వలను పరిశీలించారు.అలాగే వంటగది,పరిసరాల పరిశుభ్రతను తనిఖీ చేసి,విద్యార్థినుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పరిశుభ్రతను ఎల్లప్పుడూ కచ్చితంగా పాటించాలని హాస్టల్ సిబ్బందికి సూచించారు.హాస్టల్ ఆవరణలో నిర్మాణంలో ఉన్న డ్రైనేజీ వ్యవస్థ, సోక్‌పిట్ల శాంక్షన్ అయినందున నిర్మాణ పనులను పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ ను మరియు అధికారులను ఆదేశించారు.విద్యార్థినుల ప్రవేశాలు ప్రారంభమైన నేపథ్యంలో అత్యవసరంగా పరిష్కరించాల్సిన కొన్ని సమస్యలను గుర్తించి,సంబంధిత అధికారులకు వాటిని ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. విద్యార్థినులకు అవసరమైన సమయంలో వైద్య సేవలు అందుబాటులో ఉండేలా వైద్య బృందం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని సూచించారు.తనిఖీలో భాగంగా మధ్యాహ్న భోజన సమయంలో వడ్డిస్తున్న ఆహారం, తినుబండారాల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థినులతో ప్రత్యక్షంగా మాట్లాడి భోజనం నాణ్యతపై అభిప్రాయాలు తెలుసుకోగా,వారు అందిస్తున్న ఆహారం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.అదేవిధంగా విద్యార్థినులకు దుప్పట్లను పంపిణీ చేసి,వారి అవసరాలను అడిగి తెలుసుకుని ,ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి క్రాంతి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రయీసున్నిసా బేగం హెల్త్ అండ్ వెల్‌నెస్ ఆఫీసర్ హెచ్ డబ్ల్యూ ఓ అనిత తల్లిదండ్రులు విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం కార్పొరేషన్ 42వ డివిజన్ బి.కే బజార్, ఫిరంగి వారి వీధి మాల కులానికి చెందిన పురాతన బావి పూడ్చి ఇంటి నిర్మాణం చేపట్టిన కబ్జాదారుడు

**ఖమ్మం జులై 13(మీడియా టుడే)**



ఖమ్మం నగరం: ఖమ్మం కార్పొరేషన్ 42వ డివిజన్ బి.కే బజార్, ఫిరంగి వారి వీధి మాల కులానికి చెందిన పురాతన బావి పూడ్చి ఇంటి నిర్మాణం చేపట్టిన కబ్జా రాయుడు ఇట్టి విషయాన్ని ఖమ్మం నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారికి మాల మహానాడు నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఎంక్వయిరీ చేసి మాల కులానికి చెందిన పురాతన బావి స్థలాన్ని కమ్యూనిటీ హాల్ నిర్మించేందుకు గతంలో మునిసిపాలిటీ వారు పది లక్షల రూపాయలు శాంక్షన్ చేశారు గత ప్రభుత్వంలో ఇట్టి విషయాన్ని ఎంక్వైరీ చేసి మాల కమ్యూనిటీ హాల్ నిర్మించేందుకు తగు చర్యలు చేపట్టాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మాల మహానాడు నాయకులు గుంతేటి వీరభద్రయ్య, లింగాల రవికుమార్, దాసరి శ్రీనివాస్, మీడియా కన్వీనర్ పాగ యోనా, సవడి సెల్ పాయింట్ అధినేత ఫిరంగి శ్రీనివాస్ (వాసు) కుమ్మరి వీరబాబు, చింతపల్లి వెంకటేశ్వర్లు, ఫిరంగి నరసింహారావు, ఆవుల శివ తదితరులు పాల్గొన్నారు

## సిబ్బంది కుటుంబాలకు బాసటగా పోలీసు భద్రత స్కీమ్

**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్:**



కుటుంబాల సంక్షేమానాకి భరోసా. కె. నరసింహ ఐపిఎస్,. జిల్లా యస్.పి.
సూర్యాపేట జిల్లా నాగారం మండల పోలీస్ స్టేషన్ నందు కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కమలాకర్ ఆకాలంగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందినారు. మరణించిన కానిస్టేబుల్ కమలాకర్ కుటుంబానికి పోలీసు భద్రత స్కీం యొక్క నగదు చెక్కు ను జిల్లా యస్.పి. కె నరసింహనన్ ఐపిఎస్ జిల్లా పోలీస్ కార్యాలయం నందు అతని కుటుంబ సభ్యులకు అందజేసినారు. పోలీసు శాఖలో పని చేస్తూ ప్రాణాలు కోల్పోయిన సిబ్బంది కుటుంబాలను పోలీసు శాఖ అన్ని విధాలుగా అదుకుంటు దని, దివంగత సిబ్బంది కుటుంబాలకు పోలీసు భద్రత స్కీమ్ బాసటగా నిలుస్తుంది అన్నారు. కమలాకర్ కుటుంభం యొక్క సంక్షేమానికి కృషి చేస్తామని యస్.పి గారు తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ అధికారి మంజు భార్గవి, పోలీసు సంఘం అధ్యక్షులు ూ× రామచందర్ గౌడ్, సిబ్బంది ఉన్నారు.

## పోలీస్ గ్రీవెన్స్ డేలో బాధితుల పిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పి నరసింహ ఐపీఎస్

**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్:**



13/7/26 జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పి నరసింహ ఐపీఎస్ పిర్యాదుదారుల నుండి వినతులు స్వీకరించారు. జిల్లా పరిధిలోని వివిధ మండలాల నుంచి వచ్చిన బాధితులు వివిధ సమస్యలపై ఫిర్యాదులకు సంబంధించి బాధితులు ఎస్పి గారిని ప్రత్యక్షంగా కలిసి వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్పి ప్రతి ఒక్క బాధితుడి సమస్యను విని, వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకునేలా సంబంధిత పోలీస్ అధికారులుతో ఫోన్ ద్వారా మాట్లాడి అవసరమైన సూచనలు జారీ చేశారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా, వారి సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలనే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఎస్పి తెలిపారు. చట్టబద్ధమైన విధానంలో ప్రతి ఫిర్యాదును పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ అనేది ఒక యుద్ధం లాంటింది, అందరూ సైనికుల్లా పని చేయాలి

**-తెలంగాణ సాంస్కృతిక కార్పొరేషన్ చైర్మన్ వెన్నెల గద్దర్**

**సర్ ప్రక్రియ వేగవంతం కోసం బిఎల్‌ఏ లకు, నాయకులకు దిశా నిర్దేశం చేసిన జగ్గారెడ్డి, నిర్మల**



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, జూలై 13.**
ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) అనేది ఒక యుద్ధం లాంటిదని, దీన్ని ఎదుర్కునేందుకు ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికుని లాగా పోరాడాలని తెలంగాణ సాంస్కృతిక శాఖ కార్పొరేషన్ చైర్ పర్సన్ వెన్నెల గద్దర్ అన్నారు. సోమవారం సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బిఎల్‌ఏ , ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హాజరైన టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సమగ్ర సవరణ పై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. బిఎల్వో లు మీ దగ్గరకు రాకున్నా మీరే వెళ్లాలని బిఎల్‌ఏ లు, నాయకులకు సూచించారు. ఓట్ నమోదు కాకపోతే వ్యక్తిగతంగా ఓటర్ కే నష్టం కాబట్టి ఓటర్ లు కూడా తమ ఓటహక్కును నమోదు చేసుకోవాలనే ఆతృత, ఆసక్తి ఉండాలన్నారు. డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ రానున్న ఐదురోజుల్లోనే సర్ ప్రక్రియ పూర్తి అయ్యేలా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ పని మనది, మన సంగారెడ్డి కోసం పని చేస్తున్నామనే విషయాన్ని దృష్టి లో పెట్టుకుని పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి నియోజకవర్గ కన్వీనర్ చేర్యాల ఆంజనేయులు, టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, సంగారెడ్డి, సదాశివపేట మున్సిపల్ చైర్ పర్సన్ లు కూన వనితా సంతోష్, అంజమ్మ సత్యనారాయణ, నాయకులు కూన సంతోష్, షఫీ హాఫీజ్, కిరణ్ గౌడ్, రఘు గౌడ్, జార్జ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# విద్యార్థులకు టై బెల్ట్ పంపిణీ పనులు వేగవంతం చేయాలి

## పాఠశాలలను సందర్శించిన డిఈఓ.



**మీడియా టుడే నాగర్కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 13):** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల, వంగూరు మండలాల్లో గల ప్రభుత్వ పాఠశాలలను సోమవారం డీఈఓ రమేష్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారించారు. విద్యార్థులకు టైలు, బెల్టుల పంపిణీ, నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదల, విద్యార్థుల హాజరు, మౌలిక వసతుల కల్పన, బోధన నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) రమేష్ కుమార్ ఉప్పునుంతల, వంగూరు మండలాల పాఠశాలల భోజన ప్రమాణాలను పరిశీలించి ఆయన విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల హాజరు, తరగతి గదుల నిర్వహణ, బోధనా విధానాలు, నిర్మాణ పనుల పురోగతిపై ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. ముందుగా ఉప్పునుంతల మండలంలోని తాడూరు ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన విద్యార్థులకు టైలు, బెల్టుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వయంగా టైలు, బెల్టులను పంపిణీ చేసి వారితో ముచ్చటించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు క్రమశిక్షణతో విద్యాభ్యాసం కొనసాగించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరై ఉపాధ్యాయులు బోధించే ప్రతి అంశాన్ని శ్రద్ధగా అభ్యసించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి, పోల్కంపల్లి ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన డీఈఓ రమేష్ కుమార్ తరగతి గదులను పరిశీలించి విద్యార్థుల అభ్యాస స్థాయిని తెలుసుకున్నారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి వారి నేర్చుకునే సామర్థ్యాన్ని అంచనా వేశారు. బోధనలో మరింత నాణ్యత పెంపొందించే దిశగా ఉపాధ్యాయులు వినూత్న పద్ధతులను అవలంబించాలని, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. పాఠశాలల హాజరు నమోదులను పరిశీలించిన ఆయన విద్యార్థుల హాజరు శాతం, ఉపాధ్యాయుల హాజరు శాతంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు పెరిగేలా తల్లిదండ్రులతో సమన్వయం చేసుకోవాలని, పాఠశాలలకు క్రమం తప్పకుండా వచ్చేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి విద్యార్థి విద్యలో వెనుకబడకుండా అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదుల పనులను కూడా డీఈఓ పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. నాణ్యతా ప్రమాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ విస్మరించకుండా నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి విద్యార్థుల వినియోగానికి త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి, విద్యా ప్రమాణాల పెంపునకు ప్రాధాన్యత ఇస్తోందని, ఉపాధ్యాయులు కూడా అదే స్థాయిలో బాధ్యతతో పనిచేసి ప్రభుత్వ లక్ష్యాలను విజయవంతం చేయాలని డీఈఓ రమేష్ కుమార్ అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. డీఈఓ రమేష్ కుమార్ వెంట సంబంధిత మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# చారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలను పరిశీలించిన కలెక్టర్

**అంగన్వాడీలో నులిపురుగుల నివారణ కార్యక్రమం - పోషకాహార పంపిణీపై కలెక్టర్ ఆరా**

**రోగులకు నాణ్యమైన వైద్యం, చిన్నారులకు మెరుగైన పోషకాహారం అందించాలి**

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 13)**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం చారకొండ మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలను సోమవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పరిశీలించారు మండల కేంద్రంలోని ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, రోగులకు చికిత్స, మందుల లభ్యత, వైద్య సిబ్బంది హాజరు, అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం, జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. మొదట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించారు. వైద్యులు విధుల్లో సమయానికి హాజరవుతున్నారా, రోగులకు సకాలంలో వైద్య సేవలు అందుతున్నాయా, అవసరమైన మందులు, అత్యవసర వైద్య పరికరాలు, ఇతర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అనే అంశాలపై వైద్యాధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. చికిత్స కోసం వచ్చే ప్రతి రోగికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మెరుగైన సేవలు అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు మరింత విశ్వాసం పెరిగేలా వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు .రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేసిన కలెక్టర్, ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరితో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని వైద్యులు, సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న సేవలను ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని కూడా సూచించారు. అనంతరం సమీపంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, అక్కడ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలతో మాట్లాడి ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం మాత్రలు పంపిణీ జరుగుతున్నాయా అనే అంశాన్ని తెలుసుకున్నారు. ఏ వయస్సు పిల్లలకు ఎంత మోతాదులో మాత్రలు ఇస్తున్నారో అడిగి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఒకటి నుంచి రెండు సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు అర మాత్ర, రెండు నుంచి 18 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఒక్క మాత్ర చొప్పున అందజేస్తున్నట్లు ఏఎన్ఎంలు కలెక్టర్‌కు వివరించారు. ఈ విధానాన్ని ప్రశంసించిన కలెక్టర్, అర్హులైన ప్రతి చిన్నారికి తప్పనిసరిగా మాత్రలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మాత్రలు పంపిణీ చేసిన అనంతరం చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిం చాలని, ఏవైనా అసౌకర్యాలు తలెత్తితే వెంటనే వైద్య సహాయం అందించాలని ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలకు ఆదేశించారు. మాత్రల పంపిణీ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి గ్రామంలో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలనిసూచించారు. అంగన్వాడీ కేంద్రంలో ఉన్న చిన్నారులతో కలెక్టర్ కొంతసేపు ఆప్యాయంగా ముచ్చటించారు. తన మొబైల్ ఫోన్‌లో డైనోసార్‌చిత్రాలనుచూపిస్తూచిన్నారులను ఆనందపరిచారు. పిల్లలతో మాట్లాడి వారి అభ్యాస సామర్థ్యం, నేర్చుకునే ఆసక్తిని గమనించారు. చిన్నారులకు ఆటపాటల ద్వారా బోధన అందిస్తూ వారి మానసిక వికాసానికి దోహదపడేలా అంగన్వాడీ కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం, గుడ్ల పంపిణీ, పాలు, ఇతర పోషకాహార పదార్థాల సరఫరా, వాటి నాణ్యత, పంపిణీ విధానంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి చిన్నారికి ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం నాణ్యమైన పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని, సరఫరాలో ఎలాంటి లోపాలు ఉండకూడదని అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల పరిశుభ్రత, తాగునీటి వసతి, మరుగుదొడ్లు, విద్యుత్, భద్రత వంటి మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరచాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ఫలాలు ప్రతి లబ్ధిదారునికి పూర్తిసాయిలో అందేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్త ఉన్నారు.

# ట్రాఫిక్ సమస్యలు రాకుండా రోడ్లు వెడల్పు చేసి,అండర్ పాస్‌లు నిర్మించాలి

## కొత్తపల్లి శివ కుమార్ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి



సూర్యాపేట మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్

జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కారం కావాలంటే రోడ్లను నాలుగు లేన్లుగా మార్చాలని, హైవే దగ్గర రెండు అండర్ పాస్ లు నిర్మాణం చేయాలని కోరుతూ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకత్వం కలెక్టర్ గారికి డిమాండ్ లతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ.. సూర్యాపేట పట్టణం జిల్లా కేంద్రం అయినా తర్వాత నలువైపులా దిన దినం అభివృద్ధి చెందుతూ జనాభా పెరుగుతున్నది. ప్రజల అవసరాలకు అనుగుణంగా పట్టణంలో రోడ్ల విస్తరణ జరగక పోవడం వల్ల ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉండి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అని అన్నారు. ఈ సమస్య పరిష్కారం కావాలంటే కుడకుడ రోడ్, ఖమ్మం రోడ్ అంబేద్కర్ విగ్రహం నుండి చివ్వెంల హైవే వరకు, ఎంజీ రోడ్డు గాంధీ బొమ్మ నుండి కుసుమవారి గూడెం వరకు నాలుగు లేన్లుగా రోడ్డు విస్తరణ చేపట్టాలని అన్నారు. రోడ్ నిర్మాణంలో నష్టపోయిన వారికి మార్కెట్ ధరకు మూడు రెట్లు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. అదేవిధంగా కలెక్టర్ కార్యాలయం రోడ్డు,60 ఫీట్ల రోడ్డు ను కలుపుతూ అండర్ పాస్ నిర్మాణం చేయాలని,హైటెక్ బస్టాండ్ నుండి బస్సులు రాంగ్ రూట్ లో రావడం, హైవే వద్ద యు టర్న్ చేయడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు వస్తున్నాయని అందుకే హైటెక్ బస్టాండ్ దగ్గర మరో అండర్ పాస్ నిర్మాణం చేస్తే సూర్యాపేట పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని కలెక్టర్ గారిని కోరారు. తక్షణమే జిల్లా మంత్రి స్థానిక ఎమ్మెల్యే, అధికార పార్టీ నాయకులు స్పందించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా జిల్లా కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్ర అఖిల్ కుమార్ పాల్గొన్నారు.

# అంతర్జాతీయ సదస్సులో వక్తగా గీతం అధ్యాపకురాలు

## గోవాలో జరిగిన ఐసీటీ సదస్సులో పాల్గొన్న ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జులై 13 :** హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఏఐఎంఎల్ అధ్యాపకురాలు ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్, గోవాలోని తాజ్ వివాంటాలో ఈనెల 9 నుంచి 11వ తేదీ వరకు జరిగిన 11వ అంతర్జాతీయ ఐసీటీ సదస్సు, అవార్డుల ప్రదానోత్సవంలో గీతం తరఫున ఆహ్వానిత వక్తగా పాల్గొన్నారు. ఈ విషయాన్ని సోమవారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించారు. వివిధ రంగాలలో స్మార్ట్, అనుసంధానిత, సుస్థిర పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐవోటీ) పరివర్తనాత్మక పాత్రను ప్రముఖంగా ప్రస్తావిస్తూ, ప్రొఫెసర్ పర్వేకర్ ఒక విశ్లేషణాత్మక ప్రసంగం చేసినట్టు తెలియజేశారు. సాంకేతిక ఆవిష్కరణల ద్వారా వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించడంలో ఐవోటీకి పెరుగుతున్న ప్రాముఖ్యతను ఈ ప్రసంగంలో నొక్కి చెప్పార న్నారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ అంతర్జాతీయ సదస్సు, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక, తలపై చర్చించడానికి, ఆలోచనలను పంచుకోవడానికి, సహకార పరిశోధనలకు అవకాశాలను అన్వేషించడానికి ప్రముఖ విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు, విధాన రూపకర్తలు, ప్రభుత్వ ప్రతినిధులను ఒక చోట చేర్చిందని తెలిపారు. ఆవిష్కరణలను, సుస్థిర అభివృద్ధిని వేగవంతం చేయడంలో అంతర్విషయ పరిశోధన, బలమైన విద్యా-పరిశ్రమ భాగస్వామ్యాల ప్రాముఖ్యతను ఈ సదస్సు చాటిచెప్పింద న్నారు. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువ పరిశోధకులు, నిపుణుల అత్యాధునిక పరిశోధన కృషిని కూడా ప్రదర్శించినట్టు తెలియజేశారు. ప్రొఫెసర్ పర్వేకర్ భాగస్వామ్యం, నాణ్యమైన



పరిశోధనను ప్రోత్సహించడం, ఆవిష్కరణలు పెంపొంది ంచడం, వర్ధమాన సాంకేతికతలపై ప్రపంచ చర్చలకు దోహదపడటం పట్ల గీతం నిబద్ధతను ప్రతిబిం బిస్తోందన్నారు. ఈ సదస్సుకు హాజరైన ప్రముఖులలో గోవా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ తొలి మహిళా అధ్యక్షురాలు ప్రతిమా గౌరీష్ ధోండ్; మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ఫర్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎంఏఐటీ) చైర్మన్, సలహాదారు, మెంటర్, అధ్యక్షుడు నితిన్ కుంకోలియంకర్; బెల్ గ్రేడ్ లోని సింగిడునమ్ విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్, ఏఐ ప్రాజెక్టు అధిపతి ప్రొఫెసర్ మిలన్ టూబా తదితరులు ఉన్నట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రామకోటి రామరాజు పుల్లూరులో ఘన సన్మానం

**పుల్లూరు బండ శివాలయంలో తలంబ్రాల పంపిణి**

**భద్రాచల తలంబ్రాలు అందుకోవడం అదృష్టమన్న భక్తులు**

**గజ్వేల్ జులై 13(మీడియా టు డే )**



భద్రాచల రామయ్య కల్యాణ ముత్యాల తలంబ్రాలను సోమవారం నాడు సిద్దిపేట జిల్లా పుల్లూరు బండ శివాలయంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు భక్తులచే భజన చేయించి దేవాలయం చుట్టూ పల్లకి సేవతో తలంబ్రాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం తలంబ్రాల పవిత్రత, వాటి విశిష్టత తెలియజేసి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామయ్య కళ్యాణానికి ఈ సంవత్సరం 300కిలోల గోటి తలంబ్రాలు అందించమన్నారు. పుల్లూరు గ్రామం నుండి పెద్ద ఎత్తున గోటి తలంబ్రాలు ఓలిచి అందించారని తెలిపారు. భద్రాచలం నుండి 100కిలోల ముత్యాల తలంబ్రాలు భక్తుల కోసం తీసుకొచ్చానన్నారు. తలంబ్రాలు అందుకోవడం ఆనందంగా ఉందని మేము భద్రాచలం వెళ్ళలేకున్న మా గోటి తలంబ్రాలు వెళ్లాయి, ఇప్పుడు ముత్యాల తలంబ్రాలు తిరిగి ఆదుకోవడం అదృష్టంగా ఉందని రామకోటి రామరాజు కృషి, పట్టుదల గొప్పదని ఆలయ కమిటీ వారు ఘనంగా సన్మానించారు. ప్రతి సంవత్సరం ఇలాంటి అవకాశం ఇవ్వాలని భక్తులు కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు దేశెట్టి రాజు, గడ్డ మాధవరెడ్డి, కుంచం లత, బాలకిషన్, సురేష్, భక్తులు పాల్గొన్నారు.

# చేనేత సహకార సంఘాల చైర్మన్‌లకు డైరెక్టర్లకు సన్మానం

**నారాయణఖేడ్**



జంట గ్రామమైన మంగళ పేట్ మండల పరిధిలోని గ్రామమైన హనుమంతరావు పేటలో ఇటీవల ఏకగ్రీవంగా గెలిచిన చేనేత సహకార సంఘాల చైర్మన్ లకు డైరెక్టర్లకు సోమవారం శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శాలువా మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. మంగల్ పేట సొసైటీకి చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన కూచిని ప్రకాష్, హనుమంతరావుపేట్ సొసైటీకి చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన ముత్యాల సాయిలు, డైరెక్టర్లకు నారాయణఖేడ్ పద్మశాలి సంఘం అధ్యక్షులు గున్నాల నర్సింలు,కోశాధికారి చిప్ప అనంతం, ఉపాధ్యక్షులు మెట్టు శ్రీనివాస్,సామల సంగన్న జనరల్ సెక్రెటరీ గోస్క శ్రీనివాస్,బాయిని శ్రీనివాస్, పేర్ల కేశవులు,రాములు ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో కృష్ణ చతుర్థి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేసిన అనంతరం వారిని ప్రత్యేకంగా సన్మానించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం మహిళా అధ్యక్షురాలు చిప్ప సరిత, ఉపాధ్యక్షులు కొక్కుల జోత్స,సామల సుజాత, కోశాధికారి అంబటి ఇందు, సభ్యులు స్వరూప, విజయలక్ష్మి,రూప తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన ఐదుగురు వ్యక్తులు

**మీడియా టుడే ప్రతినిధి**

**నిజామాబాద్ జిల్లా జూలై 13 :**



ఆర్మూర్ పట్టణంలో ఎస్.హెచ్.ఓ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ ఎన్ఫోర్స్మెంట్ నిర్వహించి డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన ఐదుగురిని కోర్టులో హాజరు పరచగా ఒక్కొక్కరికి పదివేల చొప్పున మొత్తం 50000/- రూపాయల జరిమాన, ఆర్మూర్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గట్టు గంగాధర్ శిక్ష విధించారు. వాహనదారులు తమ మద్యం సేవించి వాహనాలు నడపరాదని వాహనదారులకు మోటార్ వెహికల్ నూతన చట్ట ప్రకారం భారీగా జరిమాణాలు మరియు జైలుశిక్షల పెంచడం జరిగిందని తెలిపారు. ఆర్మూర్ పట్టణం నందు దుకాణ యజమానుదారులు తమ యొక్క దుకాణాలను నిర్మిత సమయంలోపు మూసివేయాలని అన్నారు. తల్లిదండ్రులు తమ యొక్క పిల్లలను వాహనాలు ఇవ్వకూడదని ఎస్.హెచ్.ఓ సత్యనారాయణ గౌడ్ సూచించారు.

# జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలి

**-కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన**

**తెలంగాణ జర్నలిస్ట్అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా**



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూలై 13:**

యాదాద్రి భువనగిరి జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలని సోమవారం రోజున జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిని కలిసి వినతి పత్రం అందజేసిన తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు,జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులు మహమ్మద్ షానూర్ బాబా వారు వర్కింగ్ జర్నలిస్ట్ ల ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరిస్తానని సానుకూలంగా స్పందించారు. వారితోపాటు టీ జె ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపురాజు వెంకన్న జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా పంచాయతీ అధికారి మురళి కస్తూర్బా పాఠశాల ఆకస్మిక తనిఖీ

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం జూలై 13**



కామారెడ్డి జిల్లా పంచాయతీ అధికారి, పిట్లం మండల ప్రత్యేక అధికారి మురళి సోమవారం పిట్లంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల స్టోర్‌రూమ్‌ను క్షుణ్ణంగా పరిశీలించి, ఆహార సరుకుల నిల్వలను తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, తినుబండారాల నాణ్యతను పరిశీలించి, వాటి ప్రమాణాలపై ఆరా తీశారు. విద్యార్థినులకు నాణ్యమైన ఆహారంతో పాటు మెరుగైన వసతులు కల్పించాలని సంబంధిత సిబ్బందికి ఆయన సూచించారు. విద్యార్థుల సంక్షేమంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ తనిఖీలో గ్రామపంచాయతీ కార్యదర్శి బల్‌రామ్ తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
మంగళవారం, జూలై 14, 2026

# పిట్లం PHSలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహణ



మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం జూలై 13 మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (గ్రామా)లో సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిట్లం గ్రామ సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అల్బెండాజోల్ నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. అనంతరం చిన్నారులు ఆరోగ్యంగా ఉండేందుకు పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రతను పాటించడం, సమయానికి నులిపురుగుల నివారణ మాత్రలు తీసుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు.విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్ సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## ప్రజావాణికి 156 ఫిర్యాదులు



నిజామాబాదు జులై 13 (మీడియా టుడే ప్రతినిధి): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికా రులకు సూచించారు. సమీ కృత జిల్లా కార్యాలయాల సము దాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 156 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ భుజంగరావు తో పాటు డీఆర్ఓ గీత, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, డీపీఓ శ్రీనివాస్ రావు, బోధన్ ఏసీపీ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సిద్దులగుట్ట పై భోజనశాల నిర్మాణం కై భూమి పూజ

మీడియా టుడే ప్రతినిధి



నిజామాబాద్ జిల్లా జూలై 13 : ఆర్మూర్ పట్టణంలోని ప్రసిద్ధిగాంచిన పవిత్ర పుణ్యక్షేత్రమైన నవనాథ సిద్దుల గుట్టపై రూ.50 లక్షలతో నిర్మించనున్న భోజన శాల నిర్మాణ పనులకు సోమవారం ఆర్మూర్ మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సాయిబాబా గౌడ్ వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఆర్మూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డిలు మంజూరు చేయించిన రూ.50 లక్షల నిధులతో సిద్దుల గుట్ట పైన భక్తుల సౌకర్యార్థం భోజనశాల నిర్మాణం చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భారత్ గ్యాస్ సుమన్, కోడిగెల మల్లయ్య, జిమ్మీ సంధ్యా రవి, రామగౌడ్, శ్రీనివాస్, సంధ్య రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్యుమరేషన్ ఫారం నింపితేనే ఓటు ఉంటుంది



మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం జూలై 13: ఎన్యుమరేషన్ ఫారం నింపితేనే ఓటు ఉంటుందని, ఫారం నింపని వారి పేర్లు ఓటరు జాబితా నుంచి తొలగించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ మేరకు ఓటరు హక్కును కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఎన్యుమరేషన్ ఫారాన్ని పూర్తి చేసి సమర్పించాలని సూచించారు.ఈ నేపథ్యంలో పిట్లంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేసి, వాటిని నింపించి సేకరించే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రజలకు ఫారం ప్రాధాన్యతను వివరించారు. ఓటరు హక్కును పరిరక్షించుకోవాలంటే ప్రతి అర్హుడూ ఎన్యుమరేషన్ ఫారాన్ని నింపి సమర్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# రైలు తనిఖీల్లో 5.1 కిలోల గంజాయి పట్టివేత




మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 13 : నిజామాబాద్ నగరంలోని ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ అధికారులు చేపట్టిన తనిఖీల్లో 5.1 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులకు అరెస్ట్ చేశారు. అధికారుల వివరాల ప్రకారం సోమవారం మధ్యాహ్నం ఎస్ హెచ్ ఓ నిజామాబాద్ బృందం రైలు తనిఖీల్లో భాగంగా సంబల్పూర్ నుంచి నాందేడ్ వెళ్తున్న నాగవల్లి ఎక్స్ప్రెస్ లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమంగా గంజాయిని తరలిస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన అఖిల్, ఆలం, మహమ్మద్ చాంద్ లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి మొత్తం 5.1 కిలోల గంజాయితో పాటు రెండు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులపై సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి కోర్టులు హాజరు పరిచినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో ప్రొహిబిషన్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ గంగాధర్, మల్లేష్, ట్రైని ఏఈఎస్ గాయత్రి, కానిస్టేబుల్స్ దేవేందర్, శైలేష్, గౌతమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## వికలాంగుల హక్కుల చట్టం--2016ను సమర్థవంతంగా అమలు చేయాలని

# నూతన ఎస్సై లచ్చిరెడ్డిని శాలువతో సత్కరించి వినతిపత్రం అందజేసిన గిద్దె రాజేష్



మోతే జూలై 13 (మీడియా టుడే)-: ప్రతినిధి

మోతె మండలంలో వికలాంగుల హక్కుల చట్టం--2016ను సమర్థవంతంగా అమలు చేసి వికలాంగుల హక్కులను పరిరక్షించాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ కోరారు. సోమవారం సంఘం మండల అధ్యక్షులు జిల్లేపల్లి శివకృష్ణ, జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ జంజీరాల సుధాకర్ నేతృత్వంలో మోతె మండల నూతన ఎస్సై లచ్చిరెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వికలాంగుల హక్కుల చట్టం--2016ను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు వికలాంగుల భద్రత, గౌరవం, హక్కుల పరిరక్షణ కోసం తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ ఎస్సైకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ మాట్లాడుతూ, వికలాంగుల హక్కుల చట్టం--2016 కేవలం ఒక చట్టం మాత్రమే కాదని, వికలాంగులకు సమాన హక్కులు, గౌరవప్రదమైన జీవనం, రక్షణ కల్పించే సామాజిక భరోసా చట్టమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ చట్టంలోని ముఖ్యంగా సెక్షన్ 91, సెక్షన్ 92 నిబంధనలను ప్రతి పోలీసు స్టేషన్ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు.రాష్ట్రంలో వికలాంగులు ఇప్పటికీ వివక్ష, అవమానాలు, బెదిరింపులు, దాడులు, సామాజిక నిర్లక్ష్యాన్ని ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా మానసిక వికలాంగ మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఇటువంటి కేసుల్లో పోలీసులు రాజీ ప్రయత్నాలకు తావు ఇవ్వకుండా చట్టప్రకారం వెంటనే కేసులు నమోదు చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.గ్రామస్థాయి నాయకుల నుంచి రాష్ట్రస్థాయి ప్రజాప్రతినిధుల వరకు కొందరు వికలాంగులను వారి వైకల్యాన్ని అవమానకరంగా ప్రస్తావిస్తూ దూషించడం, చిన్నచూపు చూడడం, వేధింపులకు పాల్పడటం అత్యంత బాధాకరమని గిద్దె రాజేష్ అన్నారు. వైకల్యాన్ని అవమానించడం కూడా చట్టరీత్యా శిక్షార్హమైన చర్యేనని, ఇలాంటి ఘటనలపై పోలీసులు రాజీపడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని, వికలాంగులపై జరిగే వివక్ష, దాడులను అరికట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని డిమాండ్ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పించిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలని, ఎన్నికల హామీలు అమలు చేసి ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పించే వరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తమ ప్రజాస్వామ్య పోరాటం ఆగదని గిద్దె రాజేష్ స్పష్టం చేశారు.వినతిపత్రాన్ని స్వీకరించిన నూతన ఎస్సై లచ్చిరెడ్డి వికలాంగుల సమస్యలపై సానుకూలంగా స్పందించి, తన పరిధిలో వికలాంగుల హక్కుల పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ మోతే మండల అధ్యక్షులు జిల్లేపల్లి శివకృష్ణ జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ జంజీరాల సుధాకర్, సంఘం నాయకులు బొడ్డు ధనమూర్తి గజ్జి దుర్గయ్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో రూ.2.61 లక్షల కోట్ల కుంభకోణం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**టీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు కార్మికులకు చేసింది శూన్యం**

**అవినీతే వారి పాలనకు గుర్తింపు - సింగరేణిని కాపాడుకునేందుకే తాడిచర్ల 2 బొగ్గు బాయి**

**కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల శాఖామంత్రి గంగాపురం కిషన్ రెడ్డి**



కొత్తగూడెం జూలై 13 వినోద్ మీడియా టుడే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బిజెపి భరోసా యాత్రలో కేంద్రమంత్రి కిషోర్ రెడ్డి పర్యటన అనంతరం కొత్తగూడెం క్లబ్బులో విలేకరుల సమావేశం నిర్వహించారు గత పదేళ్లలో టీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కార్మికులకు మేలు చేసే విషయంలో విఫలమైందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి గంగారపు కిషన్ రెడ్డి విమర్శించారు సింగరేణి కార్మికుల ప్రయోజనాలను కాపాడేందుకే తాడిచర్ల--2 బొగ్గు గనిని ఎలాంటి టెండర్ ప్రక్రియ లేకుండా సింగరేణికి కేటాయించినట్లు ఆయన తెలిపారు. కార్మికుల ఉపాధి, సంస్థ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని చెప్పారు.అయితే గత ప్రభుత్వ హయాంలో బొగ్గు బ్లాకుల కేటాయింపులో భారీ అక్రమాలు జరిగాయని, కొందరు తమకు అనుకూలమైన వ్యక్తులకు లబ్ధి చేకూరేలా వ్యవహరించారని ఆరోపించారు. సింగరేణిలో దాదాపు రూ.2.61 లక్షల కోట్ల మేర కుంభకోణం జరిగినట్లు ఆయన ఆరోపిస్తూ, దీనిపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉందన్నారు.టీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమం కంటే అవినీతికే ప్రాధాన్యం ఇచ్చాయని, రెండు పార్టీల పాలనలో కార్మికులకు ఒరిగిందేమీ లేదని కిషన్ రెడ్డి విమర్శించారు. సింగరేణి పరిరక్షణ, కార్మికుల హక్కుల పరిరక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ మంత్రులు ఒకరిపై ఎవరు ఆరోపణలు చేసుకుని బొగ్గు బ్లాకుల టెండర్ను రద్దు చేశారని అవినీతి చేయడంలో పోటీ తప్ప కార్మికుల భవిష్యత్తు కోసం సింగరేణి భవిష్యత్తు కోసం ఏనాడూ ఆరట పడలేదని మండిపడ్డారు సీఎం రేవంత్ రెడ్డి సింగరేణి కి సంబంధించిన డబ్బులు ఫుట్బాల్ కోసం వాడుకున్నాడని 49 శాతం వాటా ఉన్న కేంద్ర ప్రభుత్వం సింగరేణిలో ఏనాడూ జోక్యం చేసుకోలేదని తెలిపారు ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ, శాసనసభ పక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బైరి ప్రభాకర్ రెడ్డి , ఎమ్మెల్యేలు ధన్ పాత్ గుప్తా, కార్పొరేటర్ చెరుకు భాగ్యలక్ష్మి, రాష్ట్ర నాయకులు బిజెపి జీవీకే మనోహర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు గాయత్రి, బలగం శ్రీధర్, జాతీయ కార్యదర్శి మాధవ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం డిపో విస్తృతస్థాయి సమావేశం

**-సమస్యలు లేకుండా ఆర్టీసీ విలీన ప్రక్రియ జరగాలి**

**-ఆర్టీసీ లో ఐక్య పోరాటాల వేదిక ఎస్ డబ్ల్యూ ఎఫ్ ను బలపరచండి**

**-ఖమ్మం డిపో విస్తృత స్థాయి సమావేశంలో గడ్డం లింగమూర్తి,తుమ్మ విష్ణువర్ధన్ ల పిలుపు.**




మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి : తెలంగాణ ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వంలో విలీనం ప్రక్రియ అన్ని సమస్యలు పరిష్కరించుకున్న తర్వాత ఏ విధమైన సమస్యలు లేకుండా జరగాలని, క్షేత్రస్థాయిలో ఆర్టీసీ కార్మికుల సమస్యలను సేకరిస్తూ పరిష్కరించాలంటూ ఆర్టీసీయాజమాన్యానికి,ప్రభుత్వానికి నివేదికలందిస్తున్న ఆర్టీసీ కార్మికుల ఐక్య పోరాటాల వేదిక ఎస్ డబ్ల్యూ ఎఫ్ ను బలపరచడం ద్వారా ఐక్య పోరాటాలను మరింత బలోపేతం చేయాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం లింగమూర్తి,సిఐటియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మ విష్ణువర్ధన్ లు పిలుపునిచ్చారు.సోమవారం ఖమ్మం లోని కొండబోలు వెంకయ్యచౌదరి మీటింగ్ హాల్ లో గడ్డం వెంకటయ్య అధ్యక్షతన ఏర్పాటైన ఖమ్మం డిపో విస్తృత స్థాయి సమావేశంలో గడ్డం లింగమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.డిపో కమిటీ సహాయ కార్యదర్శి జి.బాబు అతిథులను వేదిక పైకి ఆహ్వానించగా,ఉపాధ్యక్షులు గుర్రం రామారావు సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ప్రతినిధులు అందరూ మౌనం పాటించి నివాళులర్పించారు.డిపో కార్యదర్శి రోశయ్య కార్యదర్శి నివేదిక ప్రవేశ పెట్టారు.ప్రతినిధులు అందరూ చర్చల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా లింగమూర్తి ప్రసంగిస్తూ తెలంగాణ ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైందని త్వరలోనే ఆర్టీసీలో ఎన్నికల ప్రకటన విలువడనుందని తెలిపారు అందుకని గత కెసిఆర్ ప్రభుత్వ కాలంలో ఆర్టీసీలో సంఘాల పట్ల ఆంక్షలు విధించినప్పటినుండి అనేక కార్మిక కార్మిక సమస్యల పట్ల ఎస్ డబ్ల్యూ ఎఫ్ గా స్పందించామని కరపత్రాలు పంచటం,డిమాండ్ బ్యాడ్జీలు ధరించడం,సమస్యల పరిష్కారం కోరుతూ ఆర్టీసీ అధికారులకు విజ్ఞాపన పత్రాలు అందించడం,పెన్షన్ స్కీము,ఆర్టీసిలో విద్యుత్ బస్సుల పథకం,ఆర్టీసీ కార్మికుల ప్రభుత్వంలో విలీనంపై అధ్యయనం వంటి కార్యక్రమాలతో నిత్యం కార్మికులతోనే ఉన్నా మన్నారు.అందువల్ల విలీన ప్రక్రియ సజావుగా జరగాలంటే,ఆర్టీసీ కార్మికులకు మెరుగైన పని పరిస్థితులు కావాలంటే,సమరశీల పోరాటాల వేదిక ఎస్ డబ్ల్యూ ఎఫ్ ను బలోపేతం చేయాలని, అందుకోసం ఎస్ డబ్ల్యూ ఎఫ్ కార్యకర్తలు నిరంతరం ప్రచారంలో ఉండాలని పేర్కొన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మ విష్ణువర్ధన్ ప్రసంగిస్తూ ఆర్టీసీలో జరిగిన అన్ని సమ్మె పోరాటాల్లో సిఐటియు ఆర్ టి సి కార్మికులకు అండగా నిలిచిందని సిఐటియు అనుబంధం గా ఉన్న స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కు సిఐటియూ జిల్లా కమిటీ ఎల్లవేళలా సంపూర్ణంగా అండగా ఉంటుందని తెలిపారు. ఖమ్మం రీజియన్ అధ్యక్ష,కార్యదర్శులు గుండు మాధవరావు,పిట్టల సుధాకర్ లు ప్రసంగిస్తూ ఖమ్మం రీజయన్లో స్థానిక గుర్తింపు సంఘం గా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కార్మిక సమస్యల పరిష్కారానికి గుర్తింపును ఆయుధంగా ఉపయోగించిందని తెలిపారు.ఎస్ డబ్ల్యూఎఫ్ గుర్తింపు కాలంలో ఖమ్మం రీజియన్ లో కార్మికుల పని పరిస్థితులు మెరుగ్గా ఉన్నాయన్నారు.గుర్తింపు సంఘంగా ఉంటూనే టిమ్స్,సింగల్ క్రూ,అద్దె బస్సులు,అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టీకరణ విధానాలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలునిర్వహిం చామన్నారు.ఎస్ డబ్ల్యూ ఎఫ్ ను బలోపేతం చేయడం కోసం కార్యకర్తలు అందరూ కంకణ బద్దులు కావాలని పిలుపునిచ్చారు. ఖమ్మం రీజియన్ ప్రచార కార్యదర్శి తోకల బాబు ప్రసంగించిన ఈ కార్యక్రమంలో రీజనల్ ఉపాధ్యక్షులు కుడుదుల వెంకన్న,రీజియన్ సహాయ కారదర్శి వి.రమేష్,కోశాధికారి పగిళ్ళపల్లి నరసింహారావు డిపో కమిటీ ప్రచార కార్యదర్శి చెరుకూరి రామకృష్ణ(ఆర్కే నాయుడు) నాయకులువి .ఎస్మారుతి,సూతగాని రాములు,యాకూబ్, వెంకటేష్,రవి ,మణి, శాంతకుమారి, జ్యోత,మాధవి .వాణిశ్రీ,జ్యోతి, రాజనాల నాగమల్లేశ్వరరావు,కె ఎస్ రావు మిలట్రీ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# విలేజ్ డైరెక్టరీ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 13 : కరీంనగర్ కలెక్టరేట్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఎంసీఆర్హెచ్‌డీ ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో గ్రామ పాలన అధికారులు పంచాయతీ కార్యదర్శులకు ఇస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ శిక్షణా తరగతులు జూలై 13 నుంచి జూలై 16 వరకు జరగనున్నాయి.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. శిక్షణలో మాస్టర్ ట్రైనర్లు వివరించే ప్రతి అంశాన్ని శ్రద్ధగా అవగాహన చేసుకొని, సందేహాలను అక్కడికక్కడే నివృత్తి చేసుకోవాలని సూచించారు. గ్రూప్ డిస్కషన్ ద్వారా శిక్షణలో చర్చించిన అంశాలను మరింత లోతుగా అర్థం చేసుకుని, క్షేత్రస్థాయిలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సర్వే నిర్వహించాలని ఆదేశించారు.ఆగస్టు 10 నుంచి సెప్టెంబర్ 8 వరకు జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాలు, మున్సిపాలిటీలలో విలేజ్ డైరెక్టరీ సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో తాగునీటి సౌకర్యం, విద్యుత్, ఆస్పత్రులు, డ్రైనేజీ వ్యవస్థ, ప్రాథమిక, ఉన్నత ప్రాథమిక, మాధ్యమిక విద్యాసంస్థలు, పశువైద్య సేవలు తదితర మౌలిక వసతులతో కూడిన తొమ్మిది సెక్షన్లకు సంబంధించిన సమాచారాన్ని నిర్దిష్ట నమూనాలో సేకరించి పాపులేషన్ సెన్సస్ యాప్లో నమోదు చేయాల్సి ఉంటుందని వివరించారు. సేకరించిన సమాచారాన్ని సంబంధిత 16 మండలాల ఛార్జ్ ఆఫీసర్లు-తహసీల్దార్లు, మూడు మున్సిపాలిటీల కమిషనర్లు, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పరిశీలించి, అవసరమైన సవరణలు చేసిన అనంతరం పాపులేషన్ సెన్సస్ డిపార్ట్‌మెంట్కు పంపిస్తారు. అనంతరం రాష్ట్ర సెన్సస్ అధికారులు ధృవీకరించి, పాపులేషన్ సెన్సస్ డిపార్ట్‌మెంట్, ఢిల్లీకి ఫార్వర్డ్ చేస్తారు. తుది పరిశీలన అనంతరం ప్రతి జిల్లాకు డిస్ట్రిక్ట్ సెన్సస్ హ్యాండ్‌బుక్ డీసీహెచ్‌బీ, విడుదల చేయబడుతుందని కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని 16 మండలాల నుంచి ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక్కో గ్రామ పాలన అధికారి లేదా పంచాయతీ కార్యదర్శితో పాటు మూడు మున్సిపాలిటీలు, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి ప్రతినిధులు ఈ శిక్షణలో పాల్గొంటున్నారు. శిక్షణను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా సమగ్ర, ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ రాందత్తా రెడ్డి, జిల్లా గణాంక అధికారి, అడిషనల్ డిస్ట్రిక్ట్ సెన్సస్ ఆఫీసర్ వెల్ది కిషన్ రావు, రాష్ట్ర సెన్సస్ విభాగానికి చెందిన తిరుపతి, శివప్రసాద్ రెడ్డి, జిల్లా సెన్సస్ విభాగం డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ జ్యోతితో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వలిగొండలో నూతనంగా దుర్గాభవాని హీరో షోరూం ప్రారంభోత్సవం

**మీడియా టుడే వలిగొండ జూలై :13**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో సోమవారం రోజు దుర్గ భవాని హీరో షోరూం యజమాని వలందాసు సతీష్ గౌడ్ స్వాతిల హీరో షోరూంను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వలిగొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి దుర్గ భవాని హీరో షోరూంను ప్రారంభించారు. కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా హీరో షోరూం డిస్ట్రిబ్యూటర్ గట్టు రాం మోహన్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవ్ గౌడ్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు పాసం సత్తిరెడ్డి పట్టణ అధ్యక్షుడు పోలేపాక జానకి రాములు శాఖ గ్రంధాలయ అధ్యక్షులు ఆదిమూలం సోమేశ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొండూరు వెంకటేష్, బత్తిని లింగయ్య, మల్ల వెంకటేశం, అయిటిపాముల రవీంద్ర, కొండూరు భాస్కర్ దుర్గ భవాని హీరో షోరూం మేనేజర్ సైదులు సిబ్బంది రమేష్ శ్రీ రామ్ ఫైనాన్స్ తదితర ఫైనాన్స్ సౌకర్యం కల్పించే యజమానులు తదితరులు పాల్గొని ఈ దుర్గభవాని హీరో షోరూం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

# ఆభరణాల కోసం మహిళ హత్య. నిందితుడికి జీవిత ఖైదు

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 13**



ఎ మెదక్ జిల్లా నర్సాపూర్‌లో ఒంటరి మహిళను ఆభరణాల కోసం హత్య చేసిన కేసులో నిందితుడు కేతావత్ గోపాల్‌కు జిల్లా ప్రధాన న్యాయస్థానం జీవిత ఖైదుతో పాటు రూ.25 వేల జరిమానా విధించింది. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. 2025 మార్చి 25న బుజలి అనే మహిళ కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసుగా దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా మహిళతో వెళ్లిన ఆటోను గుర్తించారు. ఆటో డ్రైవర్ ఇచ్చిన సమాచారంతో అటవీ ప్రాంతంలో గాలింపు చేపట్టి కుళ్లిన స్థితిలో ఉన్న మహిళ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని కేసును హత్యగా మార్చి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో మహిళతో పరిచయం పెంచుకున్న కేతావత్ గోపాల్ ఆభరణాల కోసం ఆమెను అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. అప్పటి నర్సాపూర్ సీఐ జాన్‌రెడ్డి శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలతో నిందితుడిని అరెస్టు చేసి ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేష్ సమర్థవంతంగా వాదనలు వినిపించగా, కోర్టు నిందితుడికి జీవిత ఖైదు, రూ.25 వేల జరిమానా విధించింది. కేసు దర్యాప్తులో కీలక పాత్ర పోషించిన అప్పటి సీఐ జాన్‌రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేష్, ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ రవీందర్ గౌడ్, సీడీఓ హరిబాబు గౌడ్ తదితర పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు అభినందించారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్ ముట్టడించిన టీడబ్ల్యూజేఎఫ్

**అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు**

**ఇండ్ల స్థలాలు సహా పలు డిమాండ్లతో భారీ ధర్నా**



**వికారాబాద్ జిల్లా మీడియా టుడే జూలై 13 :-**

వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ుౌజీఖీ) వికారాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట్రాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో జిల్లా అధ్యక్షులు టి. రాంచందర్, జిల్లా కార్యదర్శి ఎండి షఫీలు మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ సమాజ హితానికి నిరంతరం శ్రమిస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని ప్రభుత్వాలు విస్మరించడం బాధాకరమన్నారు. తెలంగాణ ఉద్యమంలోనూ జర్నలిస్టులు కీలక పాత్ర పోషించినప్పటికీ వారి హక్కులు ఇప్పటికీ నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

అర్హులైన ప్రతి జర్నలిస్టుకు వెంటనే అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని, అక్రిడిటేషన్ కమిటీలలో అన్ని జర్నలిస్టు సంఘాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు ఉచిత హెల్త్ కార్డులు అందించి, ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే భరించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పంపిణీని వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే జర్నలిస్టులకు ఉచిత ఆర్టీసీ, మెట్రో పాసులు జారీ చేయడంతో పాటు కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన రైల్వే పాసులను పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాత్రి వేళల్లో విధులు ముగించుకుని వెళ్లే మహిళా జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ సభ్యులు మాసాని వెంకటయ్య, కోశాధికారి ప్రశాంత్, ఉపాధ్యక్షులు హఫీజ్, భీమ్ శాప్ప, శ్రీనివాస్, అనంతయ్య, మురళి గుప్త, కృష్ణ, ఉదయ్, కార్యదర్శులు ఏ. ఆనంద్, ఎజాజ్, జి. శ్రీనివాస్, కృష్ణ, అరుణ్ రెడ్డి, నాగిరెడ్డి, జగన్, శ్రీకాంత్, రాకేష్, సంతోష్, అరుణ్, ఉప్పరి చంద్రశేఖర్ తో పాటు జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు. అవసరమైతే దీనిని పత్రిక ప్రచురణ శైలి (వార్తా కథనం) లేదా టీవీ స్క్రిప్ట్ రూపంలో కూడా సిద్ధం చేసి ఇవ్వగలను.

# పదవీ విరమణ ఆత్మీయ సమ్మేళనం



బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 13 న్యూస్, కేంద్రీయ విద్యాలయ టీచర్స్ యూనియన్ అఖిల భారతీయ అధ్యక్షుడు, మీర్పేట్ మున్సిపాలిటీలోనీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్స్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ చంద్ర శేఖర్ రెడ్డి గారి ఉద్యోగ విరమణ ఆత్మీయ సమ్మేళనం ూ దీ నగర్ లోని ప్రలవి గార్డెన్ లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, మీూా శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారు హాజరై చంద్రశేఖర్ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలియ చేశారు. ఉపాధ్యాయునిగా మరియు కాలనీల ఫెడరేషన్ అధ్యక్షునిగా ఆయన అందించిన సేవలను గుర్తించి అభినందించారు. భవిష్యతులో కూడా ప్రజలకు తన వంతు సేవలందించాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ మీూా శ్రీ బండారి లక్ష్మారెడ్డి గారు గౌరవ అతిథిగా హాజరై చంద్రశేఖర్ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా తెరాస నాయకులు ఆర్కల భూపాల్ రెడ్డి, తెరాస మీర్పేట్ అధ్యక్షులు ఆర్కల కామేష్ రెడ్డి గారు చంద్ర శేఖర్ రెడ్డి ఉపాధ్యాయునిగా ఉంటూ కూడా కాలనీల అభివృద్ధికి పాటు పడిన విషయాన్ని గుర్తు చేస్తూ ఇక ముందు సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షిస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలియచేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో అంజయ్య, బాలరాజు, రామచందర్ మరియు ఇతర తెరాస నాయకులు కూడా పాల్గొని శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది.

# సుంకిశాలలో ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను మంజూరి చేయాలి

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం : సిర్పంగి స్వామి



**మీడియా టుడే వలిగొండ జూలై : 13**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో ఎస్సీ కమిటీ హాల్ ను మంజూరు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిర్పంగి స్వామి,ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు డిమాండ్ చేశారు. సోమవారం రోజు వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో దళిత వాడల సందర్శనలో భాగంగా ఎస్సీ కాలనీలో సర్వే నిర్వహించారు కాలనీలో కమ్యూనిటీ హాల్ లేకపోవడం వల్ల కాలనీ ప్రజలు సభలు, సమావేశాలు నిర్వహించుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే మరియు జిల్లా అధికారులు స్పందించి వెంటనే గ్రామంలో కమ్యూనిటీ హాల్ ను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా గీత,చేనేత కార్మికులకు 55 సంవత్సరాలకు పెన్షన్లు మంజూరు చేస్తున్నట్లు తరతరాలుగా సమాజ అభివృద్ధికి తమ చెమటను ధారపోస్తూ శారీరక శ్రమ ద్వారా కీలక పాత్ర పోషిస్తున్న 55 సంవత్సరాలు నిండిన దళితులందరికీ పెన్షన్లను మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మొగిలిపాక యాదయ్య, పోలేపల్లి స్వామి, నార్కట్పల్లి ఎల్లయ్య, దేశపాక మల్లయ్య, దేశపాక యాదయ్య, ఈర్లపల్లి లక్ష్మమ్మ, పోలేపల్లి రాములు, ఈర్లపల్లి నరసింహ, ఇంజమూరి జహంగీర్, ఈర్లపల్లి మల్లేష్, దేశపాక సుదర్శన్, శేఖర్, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు వద్దిరాజు రవిచంద్ర ప్రెస్ మీట్

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

అసలు కేంద్రం నిర్వహించిన 20-30 బొగ్గు బ్లాకుల వేలం జాబితాలోనే లేని తాడిచెర్ల-2 బ్లాక్ను తామేదో కొత్తగా కేటాయించినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బిల్డప్ ఇచ్చుకోవడం హాస్యాస్పదం. ఇది ఎప్పుడో 1995లోనే సింగరేణి గుర్తించి, దాదాపు 13 ఏళ్ల నిరీక్షణ మరియు అనుమతుల తర్వాత సాధించుకున్న పాత బ్లాక్. కిషన్ రెడ్డి గారు ఎన్నడూ సింగరేణి మనుగడ కోసం మాట్లాడలేదు. పైగా గతంలో కేంద్రం బలవంతంగా సింగరేణి బొగ్గు బావులను వేలానికి పెట్టినప్పుడు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి టెండర్లు నిర్వహించడానికి దగ్గరుండి చూశారు తప్ప అడ్డుకోలేదు. సింగరేణిలో వందల కోట్ల కుంభకోణాలు (ఓబీ టెండర్లు, సోలార్ స్కామ్, లేని బొగ్గు నిల్వలు) జరుగుతున్నాయని బిఆర్ఎస్ నాయకులు (కేటీఆర్, హరీష్ రావు) అధికారికంగా లేఖలు రాసినా, కిషన్ రెడ్డి సిబిఐ లేదా సెంట్రల్ విజిలెన్స్ విచారణ ఎందుకు వేయడం లేదు? విచారణ జరపకుండా తిరిగి రేవంత్ రెడ్డికే లేఖలు రాయడం వెనుక ఉన్న 'లోలోపల సంబంధం' ఏంటి? ఇందులో ఆయనకు కూడా వాటా ఉందా?తెలంగాణ బిడ్డగా, బొగ్గు గనుల శాఖ మంత్రిగా కిషన్ రెడ్డికి నిజంగా సింగరేణిపై ప్రేమ ఉంటే... కేవలం తాడిచెర్ల-2 ఇచ్చి చేతులు దులుపుకోవడం కాదు, గతంలో ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చి నిలిచిపోయిన కోయగూడెం-3, సత్తుపల్లి-3, శ్రావణపల్లి లాంటి మైన్లను కూడా నామినేషన్ పద్ధతిలోనే సింగరేణికి కేటాయించాలి. 2015లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎం ఎం డి ఆర్ చట్టాన్ని సవరించి, దేశంలోని బొగ్గు వనరులను ఓపెన్ టెండర్/వేలం ద్వారానే కేటాయించాలనే నిబంధన తెచ్చింది. ఇది పబ్లిక్ సెక్టార్ సంస్థ అయిన సింగరేణిని అతలాకుతలం చేసి, ప్రైవేట్ శక్తులకు దోచిపెట్టే పెద్ద కుట్ర. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సొంత రాష్ట్రమైన గుజరాత్ లోని 'గుజరాత్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్' కు లిగ్నైట్ మైన్లను ఎలాంటి వేలం లేకుండా నామినేషన్ పద్ధతిలో ఇస్తున్నారు. మరి దక్షిణ భారతదేశానికి గుండెకాయ లాంటి సింగరేణికి అదే నామినేషన్ పద్ధతిలో బొగ్గు బావులను ఎందుకు కేటాయించడం లేదు?జాతీయ కార్మిక సంఘాలు యూ-టర్న్ తీసుకున్నా, కేంద్రం బలవంతంగా కళ్యాణ్ ఖని-6, కోయగూడెం-3, సత్తుపల్లి ఓపెన్ కాస్ట్-3, శ్రావణపల్లి మైన్లను వేలానికి పెట్టి ప్రైవేట్ శక్తులకు కట్టబెట్టే ప్రయత్నం చేసింది. మేడిగడ్డలో రెండు పిల్లర్లు కుంగితే పరిగెత్తుకుంటూ వచ్చే కేంద్ర విచారణ సంస్థలు, లక్షలాది కుటుంబాల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న సింగరేణిలో వందల కోట్ల కుంభకోణాలు జరుగుతుంటే ఎందుకు మౌనంగా ఉంటున్నాయి?బిఆర్ఎస్ హయాంలో రూ. 3,200 కోట్ల లాభాలతో వెలిగిన సింగరేణిని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే రూ. 4,300 కోట్ల ఓవర్ డ్రాఫ్ట్ (అప్పుల) ఊబిలోకి నెట్టేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సింగరేణిలో స్కీములు లేవు, కేవలం స్కాములే ఉన్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూత్రధారిగా, ఆయన బామ్మర్ది పాత్రధారిగా సింగరేణిని దోచుకుంటున్నారు. ఓబీ (ఓవరబర్డెన్ ) టెండర్లలో 'సైట్ విజిట్ సర్టిఫికెట్' అనే కొత్త నిబంధన తెచ్చి, తమకు నచ్చిన వాళ్లకే 10% నుండి 13% ఎక్సెస్ రేట్లకు టెండర్లు కట్టబెట్టి వందల కోట్లు వెనకేసుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో ఎక్కడా లేని 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గును (రూ. 1,600 కోట్ల విలువైనది) రికార్డుల్లో ఉన్నట్లు సృష్టించారు. దానిపై కోల్ సెస్, ఇన్కమ్ టాక్స్ కూడా కట్టేశారు. బిఆర్ఎస్ నాయకులు హరీష్ రావు నేతృత్వంలో రామగుండం, భూపాలపల్లి, మందమర్రి మైన్లకు వెళ్లి "ఆ బొగ్గు ఎక్కడుందో చూపించండి" అని అడిగితే పోలీసులు, అధికారులను పెట్టి అడ్డుకున్నారంటేనే అక్కడ ఎంత పెద్ద కుంభకోణం జరిగిందో అర్థమవుతోంది. మైన్స్ లో వాడే ఎక్స్ ప్లోజివ్స్ (పేలుడు పదార్థాలు) రేట్లను అడ్డగోలుగా పెంచారు, డీజిల్ వినియోగంలో పెద్దఎత్తున స్కామ్ చేశారు. ఒరిస్సాలోని 'నైనీ' బొగ్గు బ్లాక్ టెండర్లలో సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రుల మధ్య వాటాల గొడవలు రావడం వల్లే ఆ టెండర్లను రద్దు చేయాల్సి వచ్చింది. బిఆర్ఎస్ హయాంలో పునరుద్ధరించిన మెడికల్ బోర్డు, కారుణ్య నియామకాలను (డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ ) కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసింది. గతంలో ఇచ్చిన 16,500 ఉద్యోగాలపై విజిలెన్స్ విచారణ పేరిట కార్మిక కుటుంబాలను, అధికారులను వేధిస్తున్నారుగడిచిన 2-3 నెలలుగా బిఆర్ఎస్ పార్టీ మరియు టీబీజీక్స్ (తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం) క్షేత్రస్థాయిలో చేస్తున్న ఉధృత పోరాటాలు, కార్మికుల్లో వస్తున్న తిరుగుబాటుకు భయపడే.. కేవలం 'ఫేస్ సేవింగ్' (తమ తప్పులను కప్పిపుచ్చుకోవడం) కోసం తాడిచెర్ల-2 బ్లాక్ను నామినేషన్ పద్ధతిలో ఇస్తున్నట్లు డ్రామాలు ఆడుతున్నారు. "ఇక సింగరేణికి మైన్ ఇచ్చాం కాబట్టి దీన్ని ప్రైవేట్ చేయట్లేదు" అని నమ్మబలికి, లోపల మెడికల్ బోర్డులు పెట్టకుండా, కొత్త ఉద్యోగాలు ఇవ్వకుండా, జరుగుతున్న వందల కోట్ల స్కాముల నుండి కార్మికుల దృష్టిని మరల్చే పెద్ద కుట్ర ఇది. 'బడే భాయ్ (రేవంత్ రెడ్డి) - చోటే భాయ్ (మోడీ)' కలిసి ఆడుతున్న నాటకం. నాడు ముఖ్యమంత్రిగా కేసీఆర్ 2021 డిసెంబర్ లో స్వయంగా ప్రధానమంత్రికి గట్టిగా లేఖ రాశారు. కేటీఆర్ కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి లేఖలు రాశారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని బొగ్గుపై సింగరేణికే హక్కు ఉండాలని పోరాడారు. సింగరేణిని కేవలం బొగ్గుకే పరిమితం చేయకుండా గ్లోబల్ మైనింగ్ ఆర్గనైజేషన్ చేయాలని, కేంద్రానికి ఉన్న 49% వాటాను కూడా రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలనే గొప్ప విజన్ కేసీఆర్ గారిది. కానీ నేడు సంస్థను నాశనం చేస్తున్నారు. సింగరేణిలో జరిగిన ఓబీ టెండర్లు, డీజిల్, ఎక్స్ ప్లోజివ్స్, సోలార్ స్కామ్స్ మరియు లేని 40 లక్షల టన్నుల బొగ్గు మాయాజాలంపై వెంటనే సిబిఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి. గతంలో ప్రైవేట్ వాళ్లకు కేటాయించి నిలిచిపోయిన కోయగూడెం-3, సత్తుపల్లి-3, శ్రావణపల్లి, కేకే-6 బొగ్గు బ్లాకులను కూడా వెంటనే నామినేషన్ పద్ధతిలోనే సింగరేణికి అప్పగించాలి.- కేవలం ఫారెస్ట్ మరియు పర్యావరణ అనుమతుల కోసం పెండింగ్లో ఉన్న గొలేటి ఓపెన్ కాస్ట్, మాదారం ఓపెన్ కాస్ట్, కేకేఓసి మందమర్రి, పూసపల్లి (ఎల్లందు), మణుగూరు ఓపెన్ కాస్ట్. ఈ ఐదు మైన్లకు కేంద్ర ప్రభుత్వం వెంటనే క్లియరెన్స్ ఇవ్వాలి. నిలిపివేసిన మెడికల్ బోర్డులను పునరుద్ధరించి, వారసత్వ/ కారుణ్య నియామక ఉద్యోగాలను నిరంతరాయంగా చేపట్టాలి. విజిలెన్స్ పేరిట కార్మిక కుటుంబాలను వేధించడం ఆపాలి.



# జాతీయనులిపురుగులనివారణ దినోత్సవం



**నేలకొండపల్లి జూలై 13 మీడియా టుడే**

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా నేలకొండపల్లిమండల పరిధి లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సోమవారంనేలకొండపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి విద్యార్థులలో నులిపురుగుల నివారణకు గాను Albendazole మాత్రల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గామండల విద్యాశాఖ అధికారి చలపతిరావు, మండల రెవెన్యూ అధికారి. తహసిల్దార్ రాంప్రసాద్ , మండల అభివృద్ధి అధికారి ఎర్రయ్య, తెలంగాణ గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత పాల్గొన్నారు. నేలకొండపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ. ప్రసంగిస్తూ 1-19 సంవత్సరముల లోపు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను మింగించడం ద్వారారక్తహీనత, శారీరక ఎదుగుదల లోపము, ఏకాగ్రత లోపం వంటి అనేక సమస్యలను నివారించి విద్యార్థులమానసిక శారీరక ఆరోగ్యం పెంపొందించవచ్చునని ఆయన చెప్పారు,ముందుగా నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం మండలంలోని అన్ని ప్రభుత్వ మరియుప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అంగన్వాడీ కేంద్రాలలో నమోదు కాబడిన 1 నుండి 19 సంవత్సరాలలోపు విద్యార్థిని విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా సిబ్బంది చేత Albendazole మాత్రలనుపంపిణీ చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొనిఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం విస్తరణ అధికారి చంద్రశేఖర్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో POSH చట్టం తప్పనిసరిగా అమలు చేయాలి : అదనపు కలెక్టర్ నగేష్

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 13**



ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో మహిళలకు సురక్షితమైన, గౌరవప్రదమైన పని వాతావరణం కల్పించడం ప్రతి సంస్థ బాధ్యత అని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళలపై కార్యాలయాల్లో జరిగే లైంగిక వేధింపుల నివారణపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ప్రైవేట్ కార్యాలయాల్లో 97, ప్రభుత్వ కార్యాలయాల్లో 235 అంతర్గత ఫిర్యాదుల కమిటీలు (×జజ) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళలపై కార్యాలయాల్లో లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం మరియు పరిష్కారం) చట్టం--2013 (ూూాెూాచ్)ను ప్రతి సంస్థ తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. 10 మంది లేదా అంతకంటే ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్న ప్రతి సంస్థలో మహిళా అధ్యక్షురాలు, ఉద్యోగుల ప్రతినిధులు, మహిళా హక్కుల అంశాల్లో అనుభవం కలిగిన సభ్యుడితో కూడిన ×జజ ఏర్పాటు చేయాలని తెలిపారు. మహిళల నుంచి వచ్చే ఫిర్యాదులను గోప్యంగా విచారించి, చట్టప్రకారం సకాలంలో పరిష్కరించాలని, ఉద్యోగులకు ూూాె చట్టంపై తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రతి మహిళ భయాందోళనలు లేకుండా గౌరవంగా పనిచేసే వాతావరణం కల్పించడం సంస్థల సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఫిర్యాదుల కోసం ూష్ట్రవ-దీశీఇ పోర్టల్‌ను వినియోగించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి తదితర అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ BLA లతో సమీక్షా సమావేశం



బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 13 న్యూస్, ప్రశాంతి హిల్స్ డివిజన్ 58లో కాంగ్రెస్ పార్టీ BLA లతో సమీక్షా సమావేశం ూజజ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ూ×= ఓటర్ల సవరణ పలు సమస్య లు వాటి పరిస్కారాలు, దశగా ఈ కార్యక్రమం జెరిగింది

# సారంగజేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

**నడిగూడెం, జూలై 13(మీడియా టుడే)-:**



నడిగూడెం మండల కేంద్రంలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో వేంచేసి యున్న శ్రీ సారంగేశ్వర స్వామికి మాస శివరాత్రి పురస్కరించుకొని ఆరుద్ర నక్షత్రం సోమవారం రావటంతో శివయ్యకు తహసిల్దార్ మంగ, గ్రామ సర్పంచి దున్నా శ్రీనివాసులు ప్రత్యేక అభిషేకములతో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ పూజారి రాజశేఖర్ శర్మ అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు బాణాల నాగరాజు,గుండు విజయరామరావు,లావూరి బాలాజీ,భవిరిశెట్టి సత్యనారాయణ,దున్నా ప్రవీణ్,చల్లా రత్నం, వందనపు దయాకర్, బోనగిరి ఉపేందర్, రామ్ రెడ్డి శివ, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలను ఆకస్మికంగా అతనికి చేసిన ఎంపీడీవో

**జి . జలంధర్ రెడ్డి**

**మీడియా టుడే వలిగొండ జూలై : 13**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లోతుకుంట గ్రామంలోని బాలికల ఆదర్శ పాఠశాల హాస్టల్‌లో సోమవారం రోజు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) స్పెషల్ ఆఫీసర్ జి. జలంధర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ హాస్టల్‌లోని సౌకర్యాలు, స్టోర్ రూమ్‌లలో అందుబాటులో ఉన్న నిత్యావసర వస్తువుల నిల్వలను పరిశీలించారు. అలాగే వంటగది, పరిసరాల పరిశుభ్రతను తనిఖీ చేసి, విద్యార్థినుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పరిశుభ్రతను ఎల్లప్పుడూ కచ్చితంగా పాటించాలని హాస్టల్ సిబ్బందికి సూచించారు.హాస్టల్ ఆవరణలో నిర్మాణంలో ఉన్న డ్రైనేజీ వ్యవస్థ, సోక్‌పిట్ల శాంక్షన్ అయినందున నిర్మాణ పనులను పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ ను మరియు అధికారులను ఆదేశించారు. విద్యార్థినుల ప్రవేశాలు ప్రారంభమైన నేపథ్యంలో అత్యవసరంగా పరిష్కరించాల్సిన కొన్ని సమస్యలను గుర్తించి, సంబంధిత అధికారులకు వాటిని ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. విద్యార్థినులకు అవసరమైన సమయంలో వైద్య సేవలు అందుబాటులో ఉండేలా వైద్య బృందం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని సూచించారు. తనిఖీలో భాగంగా మధ్యాహ్న భోజన సమయంలో వడ్డిస్తున్న ఆహారం, తినుబండారాల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థినులతో ప్రత్యక్షంగా మాట్లాడి భోజనం నాణ్యతపై అభిప్రాయాలు తెలుసుకోగా, వారు అందిస్తున్న ఆహారం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.అదేవిధంగా విద్యార్థినులకు దుప్పట్లను పంపిణీ చేసి, వారి అవసరాలను అడిగి తెలుసుకుని, ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీ క్రాంతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రయీసున్నిసా బేగం, హెల్త్ అండ్ వెల్‌నెస్ ఋూఆఫీసర్ (హెచ్ డబ్ల్యూ ఏ) అనిత, తల్లిదండ్రులు విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యానికి తావులేదు: జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు

**మేల్ జిల్లా మీడియా టుడే జూలై 13**



మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించి వాటిపై సంబంధిత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును చట్టబద్ధంగా, పారదర్శకంగా విచారించి బాధితులకు సత్వర న్యాయం అందించాలని సూచించారు.జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు వ్యక్తిగత, కుటుంబ, భూ వివాదాలు, ఆర్థిక మోసాలు, వేధింపులు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను సమర్పించారు. ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి, చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం ఉండకూడదని, ఫిర్యాదుదారులకు వారి వినతుల పురోగతిపై ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం ద్వారా పోలీసు శాఖపై విశ్వాసం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. బాధితులకు త్వరితగతిన న్యాయం చేయడం, ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడం, సమస్యల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనం పాటించడం మెదక్ జిల్లా పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు తెలిపారు. అలాగే ప్రజలు ఎలాంటి భయం లేదా సంకోచం లేకుండా తమ సమస్యల పరిష్కారం కోసం పోలీసులను సంప్రదించాలని ఆయన పిలుపునిచ్చారు.

# ముత్తాయికోట శివాలయాన్ని దర్శించుకున్న ఎస్పీ

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 13**



మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ సోమవారం ముత్తాయికోట శివాలయాన్ని సోమవారం ఆరుద్ర నక్షత్రం కలిసి రావడంతో సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ఎస్పీకి స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ చారిత్రక విశిష్టత, ఆధ్యాత్మిక ప్రాధాన్యం గురించి ఆలయ అర్చకులు, నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఎస్పీ ప్రార్థించారు భక్తులు ఆయనను మర్యాదపూర్వకంగా అభివాదం చేశారు. ఈ సందర్భంగా హవెలిఘనపూర్ ఎసై సత్యనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# రహదారులు మరియు పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి.



**మహబూబ్‌నగర్, మీడియా టుడే ప్రతినిధి. జూలై13:-**

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పలు రహదారుల విస్తరణ మరియు మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేయడానికి జిల్లా కేంద్రానికి విచ్చేసిన రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి , పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు లకు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘన స్వాగతం లభించింది. ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి,కలెక్టర్ ఖుష్బూ గుప్తా లుమంత్రులను సాదరంగా ఆహ్వానించి పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మంత్రుల పర్యటనతో జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులకు మరింత వేగం చేకూరుతుందని పేర్కొన్నారు. మంత్రులు కూడా స్పందిస్తూ, జిల్లాలో మౌలిక వసతుల అభివృద్ధి, ముఖ్యంగా రహదారులు మరియు పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ డి. జానకి, నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి బుద్దారం సుధాకర్ రెడ్డి, సాయిబాబా తదితర స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు.

# నేలకొండపల్లి మండలడివైఎఫ్ఐ కమిటీ ఎన్నిక

## అధ్యక్ష కార్యదర్శులుగా రాసాల నవీన్, లోడుగు శ్రీను



**నేలకొండపల్లి జూలై13 మీడియా టుడే ప్రతినిధి**

నేలకొండపల్లిమండలకేంద్రం రావెళ్ల సత్యనారాయణ భవనంలో సోమవారంజరిగిన డివైఎఫ్ఐ 21వమండల మహాసభలో నూతన మండల కమిటీనిఏకగ్రీవ ఎన్నికజరిగింది. సమావేశ అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా రాసాల నవీన్, కార్యదర్శిగా లోడుగు శ్రీను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ యువత సమస్యల పరిష్కారానికి డివైఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. నిరుద్యోగం, విద్య, ఉపాధి అవకాశాలు, యువత హక్కుల కోసం రాబోయే రోజుల్లో మండల వ్యాప్తంగాఉద్యమకార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.యువతను సంఘటితం చేస్తూ గ్రామస్థాయి నుంచి డివైఎఫ్ఐ కార్యక్రమాలను విస్తరించేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ యువతకు అండగా నిలిచే విధంగా నూతన కమిటీ పనిచేస్తుందని చెప్పారు.మొత్తం 15 మందితో నూతన మండల కమిటీ ఎన్నిక జరిగిందని చెప్పారు,రాబోయే రోజుల్లో సభ్యులందరి సహకారంతో డివైఎఫ్ఐ మండల కమిటీ మరింత చురుకుగా పనిచేస్తుందని అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు. డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులుగా కనతాల వెంకటేశ్వర్లు, రాయపాటి సిద్ధు,పొట్ల నగేష్, సహాయ కార్యదర్శులుగా దేగల హరి, మేగడ వీరబాబు, షేక్ జానీ, మండల కమిటీ సభ్యులుగా టీ ప్రవీణ్ బి.వెంకటేశ్వర్లు, వీరబాబు, సూర్యనారాయణ, భరత్ బొడ్డు నాగార్జున్ నూతనంగా ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు, ప్రజా సంఘాల నాయకులు కేవీ రెడ్డి గారు, డివిజన్ అధ్యక్షురాలు భూక్య వనజ, డివైఎఫ్ఐ మాజీ సీనియర్ నాయకుల ఎలమద్ది లెనిన్ డివిజన్ కమిటీ సభ్యులు నాగరాజు పాల్గొని నూతన కమిటీని అభినందించారు.

# నులిపురుగుల నివారణతో పిల్లల ఆరోగ్యానికి భరోసా

## -ప్రతి చిన్నారికి ఆల్బెండజోల్ మాత్రలు అందేలా చర్యలు తీసుకోవాలి

## -- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్. మీడియా టుడే ప్రతినిధి. జూలై13:-** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్జిల్లా కేంద్రం భగీరథ కాలనీ లో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల 2లో సోమవారం నిర్వహించిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా విద్యార్థినులకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో నులిపురుగుల నివారణకు అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. నులిపురుగుల వల్ల రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి తగ్గడం, కడుపునొప్పి, బరువు పెరగకపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. డీవార్మింగ్ కార్యక్రమం ద్వారా పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు శారీరక, మానసిక వికాసానికి ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు.ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరాల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయించాలని, ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డా. ఎ. శ్రీనివాసులు మాట్లాడుతూ, ఒకటి నుంచి రెండు సంవత్సరాల లోపు పిల్లలకు అర మాత్రను పొడిచేసి నీటిలో కలిపి ఇవ్వాలని, రెండు సంవత్సరాలు పైబడిన వారికి 400 మిల్లీగ్రాముల పూర్తి మాత్రను నమిలి మింగేలా ఇవ్వాలని తెలిపారు. ఖాళీ కడుపుతో మాత్రలు వేయకుండా, ఆహారం తీసుకున్న తర్వాత మాత్రమే ఇవ్వాలని సూచించారు.పాఠశాలల్లో చదివే పిల్లలకు ఆయా విద్యాసంస్థల్లో, పాఠశాలలకు వెళ్లని చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాలు, ఆశా కార్యకర్తల ద్వారా ఉచితంగా ఆల్బెండజోల్ మాత్రలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.పిల్లల గోర్లను ఎప్పటికప్పుడు కత్తిరించడం, పరిశుభ్రమైన నీటిని మాత్రమే తాగించడం, పండ్లు, కూరగాయలను శుభ్రంగా కడిగి వినియోగించడం, బహిరంగ మలవిసర్జనకు బదులుగా మరుగుదొడ్లను వినియోగించడం వంటి పరిశుభ్రత అలవాట్లు



నులిపురుగుల నివారణకు దోహదపడతాయని వైద్యాధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. ఎన్. శైలజ, డా. బి. శంకర్, డా. రాజు, డా. పులి విద్య, డా. నరేష్ చంద్ర, డా. ప్రవీణ్, మెడికల్ కళాశాలకు చెందిన డా. బిందు, మహాలక్ష్మి, హన్మంతు, నాగరాజు శెట్టి, భాస్కరాచారి, సుభాష్, సీతారామ్, ఆరోగ్య శాఖ సిబ్బంది, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

## రైతు భరోసా నిధుల విడుదల సందర్భంగా

## కాంగ్రెస్ నాయకుల సంబరాలు



**జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే జూలై 13:**

రైతు సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ అన్నారు.రైతు భరోసా నిధులను తొమ్మిది రోజుల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేసి పెట్టుబడి సాయం అందించిన సందర్భంగా సోమవారం రోజు కొడకండ్ల మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి (జాన్సమ్మ) చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం బాణసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో ఉన్నప్పటికీ రైతులకు రైతు భరోసా నిధులను సకాలంలో అందించడంతో పాటు పండించిన పంటలకు గిట్టుబాటు ధర, బోనస్ అందిస్తున్న ప్రభుత్వం తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని పేర్కొన్నారు. రైతు భరోసా అమలు కాదంటూ విమర్శలు చేసిన బీఆర్ఎస్ నాయకుల ఆరోపణలకు ప్రభుత్వం సమాధానం చెప్పిందని, రైతులకు నిధులు జమ కావడంతో వారి విమర్శలు నిరాధారమని స్పష్టమైందన్నారు. రైతుల పట్ల అంకితభావంతో పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు అండగా నిలవాలని, వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఏఎంసీ డైరెక్టర్లు, సహకార సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వార్డు సభ్యులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ నమోదు వేగం పెంచాలి

## -తహసిల్దార్ అనిల్ బాబు

**జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే జూలై 13:**



ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియలో వేగం పెంచాలి అని కొడకండ్ల తహసీల్దార్ అనిల్ బాబు అన్నారు. సోమవారంరోజు మండల కేంద్రాల్లోని గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం ను స్థానిక సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఎల్ఓ లు వలస ఓటర్ ల నమోదు కోసం ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజలు ఓటర్ నమోదు కోసం స్వచ్ఛధన్ ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆర్ఐ సోల అశోక్, జీపీశీ రమేష్, బిఎల్ఓ లు పాల్గొన్నారు.

# మృతుని,కుటుంబాన్ని పరామర్శ

## సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్



**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే జూలై13:** కొడకండ్ల మండల కేంద్రానికిచెందిన, కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త మొకిరాల వెంకన్న తండ్రి, మొకిరాల సాగర్ ,అనారోగ్యంతో మరణించగ సోమవారం రోజు వారింటికి వెళ్లి వారి, భౌతిక దేహానికీ,పూలమాలలు వేసి నివాళు లర్పించి, మనోధైర్యం కల్పించి వారి కుటుంబానికీ పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని, భరోసా కల్పించినారు,ఈ కార్యక్రమంలోజిల్లా కార్యదర్శి ధర్మారపు బిక్ష పతి,కొడకండ్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ బత్తుల వెంకన్న, దేవస్థానం మాజీ డైరెక్టర్ అందె వెంకన్న సీనియర్ నాయకులు అందె మల్లేష్ , అందె ఎల్లయ్య, కట్ట నర్సింహ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో మెదక్ జిల్లాకు కీర్తి తెచ్చిన అమర్నాథ్

## ఫెన్సింగ్‌లో మెరిసిన మెదక్ పోలీస్ కానిస్టేబుల్ అమర్నాథ్‌కు ఎస్పీ అభినందనలు

## రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో కాంస్య పతకం సాధించిన అమర్నాథ్‌కు ఎస్పీ ఘన సన్మానం



**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 13**

హైదరాబాద్‌లో ఈ నెల 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నిర్వహించిన 5వ రాష్ట్రస్థాయి తెలంగాణ పోలీస్ క్రీడల్లో మెదక్ జిల్లా పోలీసు శాఖకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ రసాల అమర్నాథ్ ఫెన్సింగ్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి మూడో స్థానం సాధించి కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. రాష్ట్రస్థాయిలో మెదక్ జిల్లా పోలీసు శాఖకు గుర్తింపు తీసుకురావడంతో జిల్లా పోలీసు అధికారులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ అమర్నాథ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. క్రీడా రంగంలో క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధన విజయానికి మూలమని ఎస్పీ పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న ఆల్ ఇండియా పోలీస్ మీట్‌లో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబర్చి మెదక్ జిల్లా, తెలంగాణ రాష్ట్రానికి మరిన్ని పతకాలు సాధించి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.అమర్నాథ్ సాధించిన విజయం జిల్లా పోలీసు సిబ్బందికి స్ఫూర్తిదాయకమని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐలు రాజశేఖర్ రెడ్డి, జార్జ్, ఆర్ఐ రామకృష్ణతో పాటు పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

మీడియా టుడే

మంగళవారం, జూలై 14, 2026

# వికలాంగులు సకలాంగులతో సమానంగా ఎదగాలి

## -జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా



మహబూబ్‌నగర్, జూలై 13(మీడియా టుడే ప్రతినిధి):- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ ల ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను శారీరక దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ వీల్ చైర్స్(9), మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిల్స్(7) ఉచిత ఉపకరణాలు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం యందు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఐ. దివ్యాంగులకు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగులు సకలాంగులతో సమానంగా ఎదగాలి. ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని సకలాంగులతో సమానంగా సమాజంలో ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలోఅసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ కలెక్టర్ సాయి శివాని, జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి యస్ జరీనా బేగం ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు

# జాతీయ నులిపురుగుల నిర్మూలనకార్యక్రమం

నడిగూడెం , జూలై 13(మీడియా టుడే)-: జాతీయ నులిపురుగుల నిర్మూలన(National Deworming Day) కార్యక్రమం సందర్భంగా గురుకుల పాఠశాల నడిగూడెం లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శారద విద్యార్థినులకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి మరియు ఆల్బెండజోల్ మాత్రల ఉపయోగాల గురించి అవగాహన కల్పించి ఆల్బెండజోల్ టాబ్లెట్ వేయడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆల్బెండజోలు మాత్రలు తీసుకోవడం వల్ల విద్యార్థినిలు పోషకాహార లోపం రక్తహీనత అలసట లేకుండా శారీరక మానసిక అభివృద్ధిపథం లో ఉంటారని అన్నారు.కావున 1 నుండి 19 సంవత్సరాల వరకు ప్రతి ఒక్కరూ ఈ మాత్రను వేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ వాణి స్టాఫ్ నర్స్ నాగలక్ష్మి నడిగూడెం ఏఎన్ఎంలు సుజాత, రాధ ఆశా శ్రీలక్ష్మి పాల్గొన్నారు.




# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత కుటుంబ నియంత్రణ సేవలను వినియోగించుకోవాలి: కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 13

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జూలై 11 నుంచి 18 వరకు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా మెదక్‌లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, "పిల్లల మధ్య సరైన ఎడం -- ఆరోగ్యకరమైన కుటుంబానికి ఆధారం" అనే సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న ఉచిత కుటుంబ నియంత్రణ సేవలను అర్హులైన దంపతులు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. కుటుంబ నియంత్రణలో భాగంగా శాశ్వత, తాత్కాలిక గర్భనిరోధక పద్ధతులు, ట్యూబెక్టమీ, వాసెక్టమీ, గర్భనిరోధక మాత్రలు వంటి సేవలను ఉపయోగిస్తున్న కుటుంబాలను శాలువాలు కప్పి సత్కరించారు.పిల్లల మధ్య సరైన అంతరం ఉంటే తల్లి, శిశువు ఆరోగ్యంతో పాటు కుటుంబ సంక్షేమం కూడా మెరుగుపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. గణేశ్వర్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. జయశ్రీ, మాస్ మీడియా అధికారి అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# యువత గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ అధికారి నరసింహారెడ్డి



మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 13 మెదక్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం మెదక్ పట్టణంలోని సిద్ధార్థ జూనియర్ కళాశాలలో జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ అధికారి నరసింహారెడ్డి హాజరై విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, విద్యార్థులు అలాంటి వ్యసనాలకు దూరంగా ఉండి క్రమశిక్షణతో చదువుకుని మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై అధికారులకు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మెదక్ ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు, డీటీఎఫ్ సీఐ జే. గోపాల్, మెదక్ ఎస్ఐ బి. మాన్‌సింగ్‌తో పాటు ఎక్సైజ్ సిబ్బంది సందీప్, మధుసూదన్ రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి అదనపు కలెక్టర్ నగేష్



మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 13

మెదక్ కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ప్రజల నుంచి వినతులు స్వీకరించి, వాటిని తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 76 దరఖాస్తులు స్వీకరించారు. ఇందులో భూ భారతి సంబంధిత 32, పెన్షన్లకు 10, ఇందిరమ్మ ఇళ్లకు 12, ఇతర సమస్యలకు సంబంధించిన 22 దరఖాస్తులు ఉన్నాయి.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ, ప్రజావాణి ద్వారా అందిన ప్రతి దరఖాస్తును ఆలస్యం లేకుండా పరిశీలించి, అర్జీదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావుతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మల్లంపల్లి పెద్ద చెరువులో గ్రామీణ ఉపాధి పనులకు శ్రీకారం

## పనులను ప్రారంభించిన సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు



ములుగు జిల్లా,మల్లంపల్లి మండలం( మీడియా టుడే) జూలై 13

మల్లంపల్లి మండలంలోని పెద్ద చెరువులో గ్రామీణ ఉపాధి పనులను సోమవారం మల్లంపల్లి గ్రామ సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (వీ+బీ=జీ+రామ్) స్థానంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "వికసిత్ భారత్ -- గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆజీవిక మిషన్ (ఎడీ+ రామ్ +)" పథకం 2026 జూలై 1 నుంచి అమల్లోకి వచ్చిందని తెలిపారు. ఈ పథకం ద్వారా గ్రామీణ కుటుంబాలకు సంవత్సరానికి కల్పించే ఉపాధి రోజులను 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచినట్లు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉపాధి పొందాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ చారి, ల్యాద లక్ష్మణ్, రాజేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ కోయిల శ్రీనివాస్, అంకం మహేందర్, లద్దునూరి రాజశేఖర్, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.గమనిక: మీ వార్తలో పేర్కొన్న ఎడీ+ రామ్ + పథకం వివరాలు అధికారికంగా ధృవీకరించబడినవే అయితే ఈ కథనం ఉపయోగించండి. అధికారిక ప్రకటనకు అనుగుణంగా పేర్లు లేదా వివరాల్లో మార్పులు ఉంటే వాటిని సవరించి ప్రచురించడం మంచిది.

# ఉద్యమకారులకు సామాజిక భద్రత కల్పించాలి

## దొమ్మటి కిరణ్ కుమార్ రావు

- నిజమైన ఉద్యమకారులను పారదర్శకంగా గుర్తించాలని విజ్ఞప్తి
- గుర్తింపు కార్డులతో పాటు విద్య, వైద్యం, ఆర్థిక భరోసా కల్పించాలని సూచన
- ఉన్నత స్థాయి కమిటీ సభ్యులను కలిసి వినతిపత్రం అందజేత





ఉప్పల్, జూలై 13 (మీడియా టుడే ప్రతినిధి): తెలంగాణ ఉద్యమకారులను కేవలం రాజకీయ కోణంలో కాకుండా పారదర్శకంగా గుర్తించాలని మాజీ జేఏసీ కన్వీనర్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మీడియా కన్వీనర్ దొమ్మటి కిరణ్ కుమార్ రావు కోరారు. ఆయనతో పాటు కీర్తి శ్రీనివాస్, సురేందర్ రెడ్డి, గరిక సుధాకర్, బంగారు మల్లేష్, వీరచారి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు.ఉద్యమకారులకు కేవలం గుర్తింపు కార్డులు జారీ చేయడం మాత్రమే కాకుండా, ఉద్యమంలో సర్వస్వం కోల్పోయిన కుటుంబాలకు విద్య, వైద్యం, ఆర్థిక రంగాల్లో ప్రత్యేక సంక్షేమ చర్యలు చేపట్టాలని వారు సూచించారు. తద్వారా ఉద్యమకారులకు శాశ్వత సామాజిక భద్రత కల్పించాలని కోరారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్న నిజమైన ఉద్యమకారుల గుర్తింపు, వారి సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ సమావేశాల సందర్భంగా సోమవారం కమిటీ చైర్మన్ కేశవరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సభ్యులు కోదండరాం, అద్దంకి దయాకర్, రాములు నాయక్, మెతె శోభన్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.

# నులిపురుగుల నిర్మూలనతోనే బాలల ఆరోగ్యం

## కలెక్టర్ ప్రతిమా సింగ్




మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 13

మెదక్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాలలో సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు స్వయంగా ఆల్బెండజోల్ మాత్రలు అందజేశారు.కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లల్లో నులిపురుగుల నివారణతోనే మంచి ఆరోగ్యం సాధ్యమవుతుందని చెప్పారు. భోజనానికి ముందు, మరుగుదొడ్డికి వెళ్లిన తర్వాత తప్పనిసరిగా సబ్బుతో చేతులు కడుక్కోవడం, పాదరక్షలు ధరించడం, గోర్లు చిన్నగా ఉంచుకోవడం, పరిశుభ్రత పాటించడం ద్వారా నులిపురుగుల బారిన పడకుండా ఉండవచ్చని సూచించారు. ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం వల్ల పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం, కడుపునొప్పి వంటి సమస్యలు తగ్గి శారీరక, మానసిక ఎదుగుదల మెరుగుపడుతుందని తెలిపారు.మున్సిపల్ చైర్పర్సన్ రాధిక భూపతిరాజు మాట్లాడుతూ, 1 నుంచి 19 ఏళ్లలోపు పిల్లలందరూ ఉచితంగా అందించే ఆల్బెండజోల్ మాత్రలను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. గణేశ్వర్ మాట్లాడుతూ ఈ మాత్రల వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని, ఆరోజు మాత్రలు తీసుకోని పిల్లలకు జూలై 20న మాప్-అప్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. జయశ్రీ, మాస్ మీడియా అధికారి అన్వర్, మెడికల్ ఆఫీసర్ డా. సాయి గౌతం, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రామంతపూర్ గుడిసెవాసులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపుపై కలెక్టర్‌తో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ భేటీ

- 40 ఏళ్లుగా గుడిసెల్లో నివసిస్తున్న పేదలకు ఇళ్లు ఇవ్వాలని వినతి
- జిల్లా కలెక్టర్‌కు గుడిసెవాసులతో కలిసి వినతిపత్రం అందజేత
- అర్హులకు ఇళ్ల కేటాయింపుపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం



ఉప్పల్, జూలై 13 (మీడియా టుడే ప్రతినిధి): రామంతపూర్ పెద్దచెరువు పరిసర ప్రాంతంలో గత 40 సంవత్సరాలుగా గుడిసెల్లో నివసిస్తున్న పేద కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించాలని కోరుతూ ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, సోమశేఖర్ గౌడ్, రఘుపతి గౌడ్ తదితరులు గుడిసెవాసులతో కలిసి సోమవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరిని ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గుడిసెవాసుల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారు. అర్హులైన పేద కుటుంబాలకు త్వరితగతిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపునకు అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.కలెక్టర్ హామీతో రామంతపూర్ పెద్దచెరువు ప్రాంత గుడిసెవాసుల్లో ఇళ్ల కేటాయింపుపై ఆశలు చిగురించాయి.

# ఆరోగ్యవంతమైన బాల్యానికి నులిపురుగుల నివారణే మార్గం

## మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్




జగిత్యాల మీడియా టుడే -జూలై 13

చిన్నారులు, విద్యార్థుల సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ఆదేశాల మేరకు జగిత్యాల పట్టణంలోని 40వ వార్డులో గల ఎస్‌వీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు అందజేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అడువాల జ్యోతి మాట్లాడుతూ, పిల్లల శారీరక మరియు మానసిక ఎదుగుదలకు నులిపురుగులు ప్రధాన అడ్డంకిగా మారుతున్నాయని తెలిపారు. అపరిశుభ్రత, పారిశుద్ధ్య లోపం కారణంగా పిల్లల కడుపులోకి చేరే ఈ పరాన్నజీవులు వారు తీసుకునే ఆహారంలోని పోషకాలను హరించి వేస్తాయని, దీనివల్ల రక్తహీనత, పోషకాహార లోపం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు.జగిత్యాల జిల్లాలో ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ నులిపురుగుల నివారణ మాత్రలు అందించనున్నట్లు తెలిపారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని, తమ పిల్లలకు తప్పనిసరిగా ఈ మాత్రలు వేయించి ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు ఏఎన్ఎం సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎస్‌వీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తెలంగాణ అభివృద్ధికి బీఆర్ఎస్ కృషిని ప్రజలు మరచిపోలేరు: మాజీ మంత్రి హరీష్ రావు

## నారాయణఖేడ్‌లో ఎస్ఐఆర్, డిజిటల్ సభ్యత్వ నమోదు అవగాహన సదస్సు




నారాయణఖేడ్, జూలై 13: తెలంగాణ అభివృద్ధిలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు మరచిపోలేరని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. సోమవారం నారాయణఖేడ్ పట్టణంలోని కింగ్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఎస్ఐఆర్, బీఆర్ఎస్ డిజిటల్ సభ్యత్వ నమోదు అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.కార్యక్రమానికి నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి అధ్యక్షత వహించారు. సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, మాజీ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్ఐఆర్, డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి గ్రామం, ప్రతి బూత్, ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు ద్వారా పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ, రైతు సంక్షేమం, సాగునీరు, తాగునీరు, విద్యుత్, పింఛన్లు, మౌలిక సదుపాయాల రంగాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు తెలంగాణ అభివృద్ధికి దోహదపడ్డాయని అన్నారు. పార్టీ కార్యకర్తలు డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసి, పార్టీ సిద్ధాంతాలు, గత పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు.అదే సందర్భంగా ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో విఫలమైందని హరీష్ రావు విమర్శించారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, వృద్ధులు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ, ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, మండల, గ్రామస్థాయి నాయకులు, యువజన, మహిళా విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో పాడి గేదె మృతి నష్టపరిహారం కోరిన రైతు



**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 13**

మెదక్ జిల్లా వెల్దుర్తి పట్టణంలో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా పాడి గేదె మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. రైతు జీతయ్యగారి కృష్ణకు చెందిన పాడి గేదె సోమవారం మేతకు వెళ్లిన సమయంలో రోడ్డుపక్కన ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. చాలా కాలంగా విద్యుత్ తీగలు ప్రమాదకర స్థితిలో ఉన్నాయని, పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు రూ.70 వేల విలువైన పాడి గేదెను కోల్పోవడంతో తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లిందన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, తనకు తగిన నష్టపరిహారం అందించాలని రైతు జీతయ్యగారి కృష్ణ ప్రభుత్వం, విద్యుత్ శాఖ అధికారులను కోరారు.

## ప్రమీల సూపర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను సందర్శించిన ఎమ్మెల్సీ, తాతామధుసూదన్

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



ఖమ్మంలోని ప్రమీల సూపర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ను ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి తాతా మధుసూదన్ మర్యాదపూర్వకంగాసందర్శించారు. ఈ సందర్భంగా హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్న ఆధునికవైద్య సదుపాయాలు, అత్యాధునిక వైద్య పరికరాలు, నిపుణులైన వైద్యుల సేవలు, అత్యవసర చికిత్సా విభాగం, వైద్య సేవల గురించి హాస్పిటల్ నిర్వాహకులు తాతా మధుసూదన్ కి వివరించారు. ప్రజలకు అత్యున్నత ప్రమాణాలతో వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో హాస్పిటల్ నిర్వహణ చేస్తున్న కృషిని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అభినందించారు. భవిష్యత్తులో కూడా మరింత మంది ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ సేవాభావంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ నిర్వాహకులు పిట్టల నాగేశ్వరరావు మరియు పిట్టల సతీష్ లను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పగడాల నాగరాజు, బొమ్మెర రామ్మూర్తి, బలుసు మురళి, సద్దాం షేక్, మహమ్మద్ రఫీ, మహమ్మద్ షారుక్, పటేటి సాయి, భరత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## 16న ఇస్కాన్ జగన్నాథ రథయాత్ర



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 13 :**

ఆర్మూర్ పట్టణంలో ఈనెల 16న ఇస్కాన్ ఆధ్వర్యంలో తలపెట్టిన శ్రీ జగన్నాథ రథయాత్రకు ఆహ్వానించిన ఇస్కాన్ ప్రతినిధులు ఈ.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ కు ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతరం ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ వారితో కలిసి కరపత్రాలు ఆవిష్కరించారు. తదనంతరం నిజామాబాద్ కంటేశ్వర్ ఇస్కాన్ అధ్యక్షులు రామనంత రాయ దాస్, ఆర్మూర్ ఇస్కాన్ అధ్యక్షులు ఆది పురుష ప్రభుజీ లను ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ శాలువాతో సన్మానించారు. వారు మాట్లాడుతూ హనుమాన్ ఆలయం పెర్కిట్ చౌరస్తా నుండి రథయాత్ర ప్రారంభమై మామిడిపల్లి చౌరస్తా, కొత్త బస్టాండు, అంబేద్కర్ చౌరస్తా, పాత బస్టాండ్, అంగడి బజార్, బాలాజీ ఫంక్షన్ హాల్ వరకు రథయాత్ర కొనసాగుతుందని తెలిపారు. భజనాలు, కీర్తనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు, మహా హారతి, మహా ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తూ ఈ రథయాత్ర కొనసాగుతుందని తెలిపారు. పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ ప్రతినిధులు పడాల్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## మర్కుక్ మండల బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా కొండా బాలకృష్ణ నియామకం

**మర్కుక్ జూలై 13 మీడియా టుడే**



మర్కుక్ మండల బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా కొండ బాలకృష్ణ నియమితులయ్యారు. ఈ సందర్భంగా కొండ బాలకృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యతను అప్పగించినందుకు పార్టీకి ఎల్లప్పుడూ శక్తివంచన లేకుండా పనిచేస్తానని అన్నారు. అంతేకాకుండా నాకు ఈ పదవి రావడానికి ముఖ్య కారణమైన మెదక్ పార్లమెంట్ సభ్యులు శ్రీ మాధవనేని రఘునందన్ రావు మరియు జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, మర్కుక్ మండల బిజెపి అధ్యక్షులు సాయి రెడ్డి రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కుంట సత్యం ముదిరాజ్, పాలే మహేందర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## తెలంగాణలో రి-సర్వే పైలట్ ప్రాజెక్టు విజయవంతానికి సమన్వయంతో పనిచేయాలి

### - సబ్ కలెక్టర్ ఎన్. ఉమా హారతి

**నారాయణఖేడ్:**




తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రెవెన్యూ గ్రామాల రి-సర్వే పైలట్ ప్రాజెక్టు అమలులో భాగంగా నారాయణఖేడ్ తాలూకా పరిధిలోని వివిధ మండలాల్లో నిర్వహించనున్న రి-సర్వే పనులపై సోమవారం సబ్ కలెక్టర్ ఎన్. ఉమా హారతి మండల సర్వేయర్లు, ఐకేపీ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రి-సర్వే ప్రక్రియను ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా, సమయపాలనతో పూర్తి చేయాలని సూచించారు. భూ సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజలకు అవసరమైన అవగాహన కల్పిస్తూ రి-సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో శిక్షణ డిప్యూటీ కలెక్టర్లు దీపిక, ప్రతిభతో పాటు మండల సర్వేయర్లు, ఐకేపీ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు పాల్గొన్నారు.

# ఈనెల15న హైదరాబాద్‌లో జరిగేనిరుద్యోగధర్నానుజయప్రదం చేయండి

### రాష్ట్రంలోఖాళీగాఉన్నఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి

### డీవైఎఫ్ఐజిల్లాకార్యదర్శిబొడ్డుమధు



**నేలకొండపల్లి జూలై 13 మీడియా టుడే ప్రతినిధి**

తెలంగాణరాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, నిరుద్యోగ యువత సమస్యలను పరిష్కరించాలనిడిమాండ్ చేస్తూఈనెల15నహైదరాబాద్‌లో నిర్వహించనున్న నిరుద్యోగ ధర్నాను జయప్రదం చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) ఖమ్మం జిల్లా కార్యదర్శి బొడ్డు మధు పిలుపునిచ్చారు. డీవైఎఫ్ఐ నేలకొండపల్లి మండల మహాసభ సందర్భంగాఆయనమాట్లాడుతూ రాష్ట్రంలో వేలాది మంది యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఖాళీ పోస్టులను భర్తీ చేయడంతో పాటు నిరుద్యోగ సమస్య పరిష్కారానికి సమగ్ర చర్యలు చేపట్టాలని మధు డిమాండ్ చేశారు. యువత హక్కుల సాధన కోసం నిర్వహించే ఈ నిరుద్యోగ ధర్నాలో యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మధు విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) యువత సమస్యల పరిష్కారం కోసం పనిచేసే సంఘమని, యువతకు విద్య,ఉపాధి అవకాశాలు కల్పించడం, నిరుద్యోగ సమస్యపై పోరాటం చేయడం,యువత హక్కుల సాధన కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాలు నిర్వహించడం సంఘం ప్రధాన లక్ష్యాలని తెలిపారు. యువతను సంఘటితం చేస్తూ సామాజిక, ఆర్థిక, రాజకీయ అవగాహన పెంపొందించడం, నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాల కోసం కృషి చేయడం, సమాజంలోని అసమానతలు, వివక్ష, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం కల్పించడం డీవైఎఫ్ఐ ముఖ్యమైన కార్యక్రమాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ యువత భవిష్యత్తు కోసం డీవైఎఫ్ఐ నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందనితెలిపారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ మండల కమిటీని ఎన్నుకుని, యువత సమస్యలపై నిరంతరం పోరాటాలు కొనసాగించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల బాధ్యులు కె వి రెడ్డి. డివిజన్ అధ్యక్షురాలు వనజ రాథోడ్, డీవైఎఫ్ఐ మాజీ సీనియర్ నాయకుడు ఎలమద్ది లెనిన్, మండల అధ్యక్ష కార్యదర్శులు కనతాల వెంకటేశ్వర్లు,రాసాల నవీన్, డివిజన్ కమిటీ సభ్యుడు తుడుం నాగరాజు,మండల కమిటీ సభ్యులు,యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మర్కుక్ మండలంలో ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి స్వరూప రాణి



**మర్కుక్ జూలై 13 మీడియా టుడే**

మర్కుక్ మండలంలోని పలు ఎరువులు, పురుగుమందుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి స్వరూప రాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల నిల్వలు, విక్రయ రికార్డులు, లైసెన్సులు, స్టాక్ రిజిస్టర్లు మరియు యూరియా విక్రయ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, యూరియా విక్రయాలు తప్పనిసరిగా యూరియా బుకింగ్ యాప్ ద్వారానే నిర్వహించాలని డీలర్లకు స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పారదర్శకంగా యాప్ ద్వారా మాత్రమే యూరియా సరఫరా చేయాలని ఆదేశించారు. స్మార్ట్‌ఫోన్ లేని రైతులకు కూడా డీలర్లు సహకరించి యాప్ ద్వారా బుకింగ్ పూర్తి చేయాలని సూచించారు. అలాగే, ప్రస్తుత ఎల్‌నినో (జుశ్రీ చీఙశీ) పరిస్థితుల దృష్ట్యా రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రైతులు తక్కువ కాల వ్యవధి పంటలు, ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలని, నీటిని పొదుపుగా వినియోగించాలని మరియు వ్యవసాయ శాఖ సూచనలను పాటించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. నకిలీ ఎరువులు, పురుగుమందుల విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు నాణ్యమైన ఎరువులు, విత్తనాలను మాత్రమే లైసెన్సు పొందిన దుకాణాల నుంచి కొనుగోలు చేసి తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. ఈ తనిఖీలలో మండల వ్యవసాయ అధికారి బోయినపల్లి రాము, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లిప్రభుత్వఉన్నతపాఠశాలలోఅన్నాఅక్కబోధనప్రారంభం




**నేలకొండపల్లి జులై13 మీడియా టుడే**

నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అన్నా-అక్క మెంటర్షిప్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డిజిటల్ లెర్నింగ్ కార్యక్రమాన్నిసోమవారంప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయుడుజి.రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆలేటిపరంజ్యోతిముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ 5 నుండి 10వ తరగతి చదివే విద్యార్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ -డిజిటల్ లెర్నింగ్ పై మెంటర్ గావ్యవహరిస్తూపిల్లలకు బోధిస్తారని చెప్పారు. ఈఅవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసు కోవాలని పాఠశాల విద్యార్థుల్ని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రమేష్ మాట్లాడుతూ నిత్య జీవితంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాత్ర చాలా విలువైనదనీ, ప్రతీ ఒక్క విద్యార్థి డిజిటల్ అక్షరా స్యత మరియు ఇంగ్లీష్ భాష నేర్చుకోవాలని,నేటి సమాజంలో ఇవిఅనివార్యమని పేర్కొన్నారు. నేలకొండపల్లి డిగ్రీ కళాశాల నుండి తృతీయ సంవత్సరం విద్యార్థులు మెంటర్ గా వ్యవహరించి కృత్రిమ మేధ, డిజిటల్ లెర్నింగ్ పై విద్యార్థులకు తరగతులను బోధించారు. ఈ కార్య క్రమంలో అన్న-అక్క కళాశాల కన్వీనర్లు డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు,డాక్టర్ జ్యోతిర్మయి రాణి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.వెంకటేశ్వర రెడ్డి, అధ్యాపకులుడాక్టర్ఎన్.వెంకన్న, డాక్టర్ ఆర్.వెంకట్రాజమ్.రాధిక పాఠశాల ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణికి 'తాడిచెర్ల'నలుదిశలా హర్షాతిరేకాలు

### -ఖమ్మం జిల్లాలో కదం తొక్కిన కాషాయ శ్రేణులు.--బీజేపీ అగ్రనేతలకు అడుగడుగునా బ్రహ్మరథం.

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



దక్షిణ భారతదేశానికి వెలుగులు పంచే సింగరేణి కాలరీస్ సంస్థకు తాడిచెర్ల బొగ్గు గనిని కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయంపై ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. సింగరేణి కార్మికుల పక్షాన నిలిచి, బొగ్గు గనిని కేటాయించిన ఈ శుభ పరిణామం అనంతరం తొలిసారిగా ఖమ్మం గడ్డపై అడుగుపెట్టిన భారతీయ జనతా పార్టీ అగ్రనేతలకు జిల్లా ప్రజానీకం, పార్టీ శ్రేణులు అడుగడుగునా నీరాజనాలు పట్టారు. సోమవారం జిల్లాలో పర్యటించిన కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచంద్రరావు, ఎంపీ డీకే అరుణ, ఎంఎల్ఏ ఏలేటి మహేశ్వర్ రెడ్డి తదితర హేమాహేమీలకు జిల్లావ్యాప్తంగా అపూర్వ, ఘన స్వాగతం లభించింది. నాయకుల రాకతో కూసుమంచి మండలం నాయకునిగూడెం టోల్ ప్లాజా వద్ద పండుగ వాతావరణం నెలకొంది. భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు, నాయకులు అగ్రనేతలకు ఘనంగా స్వాగతం పలికారు. పూల మాలలు,శాలువాలతో వారిని సత్కరించి తమ అపారమైన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అల్పాహార విందులో నేతలు, కార్యకర్తలు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ ఉత్సాహంగా గడిపారు. అక్కడినుంచి భారీ కాన్వాయ్‌తో ముందుకు సాగిన అగ్రనేతలకు ఖమ్మం నగర లో పార్టీ అభిమానులు పూల వర్షం కురిపించి బ్రహ్మరథం పట్టారు. అక్కడినుండి వైరా చేరుకున్న నేతలకు డప్పుల దరువులు, కోలాటాల నడుమ సాంప్రదాయబద్ధంగా సాదర స్వాగతం లభించింది. తల్లాడలో అయితే నాయకుల రాకను పురస్కరించుకుని పార్టీ శ్రేణులు భారీ ఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు అంబరాన్నంటేలా చేశారు. పూలమాలలతో నేతలను ముంచెత్తారు. అగ్రనేతల రాకతో అడుగడుగునా కనిపించిన ఈ ఉత్సాహం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని బీజేపీ శ్రేణుల్లో సరికొత్త జోష్‌ను నింపింది. పండుగలా సాగిన ఈ స్వాగత కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ ముల్కం కొమరయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు, రాష్ట్ర కార్యదర్శి బద్ద మహిపాల్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథరావు, అంజి రెడ్డి, విశేషంగా పాల్గొన్నారు. వీరితో పాటు రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, రాష్ట్ర సీనియర్ నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధులు వాకధాని పుల్లారావు యాదవ్, నంబూరి రామలింగేశ్వరరావు, సన్నీ ఉదయ ప్రతాప్, గల్లా సత్యనారాయణ, గోంగూర వెంకటేశ్వరరావు, రుద్ర ప్రదీప్, నంబూరి రామలింగేశ్వర రావు, గుత్తా వెంకటేశ్వర్లు, దొంగలు సత్యనారాయణ, మండడపు సుబ్బారావు, నున్న రవికుమార్ , గెంటేల విద్యా సాగర్, వీరవెల్లి రాజేష్, ఇవి రమేష్, నాయుడు రాఘవరావు,మేకల నాగేందర్,బండారు నరేష్ రవి రాథోడ్, నకిరకంటి వీరభద్రం, వీరం రాజు, కందుల శ్రీకృష్ణ, మంద సరస్వతి, విజయ రెడ్డి , శ్రీలక్ష్మి,తదితర ముఖ్య నేతలు, వేలాది మంది కార్యకర్తలు ఈ మహా స్వాగత వేడుకలో ఉత్సాహంగా భాగస్వాములయ్యారు.

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణ(సర్)ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి: బీజేపీ నాయకులు



**మీడియా టుడే, జూలై13/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం అనాజిపురం,ముషిపట్ల, పనకబండ గ్రామాల్లో భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పేషల్ ఇంటేన్సీ రివిజన్(సర్) కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారుల (బీఎల్ఓల)తో సమావేశమై, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి పౌరుడి పేరు నమోదు కావడంతో పాటు, చిరునామా మార్పులు, కొత్తగా 18 సంవత్సరాలు నిండిన యువత ఓటరు నమోదుకు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అలాగే ఉపాధి, విద్య, ఇతర కారణాలతో వలస వెళ్లిన ఓటర్ల వివరాలను కూడా సేకరించి, వారి ఓటు హక్కు పరిరక్షించే విధంగా ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు అవసరమైన చర్యలు తీసుకోవాలని బీఎల్ఓలకు సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మినహాయించబడకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రజలు కూడా ఎన్నికల సంఘానికి పూర్తి సహకారం అందించి అవసరమైన పత్రాలను సమర్పించి సర్ ప్రక్రియను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం బీజేపీ మోత్కూరు మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా కోశాధికారి గుజ్జా సోమనర్సయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు జితేందర్ రెడ్డి, పనకబండ ఉపసర్పంచ్,మండల ఉపాధ్యక్షులు రాధారం మల్లేశం, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు భీమిడి తిరుమల్ రెడ్డి, ఎస్సైఆర్ ఇన్చార్జ్ గుంటి సతీష్,తదితరులు సందర్శించారు.

# తెలంగాణ పబ్లిక్ స్కూల్ లో అన్ని వసతులు కల్పించాలీ..!

**కలెక్టర్ హైమవతి కి వినతి పత్రం అందజేసిన మాజీ సర్పంచ్ పిట్టల రాజు**




**సిద్దిపేట జూలై 13 మీడియా టుడే**

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ లో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ విద్యార్థుల తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్ హైమవతి కు ధర్మారం మాజీ సర్పంచ్ పిట్టల రాజు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ధర్మారం మాజీ సర్పంచ్ పిట్టల రాజు మాట్లాడుతూ మార్కూక్ మండల కేంద్రంలో కొత్తగా మంజూరైన తెలంగాణ పబ్లిక్ స్కూల్ లో విద్యార్థులకు అన్ని విధాలుగా వసతులు సక్రమంగా ఉండేలా చూడాలని కలెక్టర్ హైమవతి నీ కోరారు,విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు నాణ్యమైన విద్య ను అందించాలని కోరారు,పాఠశాలలో అన్ని వసతులు సక్రమంగా ఉన్నప్పుడే విద్యార్థులు చక్కగా చదువుతారని తెలిపారు, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించడానికి తల్లిదండ్రులు ప్రధానంగా క్రింది వసతులను కల్పించాలని కోరారు,1,ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి విద్యా ప్రమాణాలు పెంచాలి.2,తాగునీటి సదుపాయం: విద్యార్థుల కోసం శుద్ధి చేసిన తాగునీటి ప్లాంట్లను ఏర్పాటు చేయాలి.3,బస్సులను ఏర్పాటు చేయాలని సూచించారు.4, విద్యార్థులకు అవసరమైన యూనిఫామ్, నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్ కిట్, పాఠ్య పుస్తకాలు, అందించాలని కోరారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 13**



మెదక్ పట్టణంలో పలు అభివృద్ధి పనులకు మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మంగళవారం జూలై 14 శంకుస్థాపనలు చేయనున్నారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే ఈ పర్యటనలో పట్టణంలోని 31, 30, 23, 22, 20, 16, 17, 18, 19, 21, 28 వార్డుల్లో సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు నిర్వహించను న్నారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, యువజన, మహిళా విభాగాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకావాలని మెదక్ పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మందుగుల గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఇందిరమ్మ ఇంటి పనులు ప్రారంభం సర్పంచ్ ర్యాకం యాదగిరి



**మర్కుక్,జూలై 13(మీడియా టుడే )**

మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో సోమవారం రోజున గుర్రాల పోచమ్మ, గంధమాల అనురాధ ,ఇందిరామ్మా ఇల్లు పనుల ప్రారంభనికి ముగ్గు పోయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ ర్యకం యాదగిరి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా మహిళా సాధికారత లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించగా మహిళా మహిళల చేతుల్లోనే కుటుంబ ఆర్థిక స్థితిలో బాగుంటాయనే లక్ష్యంతో ప్రభుత్వ పథకాలను మహిళల పేరిటనే కేటాయిస్తున్నట్లు చెప్పారు. అలాగే కొత్త రేషన్ కార్డుల మంజూరుతో పాటు పాత కార్డులలో సభ్యులను చేర్చి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. అంతే కాకుండా పంట రుణమాఫీ రైతు భరోసా. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు అనిల్ కుమార్ గౌడ్, విజయ,కనకయ్య,శ్యాంసుందర్, అనురాధ, లక్ష్మి, నాయకులు కొండ రమేష్, అరవింద్,ఓంకార్ గౌడ్ ,గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# వివోఏలకు రూ.18 వేల కనీస వేతనం ఇవ్వాలి: జగదేవ్‌పూర్‌లో నిరసన



**జగదేవ్‌పూర్ : జూలై 13, (మీడియా టూడే)**

జగదేవ్‌పూర్: మహిళా సంఘాల అభివృద్ధికి సేవలందిస్తున్న ఐకెపి వివోఏలకు నెలకు రూ.18 వేల కనీస వేతనం, రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని వివోఏలు డిమాండ్ చేశారు. సోమవారం జగదేవ్‌పూర్ మండల మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద నిరసన చేపట్టి, తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఐకెపి ఏపీఎం నర్సయ్యకు అందజేశారు.మండల వివోఏల అధ్యక్షుడు బిక్షపతి రెడ్డి మాట్లాడుతూ, 25 ఏళ్లుగా సేవలందిస్తున్నప్పటికీ ప్రభుత్వం కనీస వేతనం అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. డిమాండ్లు నెరవేర్చకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు వివోఏలు పాల్గొన్నారు.

# అన్ని ఆధారాలు ఉన్నా చర్యలు లేవు..!

**ఖబ్జాదారులకు అధికారులు అండగా ఉన్నారా**

**బడితెల రాజశేఖర్ అసహనం**




**మంథని, జూలై 13 (మీడియా టుడే) :** తమ ఇంటి స్థలాన్ని అక్రమంగా ఆక్రమించిన ఘటనకు సంబంధించి అన్ని ఆధారాలు, అధికారుల నివేదికలు, ఫిర్యాదులు ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని రిటైర్డ్ ఉపాధ్యాయుడు బడితెల రామయ్య కుమారుడు బడితెల రాజశేఖర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మంథని పట్టణంలోని పోచమ్మవాడ ప్రాంతానికి చెందిన తమ కుటుంబం న్యాయం కోసం ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నామని, అయినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడం వెనుక కారణాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు.తమ వద్ద ఇంటి భూమికి సంబంధించిన పూర్తి రికార్డులు, పాత పత్రాలు, అధికారిక ధ్రువీకరణలు, సంబంధిత శాఖల నివేదికలు ఉన్నాయని తెలిపారు. మున్సిపల్ అధికారులు కూడా స్థలంలో అక్రమ నిర్మాణాలు జరిగిన విషయాన్ని గుర్తించినప్పటికీ, సంవత్సరాలు గడిచినా వాటిని తొలగించే దిశగా ఇప్పటివరకు ఒక్క చర్య కూడా చేపట్టలేదని ఆరోపించారు.83 ఏళ్ల వృద్ధుడైన తన తండ్రి బడితెల రామయ్య మంథని లో న్యాయం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రావడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. ఒకవైపు ఆక్రమణలు, మరోవైపు బెదిరింపులు ఎదుర్కొంటున్నా, అధికారులు స్పందించకపోవడం వల్ల కుటుంబ సభ్యులంతా తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని తెలిపారు.ఖబ్జా జరిగిన నాటి నుండి మానవ హక్కుల సంఘాన్ని ఆశ్రయించినా, అలాగే జిల్లా ఎస్పీ ని ఆశ్రయించినా, ఉన్నతాధికారుల నుండి మంథని సీఐలకు సూచనలు వెళ్లినా కూడా ఇప్పటివరకు పరిస్థితిలో ఎలాంటి మార్పు రాలేదని పేర్కొన్నారు. చట్టబద్ధమైన ఆధారాలు ఉన్నా వాటిని అమలు చేయడంలో అధికారులు ఎందుకు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారో, ఎందువల్ల కాలయాపన చేస్తున్నారో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం పారదర్శక పాలన గురించి మాట్లాడుతున్న సమయంలో, ఒక వృద్ధ ఉపాధ్యాయుడికి న్యాయం జరగకపోవడం విచారకరమని రాజశేఖర్ అన్నారు. ఆక్రమణదారులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుని, ఆక్రమిత స్థలాన్ని స్వాధీనం చేసి తమ కుటుంబానికి అప్పగించాలని కోరారు. తమ ఆవేదన అర్థం చేసుకొని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్ తదితర ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, తమ కుటుంబానికి న్యాయం చేయాలని బడితెల రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు.

# కోటగుళ్లలో ఘనంగా ఆరుద్ర నక్షత్ర చతుర్దశి పూజలు

**అభిషేక కార్యక్రమంలో ఎస్ఐ అశోక్ - స్వామివారికి పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ**





**భూపాలపల్లి/ గణపురం మీడియా టుడే జులై 13**

గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో సోమవారం ఆరుద్ర నక్షత్రం చతుర్దశి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ఉదయం గణపతి పూజ నందీశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణపేశ్వరునికి రుద్రాభిషేకం నిర్వహించారు. సోమవారం పర్వదినం సందర్భంగా గణపురం ఎస్ఐ బొరగల అశోక్ అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. అభిషేకం అనంతరం స్వామి వారిని కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలతో వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆరుద్ర నక్షత్రం చతుర్దశి పర్వదినం కావడంతో వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం ఆలయ అర్చకులు వారికి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# అటవీధికారులు పాడుసాగుదారుల మధ్య ఉద్రిక్తత

**జర్నలిజాన్ని అవమాన పరిచిన ఎఫ్ఆర్ఓ: స్నేహలత**



**పినపాక జూలై 13(మీడియా టుడే )**

పోడుభూముల విషయంలో అటవీధికారులు, పోడుసాగుదారులమధ్య ఉద్రిక్తత జరుగుతుందన్న విషయం తెలుసుకుని ఘటనస్థలానికి చేరుకున్న పత్రికామిత్రులకు అటవీధికారులనుండి చుక్కెదురయింది. వివారాలలోకి వెళితే... పినపాక మండలం బోటిగూడెం ఫారెస్ట్ బీట్ పరిధిలో బందగిరినగరం పోడుసాగుదారులకు, అటవీ అధికారులకు మధ్య సోమవారం నాడు ఘర్షణ చోటుచేసుకుంది. విషయం తెలిసి అక్కడికి చేరుకున్న విలేకరుల పై అటవీ అధికారులు కోపోద్రే కులయ్యారు. జరుగుతున్న ఘర్షనను చిత్రీ కరిస్తున్న సమయంలో ఏడుల్లబయ్యారం అటవీ రేంజ్ అధికారిని స్నేహలత విలేకరులపై తన ప్రతాపాన్ని చూపించారు.అడవిలోకి మీకు ప్రవేశం లేదని, ఎవరి పర్మిషన్ తీసుకున్నారని ప్రశ్నించ్చారు. మేము ఫోటోలు పెడతాం మీరు వార్తలు రాసుకోండని ఎద్దేవా చేశారు. అటవీ చట్టాల ప్రకారం అడవిలోకి వస్తే కేసులుపెడతామని హెచ్చరించారు.

# ఆత్మకూర్ మండలంలో అంబులెన్స్ సేవల ప్రారంభం

**మీడియా టుడే, జూలై13/ఆలేరు ఆర్సీ:**




యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)పరిధిలో మాతృదేవో భవ – – పితృదేవో భవ సంస్థ ఆధ్వర్యంలో మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామానికి చెందిన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కురుమేటి నవీన్ నరేందర్ ఏర్పాటు చేసిన అంబులెన్స్ సేవలను శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ హాజరై రిబ్బన్ కట్ చేసి అంబులెన్స్ సేవలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో అత్యవసర పరిస్థితుల్లో ఈ అంబులెన్స్ సేవ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అవసరమైన వారు 8008817283, 7288917283 నంబర్లను సంప్రదించి ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సకాలంలో వైద్య సహాయం అందించి ప్రాణాలను కాపాడడంలో ఈ అంబులెన్స్ సేవ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యువజన మండలి అధ్యక్షులు, ఆత్మకూరు గ్రామ ఉప సర్పంచ్ మజ్జిగ నరేశ్, ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, శివాజీ యువజన మండలి మాజీ అధ్యక్షుడు కోరే మల్లేష్,రాచమల్ల సత్తయ్య,రంగ శ్రీను, వంగ శ్రీనివాస్,నాగం యాదిరెడ్డి,నాతి స్వామి,తవిటి అచ్చయ్య, బబ్బూరి లింగం,యువజన మండలి సభ్యులు తవిటి వెంకన్న,ఎండీ అజీమ్,సూరారం రాము,కోరే అశోక్,పంజాల మధు,ఎండీ షానూర్,కదిరే నవీన్,మల్ల క్రాంతి,యాస శ్రీకాంత్,దుంపటి బాబు,యాస మురళి,కోరే మహేష్,నాతి వినయ్,గంగారాపు రాజు,జెట్ట కిరణ్,కోరే హరీష్,చేపూరి సోమేశ్వర్ సాయి,డబ్బేటి శివ, ఉగ్గె ప్రమోద్,మాద రాంచరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు.. రైతులకు సూచనలు

**జగదేవ్ పూర్ : జూలై 13 ,(మీడియా టుడే)**



జగదేవ్‌పూర్ మండలం ఆలీరాజపేట్ గ్రామంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా. పల్లవి, జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపరాణి, మండల వ్యవసాయ అధికారి వసంతరావు వరి, ప్రత్తి, మొక్కజొన్న పంటలను పరిశీలించారు.వరిలో మొగిపురుగు, మొక్కజొన్నలో కత్తెర పురుగు, కాండం తొలుచు పురుగు, ప్రత్తిలో రసం పీల్చే పురుగుల ఉధృతి గమనించి, వేపనూనె లేదా వేప కషాయంతో పాటు సూచించిన పురుగుమందులను పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. అలాగే పోషక లోపాల నివారణకు నీటిలో కరిగే ఎరువులు వాడాలని, లోటు వర్షపాతం నేపథ్యంలో నేలలో తేమను సంరక్షిస్తూ సరైన తేమ ఉన్నప్పుడే ఎరువులు వేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ సభ్యుడు బ్రహ్మాచారి, కృషి సఖి లలిత, రైతులు, వ్యవసాయ విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలి

**కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన 'తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా'**

**మీడియా టుడే,జులై 13/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలని సోమవారం రోజున జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిని కలిసి వినతి పత్రం అందజేసిన తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులు మహమ్మద్ షానూర్ బాబా.వారు వర్కింగ్ జర్నలిస్ట్ ల ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరిస్తానని సానుకూలంగా స్పందించారు.వారితోపాటు టీ జె ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపురాజు వెంకన్న,జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ రెహమాన్,తదితరులు పాల్గొన్నారు.

# పూడురి పార్వతమ్మ పార్థివదేహానికీ నివాళులు అర్పించిన మాజీ ప్రభుత్వ విప్ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**మీడియా టుడే, జూలై13/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం సోలిపేట గ్రామ మాజీ సర్పంచ్ పూడురి నవీన్ గౌడ్ మాతృమూర్తి పూడురి పార్వతమ్మ సోమవారం రోజు మరణించగ వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి. వీరివెంటా మండల,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# బహదూర్ పేటలో ప్రీ ప్రైమరీస్కూల్ ఏర్పాటు

**మీడియా టుడే, జూలై13/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డ్ బహదూర్ పేట ప్రభుత్వ పాఠశాలలో ప్రీ ప్రైమరీ స్కూల్ ని ఏర్పాటు చేయమని స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మమతా ఆలేరు మున్సిపల్ వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులుని కోరగా వారు ఇట్టి విషయాన్ని ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి బహదూర్ పేట ప్రీ ప్రైమరీ స్కూల్ ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రీ ప్రైమరీ స్కూల్ ని వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు సోమవారం రోజు ప్రారంభించి సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకి బహదూర్ పేట గ్రామ ప్రజలు తరుపున కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలం ఎంఇఓ మరియు బిఆర్ఎస్ పార్టీ సెక్రటరీ జనరల్ కుండె సంపత్, వార్త రిపోర్టర్ కూళ్ల సిద్ధులు, కాంగ్రెస్ నాయకులు వట్టిపల్లి రాజు,వట్టిపల్లి లక్ష్మణ్,కమ్మపల్లి శ్రీరాములు,కూళ్ల మల్లయ్య, కమ్మపల్లి శివకుమార్,పర్శ నరేష్, ఎన్ఎస్యూఐ పట్టణ అధ్యక్షులు ఊత పవన్,వట్టిపల్లి వినయ్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా మాజీ సర్పంచ్ గంగయ్య స్వామి జన్మదిన వేడుకలు



నారాయణఖేడ్: మండలంలోని చెప్ట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గంగయ్య స్వామి జన్మదిన వేడుకలను సోమవారం నారాయణఖేడ్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు గంగయ్య స్వామికి శాలువా కప్పి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాసేవను కొనియాడుతూ, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. అనంతరం పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసు కున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు సురేష్ పాటిల్, బీఎస్ సాయి, సంగమేశ్వర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్

**పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**రూ 6.50 లక్షల రూపాయల విలువైన ఎల్ఓసిల పంపిణీ**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జులై 13 :**

ఆపద కాలంలో మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బీరంగూడ ఎన్ఎస్ఎల్ కాలనీకి చెందిన పుష్పలత, ప్రగ్య శ్రీ తల్లి కూతుర్లు. ప్రగ్యశ్రీ గత కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతుంది. కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ కోసం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. శస్త్ర చికిత్స తదనంతర ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ. 6 లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసిని సోమవారం సాయంత్రం వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎల్ఓసి లతోపాటు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నమని తెలిపారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వెంకటాపూర్ మండలంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల నమోదు అధికారి,ఆర్డీవో కృష్ణవేణి

**ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం జులై13(మీడియా టుడే)**



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట, బూర్గుపేట గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, బీఎల్ఓ యాప్‌లో డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత బీఎల్ఓలకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ మండల తహసిల్దార్ గిరిబాబు, డిప్యూటీ తహసిల్దార్ భవాని ప్రసాద్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ నితీష్ ,బి ఎల్ ఓ లు సంబధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వివేకానంద పాఠశాలలో ఘనంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

**ములుగు జిల్లా ఏటూరునాగారం, జూలై13(మీడియా టుడే)**



ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఆకులవారి ఘనపూర్‌లో గల శ్రీ వివేకానంద విద్యానికేతన్ పాఠశాలలో సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 19 సంవత్సరాల లోపు వయస్సు గల విద్యార్థి, విద్యార్థినులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేసి వేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆశా వర్కర్ సీహెచ్ నాగమణి, వార్డు సభ్యుడు నగవత్ కిరణ్ హాజరయ్యారు. పాఠశాల కరస్పాండెంట్ పెండ్యాల ప్రభాకర్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా, పాఠశాల ఇన్‌చార్జి అశ్విని జ్యోతి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ సీహెచ్ నాగమణి మాట్లాడుతూ, నులిపురుగుల నివారణ మాత్రలు తీసుకోవడం వల్ల పిల్లల్లో రక్తహీనత తగ్గి, పోషకాహారం శరీరానికి సక్రమంగా అందడంతో పాటు శారీరక, మానసిక ఎదుగుదల మెరుగుపడుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఈ మాత్రలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ పెండ్యాల ప్రభాకర్ మాట్లాడుతూ, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వం చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాలకు తమ పాఠశాల ఎల్లప్పుడూ పూర్తి సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు కుమార్, గడ్డం భిక్షపతి, జూపాక పవన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థి, విద్యార్థినులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ఘనంగా ప్రారంభం

**పిల్లల ఆరోగ్యం, విద్యాభివృద్ధే ప్రధాన లక్ష్యం - జిల్లా వైద్యాధికారి - డా. గోపాల్ రావు**



**ములుగు జిల్లా జులై13(మీడియా టుడే)**

పిల్లల ఆరోగ్యం, పోషకాహారం, విద్యా ప్రగతిని మెరుగుపరచడమే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ప్రధాన ఉద్దేశమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. గోపాల్ రావు తెలిపారు. సోమవారం ములుగులోని జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నులిపురుగుల వల్ల పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం, శారీరక- మానసిక ఎదుగుదల మందగించడం, విద్యాభ్యాసంపై ప్రతికూల ప్రభావం పడుతుందని చెప్పారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, భోజనం ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవడం, పాదరక్షలు ధరించడం, పరిశుభ్రమైన తాగునీరు వినియోగించడం ద్వారా నులిపురుగులను నివారించవచ్చని సూచించారు .జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో స్త్రీ-శిశు సంక్షేమ, విద్య, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ములుగు జిల్లాను నులిపురుగుల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందన్నారు .జిల్లా ఇమ్యునైజేషన్ ప్రోగ్రాం అధికారి డా. నాగ అనేష్ మాట్లాడుతూ జూలై 13న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహిస్తుండగా, హాజరుకాని విద్యార్థులకు జూలై 20న మాప్-అప్ కార్యక్రమం చేపడతామని తెలిపారు. వయస్సుకు అనుగుణంగా ఆల్బెండజోల్ మాత్రలను అందిస్తున్నామని, జిల్లాలో మొత్తం 73,444 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి సంపత్, ప్రిన్సిపాల్ బి. నర్మదాబాయి, వైస్ ప్రిన్సిపాల్ ఆర్. స్వాతి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దుర్గారావు, ఆర్‌బీఎస్‌కే వైద్యులు, జిల్లా అధికారులు, ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బండారుపల్లి మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

**ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యం**

**ములుగు మున్సిపాలిటీ బండారుపల్లి జులై13(మీడియా టుడే)**

తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం.. ములుగు జిల్లా పరిధిలోని బండారుపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ (టీ జి ఎం ఎస్ బండారుపల్లి ) మరియు జూనియర్ కాలేజీలో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆల్బెండజోల్ (అల్బెండాజోలు) మాత్రల పంపిణీ కార్యక్రమం అత్యంత విజయవంతంగా నిర్వహించబడింది. ముఖ్యాంశాలు ఆరోగ్య సంరక్షణ: విద్యార్థుల్లో రక్తహీనతను నివారించడం, శారీరక, మానసిక ఎదుగుదలను పెంపొందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. ముఖ్య అతిథులు: కాలేజీ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం మరియు స్థానిక ఆశా వర్కర్లు ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. లక్ష్యం: పాఠశాల మరియు కళాశాలలోని ప్రతి విద్యార్థికి వంద శాతం మాత్రలు అందేలా చూడటం. పాఠశాల యాజమాన్యం మరియు ఆశా వర్కర్ల సంయుక్త ఆధ్వర్యంఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి పౌరులని, వారు ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువులో రాణించగలరని పేర్కొన్నారు. పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించడానికి, చురుకుదనాన్ని పెంచడానికి ఈ ఆల్బెండజోల్ మాత్రలు ఎంతో దోహదపడతాయని వివరించారు. స్థానిక ఆశా వర్కర్లు ప్రతి తరగతి గదికి వెళ్లి, ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులందరికీ ఈ మాత్రలను స్వయంగా అందజేశారు. మాత్రలను ఎలా వేసుకోవాలో, వాటి వల్ల కలిగే ప్రయోజనాలను పిల్లలకు చక్కగా వివరించారు. తెలంగాణకే గర్వకారణం: ఆదర్శంగా నిలిచిన బండారుపల్లి గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఇలాంటి ఆరోగ్య కార్యక్రమాలను



పకడ్బందీగా అమలు చేయడం తెలంగాణ రాష్ట్ర విద్యా, వైద్య రంగానికి గర్వకారణం. విద్యార్థుల భవిష్యత్తుపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, ఉపాధ్యాయులు మరియు వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం యావత్ రాష్ట్రానికే ఒక దిక్సూచిగా నిలిచింది. విద్యార్థుల తల్లిదండ్రులు సైతం పాఠశాల యాజమాన్యం తీసుకుంటున్న ఈ సంరక్షణ చర్యల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# దళితుల స్మశాన వాటికలకు రక్షణ కల్పించాలి

**అక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**



**మీడియా టుడే, జూలై13/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో అన్యాక్రాంతానికి గురవుతున్న దళితుల స్మశాన వాటికకు రక్షణ కల్పించాలని, అక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని కొండమడుగు నర్సింహ , కొండమడుగు రాములు, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన దళితులు (మాదిగ)ఆక్రమణకు గురవుతున్న దళితుల స్మశాన వాటికకు రక్షణ కల్పించాలని, సర్వే చేసి చుట్టూ హద్దురాలను పెట్టాలని, ప్రభుత్వం నుండి ప్రహరీ గోడ నిర్మించాలని కోరుతూ భువనగిరి మండల తహశీల్దార్ జగన్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన దళితులు మాట్లాడుతూ 100 పైగా దళిత కుటుంబాలు గ్రామంలో నివసిస్తున్నామని గత 200 సంవత్సరాలకు పైగా రాయగిరి ప్రాంతానికి చెందిన ఆనాటి దొర భూమి సర్వే నెంబరు 285 లోని రెండు ఎకరాలకు పైగా భూమిలో చనిపోయిన పూర్వీకుల నుండి బొంద పెడుతున్నామని తెలిపారు. ఇదే సర్వే నెంబర్లు కౌల్ చేసుకుంటున్న రైతులు ఆ స్మశాన భూమిని ఆక్రమించుకుంటే 2001 సంవత్సరంలో ఆనాటి భువనగిరి ఎమ్మార్వో ఆస్మశాన వాటికను సందర్శించి సర్వే చేసి హద్దురాళ్ళు పెట్టి 20 గుంటల భూమిని కేటాయించగా నేడు ఆ భూమి కొంతమేర ఆక్రమణకు గురైందని తెలిపారు. 20 గుంటల స్మశాన వాటికను కేవలం ఏడు గుంటలు మాత్రమేనని పక్కనున్న రైతులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వెలిబుచ్చినారు. ఇప్పుడున్న స్మశాన వాటికలోని గోరీలను కూడా ధ్వంసం చేస్తున్నారని, కూలగొడుతున్నారని, ప్రతి పంటకు కొంత భూమిని తోవ్వుతున్నారని దళితుల స్మశాన వాటికను గోరీలను తవ్వడమంటే దళితులను అవమానపరచడమేనని తెలిపారు. మనిషి చనిపోతే బొంద పెట్టడానికి స్మశాన వాటిక అనేది వారి ప్రాథమిక హక్కుని, ఆత్మగౌరవాన్ని కాపాడటంలో అత్యంత కీలకమైన అంశమని తెలిపారు. దళితుల స్మశాన వాటిక ఆక్రమించుకొవడం, దారి మూసివేయడం పరిపాటిగా కొనసాగుతుందని ఆవేదన చెందారు. చట్టప్రకారం దళితుల స్మశానాన్ని ఆక్రమించుకున్న, దారి ఆక్రమించుకున్న వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టము కేసు నమోదు చేయాలని ఉన్న ఎందుకు నమోదు చేయడం లేదని అధికారులను, పోలీసులను దళితులు ప్రశ్నించారు. ఇప్పటికైనా దళితుల స్మశాన వాటికకు రక్షణ గోడ లేదా ఫెన్సింగ్ నిర్మించేలా స్థానిక గ్రామ పంచాయతీ సర్పంచ్,కార్యదర్శి బాధ్యత తీసుకొని నిధులు కేటాయించాలని, తహశీల్దార్ వెంటనే స్పందించి భూమిని సర్వే చేసి,ఆక్రమణలను తొలగించాలని,స్మశాన వాటికకు వెళ్లేందుకు శాశ్వత రహదారి, స్నానాలకు నీటి సౌకర్యము, దింపుడు కల్లము కూడా ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ కొండమడుగు అశోక్ , గ్రామానికి చెందిన కొండమడుగు చంద్రయ్య, పోశయ్య, రవి , సాయిలు, స్వామి, కుమార్, ప్రశాంత్, రామ నరసింహ, కాసారం మల్లయ్య, వంటల స్వామి, పల్లెర్ల మల్లేశం, బూరుగు యాదగిరి, బోనగిరి బాలయ్య, గంధ మల్ల బాలరాజు, పల్లెపాటి పాండు, కర్ణాకర్, కర్రె మధు, బుద్ధ విరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# కొడవటూర్ సిద్ధేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

**ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**

**మీడియా టుడే, జూలై13/ఆలేరు ఆర్సీ:**

బచ్చన్నపేట మండలంలోని కొడవటూర్ శ్రీ సిద్ధేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం నిర్వహించిన గిరి ప్రదక్షిణ మహోత్సవం భక్తుల కోలాహలం మధ్య అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య ఆలయానికి చేరుకుని శ్రీ సిద్ధేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకుల ఆశీర్వాదాలు స్వీకరించి, భక్తులతో కలిసి గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు భక్తిశ్రద్ధలతో "హర హర మహాదేవ" నినాదాలు చేస్తూ గిరి ప్రదక్షిణను నిర్వహించగా ఆలయ పరిసరాలు శివ నామస్మర... నామస్మరణతో మార్మోగాయి. అనంతరం ఏర్పాటు చేసిన సభలో బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, కొడవటూర్ శ్రీ సిద్ధేశ్వర స్వామి ఆలయం ఎంతో ప్రాచీనమైనదని,ఈ ఆలయానికి విశేష ఆధ్యాత్మిక,చారిత్రక ప్రాధాన్యం ఉందని అన్నారు. భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఈ దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన అభివృద్ధి పనులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వ పరంగా చేయూత అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ఆలయాల అభివృద్ధితో పాటు భక్తులకు సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను,సంస్కృతి సంప్రదాయాలను



పరిరక్షించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అర్చకులు, వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన శివభక్తులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వేములవాడలో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 13**

వేములవాడలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని వేములవాడ శాసనసభ్యులు , ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అంజలినా ఆల్ఫ్రెడ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, నులిపురుగుల నివారణ మాత్రలను ప్రతి విద్యార్థి తప్పనిసరిగా తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా నులిపురుగుల బారిన పడకుండా ఉండవచ్చని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ సంపత్ , ప్రోగ్రాం ఆఫీసర్ (=దీుఖ) డాక్టర్ నయీమా, డాక్టర్ దివ్య , డిప్యూటీ డీఎస్ఓ తిరుపతి. ఏ.ఎస్.ఓ.యాదగిరి , మహేందర్ రెడ్డి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహన ర్యాలీని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ .జెండా ఊపి ప్రారంభించారు. ప్రజల్లో ఆరోగ్య చైతన్యం, కుటుంబ సంక్షేమం, జనాభా నియంత్రణపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

మీడియా టుడే
మంగళవారం, జూలై 14, 2026

## అర్హుల గుర్తింపునకు పూరిగుడిసెల పరిశీలన

మీడియా టుడే న్యూస్ చిన్నంబావి జూలై 13



చిన్నంబావి: ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన పేద కుటుంబాలను గుర్తించే ప్రక్రియలో భాగంగా చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామంలో మండల తహసీల్దార్ శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ వద్దెమాను బిచ్చన్న పూరిగుడిసెలను పరిశీలించారు. దరఖాస్తుదారుల నివాస పరిస్థితులు, ఆర్థిక స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను నమోదు చేశారు. అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేయాలని సిఫారసు చేస్తూ నివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపిస్తామని అధికారులు తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం నిజమైన అర్హులను గుర్తించి పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ పరిశీలనలో సంబంధిత అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జీతంతో యువతకు ఉచిత కంప్యూటర్ శిక్షణ

**90 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

తొర్రూరు, జూలై 13( మీడియా టుడే)



రాజకీయాల్లో ప్రజాసేవకు కొత్త నిర్వచనం ఇస్తూ, మాటలకే పరిమితం కాకుండా చేతల్లో చూపిస్తూ ముందుకు సాగుతున్న పాలకుర్తి శాసనసభ్యులు శ్రీమతి యశస్విని రెడ్డి మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నారు. ప్రజాప్రతినిధిగా లభిస్తున్న తన జీతాన్ని ప్రజల సంక్షేమానికి వినియోగిస్తూ, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే మహోన్నత లక్ష్యంతో స్వంత నిధుల ద్వారా ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమానికి యువత నుంచి విశేష స్పందన లభించగా, తొలి బ్యాచ్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న 90 మంది విద్యార్థినీ, విద్యార్థులకు తొర్రూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి స్వయంగా సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. విద్యే యువతకు అతిపెద్ద ఆస్తి, నైపుణ్యమే భవిష్యత్తుకు బలమైన పునాది అని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో కంప్యూటర్ పరిజ్ఞానం ప్రతి విద్యార్థికి, ప్రతి ఉద్యోగార్థికి అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా శిక్షణకు దూరమవుతున్న యువతకు అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో తన జీతంలో నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించానని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రతి యువతి, యువకుడు ఉద్యోగాలు సాధించి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నదే తన ఆకాంక్ష అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే కాకుండా ప్రైవేట్ రంగంలోనూ విస్తృత అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకోవడానికి అవసరమైన నైపుణ్యాలను యువత తప్పనిసరిగా అలవర్చుకోవాలని సూచించారు. యువత సాధికారతే సమాజ అభివృద్ధికి మూలస్తంభమని, విద్య, నైపుణ్యం, ఉపాధి అనే మూడు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి పనిచేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉచిత శిక్షణ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని, ఎక్కువ మంది యువతకు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధిగా ప్రజల సమస్యలను పరిష్కరించడమే కాకుండా, వారి భవిష్యత్తును తీర్చిదిద్దే కార్యక్రమాలకు తన వంతు బాధ్యతగా కృషి చేయడం యశస్విని రెడ్డి ప్రత్యేకతగా నిలుస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి రూపాయిని తిరిగి ప్రజల అభ్యున్నతికే వినియోగించాలనే సంకల్పంతో తన జీతాన్ని సేవా కార్యక్రమాలకు వెచ్చించడం అభినందనీయమని కొనియాడారు. సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఉచితంగా నాణ్యమైన కంప్యూటర్ శిక్షణ అందించడం తమ భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ శిక్షణతో ఉద్యోగ అవకాశాలు మరింత మెరుగుపడతాయని, ఇలాంటి కార్యక్రమాలు మరింత మంది యువతకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు ముత్తినేని సోమేశ్వర్ రావు, కౌన్సిలర్ పార్టీ సీనియర్ నాయకులు బాపు రెడ్డి, పట్టణ అధ్యక్షులు ముద్దసాని సురేష్, మండల అధ్యక్షులు రవీంద్ర చారి, మాజీ మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, గుండాల నర్సయ్య, చిత్తలూరి శ్రీనివాస్, పట్టణ యువజన అధ్యక్షులు మహేష్ యాదవ్, మహబూబ్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, శిక్షణ సంస్థ ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పెద్ద సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గర్ల్స్ రెసిడెన్షియల్ హాస్టల్లో విద్యార్థినిలకు నులిపురుగుల వలన వ్యాధులు వ్యాపించకుండా టాబ్లెట్స్ పంపిణీ

మీడియా టుడే, జూలై13/ఆలేరు ఆర్సీ:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ఆర్పీఆర్పీ గర్ల్స్ రెసిడెన్షియల్ హాస్టల్లో విద్యార్థినిలకు నులిపురుగుల వలన వ్యాధులు వ్యాపించకుండా టాబ్లెట్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్ బీజని బాలమణి భాస్కర్. చైర్ పర్సన్ మాట్లాడుతూ విద్యార్థినిలు ఆరోగ్యకరమైన అలవాట్లు పెంపొందించుకొని ,ఆరోగ్య పరిసరాల్లో నివసిస్తూ , క్రమశిక్షణతో చదువుకుంటూ ప్రభుత్వ,తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తూ మన ప్రాంతానికి మంచి పేరు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జూకర్ సంపత్,మరియమ్మ మార్కు,ఆర్పీఆర్పీ ప్రిన్సిపల్, డాక్టర్ హైమావతి,ప్రభుత్వ నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటింటికి తిరిగి ఇచ్చిన ఓటర్ ఫారాలను తిరిగి బీఎల్ఓలకు ఇవ్వాలని కోరినా సర్పంచ్ బీసు ధనలక్ష్మి

మీడియా టుడే, జూలై13/ఆలేరు ఆర్సీ:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మరియు గ్రామం ఓటర్లకు విజ్ఞప్తి చేసిన సర్పంచ్ బీసు ధనలక్ష్మి.సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో బిఎల్వోలు ఇంటింటికి తిరిగి ఓటర్ ఫారాలను అందించడం జరిగింది. కానీ నింపి తిరిగి ఇవ్వవలసిన ఫారాలను ఇప్పటివరకు గ్రామంలో 75 శాతం మాత్రమే తిరిగి ఇవ్వడం జరిగినదనీ మిగతా 25 శాతం మంది వారి యొక్క ఫారాలను వారి వద్దనే ఉంచుకోవడం జరిగినందున వాటిని ఈనెల 15వ తేదీ వరకు మాత్రమే నమోదు చేసే అవకాశం కలదనీ మీ ఇంటి వద్ద ఉన్న ఫారాలను తీసుకొని గ్రామపంచాయతీలో బీఎల్ఓలకు ఇవ్వవలసినదిగా కోరుతున్నామనీ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ గ్రామ ఓటర్లకు విజ్ఞప్తి చేసారు.

# దేవాదుల ప్రాజెక్టు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం

**దేవాదుల ప్రాజెక్టుకు నిధుల కొరత ఉండదు - 22 రిజర్వాయర్లను పూర్తిస్థాయిలో నింపుతాం**

**దేవాదుల పంపింగ్ వ్యవస్థను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తాం - 38.16 టీఎంసీల సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగిస్తాం.**

**భూసేకరణను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం. - రైతులకు సాగునీరు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.**

**ఎల్‌నినో పరిస్థితులను ముందుగానే ఎదుర్కొనే కార్యాచరణ అమలు-గోదావరి జలాలతో రైతాంగానికి పూర్తి భరోసా కల్పిస్తాం.**

**ప్రాజెక్టు పనుల్లో ఉన్న అడ్డంకులను వెంటనే తొలగిస్తాం. - పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేశాం.**

**సాగునీరు, తాగునీటి అవసరాలే ప్రభుత్వ తొలి ప్రాధాన్యం. - దేవాదుల ఆయకట్టుకు పూర్తి స్థాయిలో సాగునీరు అందిస్తాం.**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖల మంత్రి బట్టి విక్రమార్క**







**ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం జులై13(మీడియా టుడే)**

దేవాదుల ప్రాజెక్టుకు నిధుల కొరత లేకుండా అన్ని పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, పంపింగ్ వ్యవస్థను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చి 38.16 టీఎంసీల నీటి సామర్థ్యాన్ని సంపూర్ణంగా వినియోగిస్తామని, 22 రిజర్వాయర్లను పూర్తిస్థాయిలో నింపి దేవాదుల ఆయకట్టుకు సాగునీరు అందించడంతో పాటు రైతులకు గోదావరి జలాలతో శాశ్వత భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. భూసేకరణను వేగవంతంగా పూర్తి చేసి, ప్రాజెక్టు పనుల్లో ఉన్న అడ్డంకులను వెంటనే తొలగించడంతో పాటు పెండింగ్ బిల్లులను ఇప్పటికే విడుదల చేశామని, సాగునీరు--తాగునీటి అవసరాలకే ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యం ఇస్తోందని, ఎల్‌నినో పరిస్థితులను ముందుగానే ఎదుర్కొనే కార్యాచరణను కూడా అమలు చేస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖల మంత్రి బట్టి విక్రమార్క తెలిపారు. సోమవారం ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం సమక్క సాగర్ ప్రాజెక్ట్ వద్దకు హెలికాప్టర్ లో చేరుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖల మంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గార్లకు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఐటిడిఏ పి.ఓ. లెనిన్ వస్సల్ టోప్పో, డి ఎఫ్ ఓ వికాస్ మినాలు పుష్ప గుచ్ఛాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి తుపాకులగూడెం సమ్మక్క సారలమ్మ బ్యారేజీ గోదావరి నది నీటి ప్రవాహాన్ని నీటి నిల్వ పరిస్థితులను పరిశీలించి, తుపాకులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని గుట్టల గంగారం జె చొక్కా రావు దేవాదుల ప్రాజెక్టు వాటర్ పాయింట్ ను, మోటార్ల పనితీరును, ఎత్తిపోతల సామర్థ్యం తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖల మంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో దేవాదుల ప్రాజెక్ట్ పెండింగ్ పనులు, భూ సేకరణ, ఎత్తిపోతల సామర్థ్యం, సాగు త్రాగునీరు, మోటార్ల పనితీరు పై పి పి టి ద్వారా ఇంజనీరింగ్ అధికారులు వివరించగా ఇట్టి అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలను ముందుగానే అంచనా వేసి, రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సాగునీరు, తాగునీటి అవసరాలను పూర్తి స్థాయిలో తీర్చేందుకు ప్రజా ప్రభుత్వం దూరదృష్టితో కార్యాచరణ చేపట్టిందని తెలిపారు .ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపుతున్న ఎల్‌నినో పరిస్థితుల వల్ల తెలంగాణ రాష్ట్రంలో వర్షపాతం తగ్గే అవకాశాలు ఉన్న సందర్భంగా ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్గం తో కలిసి పలు మార్లు విస్తృత స్థాయిలో సమీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎల్‌నినో ప్రభావం రాష్ట్రంపై ఎలా ఉండబోతోందో, దాని వల్ల వ్యవసాయం, తాగునీటి సరఫరా, జలవనరులపై కలిగే ప్రభావాన్ని ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై లోతుగా చర్చించి ముందస్తు కార్యాచరణ రూపొందించినట్లు వివరించారు. గోదావరి నదిలో ప్రవహిస్తున్న నీటిని గరిష్ఠ స్థాయిలో వినియోగించుకోవాలని, ఎక్కడెక్కడ నీటిని ఎత్తిపోసే అవకాశం ఉందో అక్కడ ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఇందుకోసం ఎంత వ్యయంతో కూడుకున్న , విద్యుత్ బిల్లులు ఎంత భారమైనా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా వెనుకాడబోమనే స్పష్టమైన నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకుందని పేర్కొన్నారు. గోదావరి జలాలను లిఫ్ట్ చేసి వ్యవసాయ భూములకు సాగునీరు అందించడం, చెరువులను నింపడం, భూగర్భ జలాలను పెంపొందించడం, గ్రామీణ ప్రాంతాలకు, పట్టణాలకు తాగునీటిని సమృద్ధిగా అందించడం లక్ష్యంగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. దేవాదుల ఎత్తిపోతల పథకం రాష్ట్రంలోని లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించే అత్యంత కీలక ప్రాజెక్టు అని, ఈ ప్రాజెక్టు సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించి రైతులకు నమ్మకమైన నీటి వనరును అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుచూపుతో తీసుకుంటున్న ఈ చర్యల వల్ల ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొంటూ, రైతాంగ ప్రయోజనాలను పరిరక్షించడం, తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడడం, సాగునీటి వనరులను బలోపేతం చేయడం సాధ్యమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేవాదుల ఎత్తిపోతల పథకం రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రాధాన్య ఇస్తుందని, ప్రాజెక్టును పూర్తి సామర్థ్యంతో వినియోగించి రైతులకు సాగునీరు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. దేవాదుల ప్రాజెక్టు పనుల పురోగతి, పంపింగ్ వ్యవస్థ, రిజర్వాయర్లలో నీటి నిల్వలు, భూసేకరణ, పెండింగ్ పనులు తదితర అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించి, అధికారులతో కలిసి ప్రాజెక్టు భవిష్యత్ కార్యాచరణపై స్పష్టమైన నిర్ణయాలు తీసుకున్నామని స్పష్టం చేశారు. దేవాదుల ప్రాజెక్టులో ఉన్న 10 పంపుల్లో 7 పంపులు పనిచేస్తున్నాయని, మరో ఒకటి రెండు రోజుల్లో అన్ని 10 పంపులను పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ములుగు, వరంగల్ చీఫ్ ఇంజనీర్లను ఆదేశించారు. ప్రాజెక్టు పరిధిలోని 22 రిజర్వాయర్లలో వివిధ దశల్లో నీటిని నింపుతున్నామని, ఒక్క రిజర్వాయర్ కూడా ఖాళీగా ఉండకుండా పూర్తి సామర్థ్యంతో నింపడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రాజెక్టు పనులకు సంబంధించి రూ.194 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు సమీక్షలో వివరించారని, ఆర్థిక శాఖ మంత్రి సహకారంతో ఆ రూ.194 కోట్ల నిధులను వెంటనే విడుదల చేస్తున్నట్లు సభాముఖంగా ప్రకటించారు. ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణను కూడా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని తెలిపారు. అవసరమైన నిధులు ఎంతైనా ప్రభుత్వం సమకూరుస్తుందని, భూసేకరణ కారణంగా ప్రాజెక్టు పనులు ఎక్కడా ఆగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. దేవాదుల ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 38.16 టీఎంసీలు అని పేర్కొంటూ, ఆ సామర్థ్యానికి అనుగుణంగా నీటిని ఎత్తిపోసి ప్రాజెక్టు రూపకల్పనలో ఉన్న మొత్తం ఆయకట్టుకు సాగునీరు అందించే దిశగా పనులను వేగవంతం చేస్తామని స్పష్టం చేశారు. కొత్త ఆయకట్టు, స్థిరీకరణ ఆయకట్టు రెండింటికీ నీరు అందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. ప్రాజెక్టు అమలులో ఎక్కడైనా సాంకేతిక లేదా పరిపాలనాపరమైన అడ్డంకులు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని చీఫ్ ఇంజనీర్లకు సూచించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం గోదావరి జలాలను అత్యధికంగా వినియోగించి తెలంగాణ చరిత్రలోనే అత్యధిక వ్యవసాయ విస్తీర్ణంలో పంటలు సాగు చేశామని తెలిపారు. రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక వరి దిగుబడులు ప్రజా ప్రభుత్వ హయాంలోనే నమోదయ్యాయని చెప్పారు. యాసంగి సీజన్‌లోనే 84 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి సేకరించి, వరి కొనుగోళ్ల రూపంలో సుమారు రూ.84 వేల కోట్లకు పైగా చెల్లింపులు చేశామని, యాసంగి పంటకే రూ.19 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం దేవాదుల ఎత్తిపోతల పథకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేయాలనే దృఢ సంకల్పంతో పనిచేస్తోందని స్పష్టం చేశారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా సుమారు 6.14 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందని, ఇందులో దాదాపు 92 శాతం ఆయకట్టు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉండగా, మిగిలిన భాగం నల్లగొండ జిల్లాలో విస్తరించి ఉందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రాజెక్టును సందర్శించి, ఏడాది వ్యవధిలో పూర్తిచేయాలని స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించారని తెలిపారు. ఆ లక్ష్య సాధన కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ, దేవాదుల ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్య ప్రాజెక్టుగా తీసుకుని వేగంగా పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నందుకు ప్రజా ప్రభుత్వానికి ఉమ్మడి వరంగల్ జిల్లా రైతాంగం తరపున కృతజ్ఞతలు తెలిపారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా 6 లక్షల పైచిలుకు ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందని, ఫేజ్-1, ఫేజ్-2, ఫేజ్-3లలోని 10 మోటార్ల ద్వారా రోజుకు సుమారు 0.25 టీఎంసీల నీటిని ఎత్తిపోసే సామర్థ్యం ఉందన్నారు. దేవాదుల ప్రాజెక్టు సమర్థవంతంగా పనిచేయాలంటే నీటిపారుదల శాఖ, విద్యుత్ శాఖ, పంపుల నిర్వహణ బాధ్యతలు నిర్వహిస్తున్న సంస్థ మధ్య సమన్వయం అత్యంత కీలకమని, ఈ మూడు వ్యవస్థలు సమిష్టిగా పనిచేస్తేనే పంపింగ్ వ్యవస్థ నిరంతరాయంగా కొనసాగి రైతులకు సకాలంలో సాగునీరు అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఇంజనీరింగ్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.







# కొప్పునూర్ గ్రామంలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

**తహశీల్దార్ శ్రీనివాస్. సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగా బీచుపల్లి యాదవ్**

**మీడియా టుడే న్యూస్ జూలై 13 చిన్నంబావి**



జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా చిన్నంబావి పరిధిలోని కొప్పునూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఏఎన్ఎం జయమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తహసీల్దార్ శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ వడ్డెమాన్ బిచ్చన్న, మాజీ సర్పంచ్ జంగ బిచుపల్లి యాదవ్ పాల్గొని విద్యార్థులకు మాత్రలను అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ, 1 సంవత్సరం నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలు ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం వల్ల నులిపురుగుల సమస్య నుంచి రక్షణ పొందడంతో పాటు పోషకాహార లోపం, రక్తహీనత వంటి సమస్యలను తగ్గించడంలో ఉపయోగపడుతుందని, పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు దోహదపడుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రతి సంవత్సరం జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, జూలై 13న తెలంగాణ వ్యాప్తంగా మాత్రల పంపిణీ విజయవంతంగా నిర్వహించామని చెప్పారు. ఏదైనా కారణంతో మాత్రలు తీసుకోలేని పిల్లల కోసం జూలై 20న 'మాప్-అప్ డే' నిర్వహించనున్నట్లు తెలిపారు. వైద్య శాఖ సూచనల ప్రకారం, 1 నుంచి 2 సంవత్సరాల పిల్లలకు అర మాత్రను పొడి చేసి నీటిలో కలిపి ఇవ్వాలని, 2 నుంచి 3 సంవత్సరాల పిల్లలకు ఒక పూర్తి మాత్రను పొడి చేసి ఇవ్వాలని, 3 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల వారికి ఒక పూర్తి మాత్రను నమిలి మింగిన తర్వాత నీరు తాగాలని సూచించారు. మాత్రలను ఖాళీ కడుపుతో కాకుండా భోజనం చేసిన అనంతరం మాత్రమే తీసుకోవాలని వైద్య అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొడవటూర్ సిద్ధేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

## ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**మీడియా టుడే, జూలై13/ఆలేరు ఆర్సీ:** బచ్చన్నపేట మండలంలోని కొడవటూర్ శ్రీ సిద్ధేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం నిర్వహించిన గిరి ప్రదక్షిణ మహోత్సవం భక్తుల కోలాహలం మధ్య అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య ఆలయానికి చేరుకుని శ్రీ సిద్ధేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకుల ఆశీర్వాదాలు స్వీకరించి, భక్తులతో కలిసి గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు భక్తిశ్రద్ధలతో "హర హర మహాదేవ" నినాదాలు చేస్తూ గిరి ప్రదక్షిణను నిర్వహించగా ఆలయ పరిసరాలు శివ నామస్మరణతో మార్మోగాయి. అనంతరం ఏర్పాటు చేసిన సభలో బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, కొడవటూర్ శ్రీ సిద్ధేశ్వర స్వామి ఆలయం ఎంతో ప్రాచీనమైనదని,ఈ ఆలయానికి విశేష ఆధ్యాత్మిక,చారిత్రక ప్రాధాన్యం ఉందని అన్నారు. భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఈ దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన అభివృద్ధి పనులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వ పరంగా చేయూత అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ఆలయాల అభివృద్ధితో పాటు భక్తులకు సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను,సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అర్చకులు, వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన శివభక్తులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అర్హుల గుర్తింపునకు పూరిగుడిసెల పరిశీలన

**మీడియా టుడే న్యూస్**
**చిన్నంబావి జూలై 13**



చిన్నంబావి: ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన పేద కుటుంబాలను గుర్తించే ప్రక్రియలో భాగంగా చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామంలో మండల తహసీల్దార్ శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ వడ్డెమాను బిచ్చన్న పూరిగుడిసెలను పరిశీలించారు. దరఖాస్తుదారుల నివాస పరిస్థితులు, ఆర్థిక స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను నమోదు చేశారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సిఫారసు చేస్తూ నివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపినట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం నిజమైన అర్హులను గుర్తించి పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ పరిశీలనలో సంబంధిత అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజా చొరవతోనే ప్రగతి పరుగులు

### రూ.25 లక్షల సొంత నిధులతో బీటీ రోడ్డు - కౌన్సిలర్ గోపాల్‌రెడ్డిపై ఎమ్మెల్యే ప్రశంసల జల్లు

### పామెనలో బీటీ రోడ్డు ప్రారంభం.. సీసీ రోడ్డుకు శంకుస్థాపన.. ఇందిరమ్మ ఇంటి ప్రారంభం

**చేవెళ్ల జూలై 13 (మీడియా టుడే)**

ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులకు ప్రజాప్రతినిధుల సేవాభావం, ప్రజా చొరవ తోడైతే అభివృద్ధి మరింత వేగంగా ముందుకు సాగుతుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. పామెన వార్డు కౌన్సిలర్ గోపాల్‌రెడ్డి రూ.25 లక్షల సొంత నిధులతో బీటీ రోడ్డు నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని కొనియాడారు.చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన వార్డులో సోమవారం నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కౌన్సిలర్ గోపాల్ రెడ్డి సొంత నిధులతో నిర్మించిన రూ.25 లక్షల బీటీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ సాధారణ నిధులతో రూ.5 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కొత్తగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను పూర్తిస్థాయిలో వినియోగిస్తున్నామని చెప్పారు. ప్రజాప్రతినిధులు కూడా తమ వంతు సహకారం అందిస్తే అభివృద్ధి మరింత వేగవంతమవుతుందన్నారు. గోపాల్ రెడ్డి సొంత నిధులతో రోడ్డు నిర్మించడం ప్రజల పట్ల ఆయన అంకిత భావానికి నిదర్శనమని ప్రశంసించారు. అంతర్గత రహదారులు, తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, మహిళల సాధికారత కోసం ఇందిరా మహిళా భవనాలను అందుబాటులోకి



తీసుకొచ్చామని తెలిపారు. చేవెళ్ల మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి కొనసాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లాలో 1--19 సంవత్సరాల వయసు కలిగిన ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్ర తీసుకుని, జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి -- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూలై 13**



వనపర్తి జిల్లా నాగవరం శివారులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల పెద్దమందడి)లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు స్వయంగా ఆల్బెండాజోల్ మాత్రలను పంపిణీ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులందరికీ నేడు ఆల్బెండాజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఈ మాత్రను నమిలి నీటితో మింగాలని సూచించారు. పిల్లలు చేతులు శుభ్రంగా కడుక్కోకుండా ఆహారం తీసుకోవడం వల్ల నులిపురుగులు కడుపులోకి చేరి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయని, ఆల్బెండాజోల్ మాత్ర తీసుకోవడం ద్వారా అవి నశిస్తాయని చెప్పారు. ముఖ్యంగా యుక్తవయస్సులో ఉన్న బాలికలకు రక్తహీనత వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని, అందువల్ల ఈ మాత్రను తప్పనిసరిగా తీసుకోవడంతో పాటు ఆకుకూరలు, ప్రోటీన్లు అధికంగా ఉండే పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ఏ విద్యార్థి కూడా ఆల్బెండాజోల్ మాత్ర తీసుకోవడం మిస్ కాకూడదని, పాఠశాల ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థికి మాత్ర అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. నేడు హాజరు కాని విద్యార్థులకు ఈ నెల 20న నిర్వహించే మాప్-అప్ డేలో ఆల్బెండాజోల్ మాత్రలు అందజేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి సంక్షేమ విద్యాసంస్థల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని, విద్యార్థులు కష్టపడి చదివి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో కృత్రిమ మేధస్సు (ఏఐ) తరగతులను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. పరిమళ, పాఠశాల ప్రిన్సిపాల్, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మూడు రోజులుగా చీకట్లో తంగడపల్లి

### రెండేళ్లుగా లైన్‌మెన్ లేక విద్యుత్ సమస్యలు - అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం



**చేవెళ్ల జూలై 13 (మీడియా టుడే)**

మూడు రోజులుగా విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో తంగడపల్లి గ్రామం అంధకారంలో మగ్గుతోంది. తాగునీటి సరఫరా సైతం నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెండేళ్లుగా గ్రామానికి శాశ్వత లైన్‌మెన్‌ను నియమించకపోవడమే ఈ దుస్థితికి కారణమని గ్రామస్తులు విద్యుత్ శాఖ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో విద్యుత్ సమస్య రోజురోజుకూ జఠిలంగా మారుతోంది. గత మూడు రోజులుగా పూర్తిగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో చిన్నారులు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో నీటి కోసం మహిళలు అవస్థలు పడుతున్నారు. గ్రామానికి గత రెండేళ్లుగా శాశ్వత లైన్‌మెన్ లేకపోవడంతో చిన్నపాటి లోపాలు వచ్చినా వెంటనే మరమ్మతులు చేసే పరిస్థితి లేదని గ్రామస్తులు చెబుతున్నారు. పక్క గ్రామాల లైన్‌మెన్లపై ఆధారపడాల్సి వస్తోందని, వారు కూడా సకాలంలో స్పందించడం లేదని ఆరోపిస్తున్నారు. ఈ సమస్యపై పలుమార్లు ఉన్నతాధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రామానికి శాశ్వత లైన్‌మెన్‌ను నియమించి, విద్యుత్ సరఫరాను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని వినతి

**రాయికల్-మీడియా టుడే-జూలై 13:**



రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని జగిత్యాల జిల్లా మాదిగ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు జిల్లా అధ్యక్షులు బొల్లె చిన్నయ్య వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏళ్ల తరబడి తక్కువ వేతనాలతో కుటుంబాలను పోషిస్తున్న సఫాయి కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా నియమించాలని కోరినట్లు...ఈ అంశంపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు చిన్నయ్య తెలిపారు.

# కరీంనగర్ టుటౌన్ సిఐని , తిమ్మాపూర్ సిఐని అభినందిస్తూ

# రివార్డుల తో సత్కరించిన కరీంనగర్ పోలీస్ కమిషనర్





**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , జూలై 13 :**

కరీంనగర్ లోని పీఎంజే జ్యువెలరీ దొంగతనం కేసులో చాకచక్యంగా వ్యవహరించి దొంగలను పట్టుకున్నందుకు కరీంనగర్ టూ టౌన్ సిఐ సృజన్ రెడ్డి ని మరియు తిమ్మాపూర్ పోలీస్ స్టేషన్ సి ఐ బొల్లం రమేష్ ను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం చేతుల మీదుగా సోమవారం రోజున కరీంనగర్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ డిపార్ట్మెంట్ ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమం లో అప్రిసియేషన్ సర్టిఫికెట్, రివార్డు ఇచ్చి సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వారిని పోలీసు అధికారులు, ప్రజలు ప్రశంసించారు. ఆలిండియా వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ కేకేఆర్ పుట్టినరోజు సందర్భంగా ఆయనపై ప్రజామిత్ర ఎడిటర్ అండ్ సీనియర్ జర్నలిస్ట్ విశ్వశ్వర్ రావు రాసిన పాట డివిడి ఆవిష్కరిస్తున్న డాక్టర్ కేకేఆర్మీడియా టుడే తెలుగు జాతీయ దినపత్రిక మరియు ఇంగ్లీష్ డైలీ న్యూస్ పత్రిక,మీడియా టుడే టీవీ, చీ24 న్యూస్ సంస్థల చైర్మన్ మరియు మేనజింగ్ డైరెక్టర్, ఆాజీూా అల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ కే. కోటేశ్వరరావు (ఎనెతీ)గారి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేసి తాను స్వయంగా రాసిన పాట ను డీవిడీ లో అనువదించి ఎనెతీ గారి చేతుల మీదుగా ఆవిషరించడం జరిగింది.ఈ సందర్భంగా విశ్వశ్వర్ రావు తాను రాసిన పాట గురించి అక్షర రూపంలో తెలియచేశారు.(పల్లవి:)ఎవరు ఆ యోధుడు... ఎవరు ఆ వీరుడు...చీకటి జీవోలపై యుద్ధం చేసిన ధీ...

# ధ్వజ స్తంభానికి పంచలోహ తాపడం



**రాయికల్-మీడియా టుడే-జూలై 13:**

రాయికల్ మండలం ఇటిక్యాల శివాలయంలోని ధ్వజ స్తంభానికి గ్రామానికి చెందిన అంతడుపుల పెద్ద భూమయ్య దేవగంగు, మహేశ్ మమత దంపతులు 1,62,000 విలువ గల పంచలోహ తపడ తొడుగు తాపడం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధ్వజ స్తంభానికి తాపడం చేయించడం ఆనందంతో పాటు సంతృప్తి ఇచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు భక్తులు తదితరులున్నారు.

# పుట్టినరోజు సందర్భంగా తనపై ప్రజామిత్ర ఎడిటర్ విశ్వశ్వర్ రావు

# రాసిన పాట డివిడి ఆవిష్కరిస్తున్న డాక్టర్ కేకేఆర్



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జులై 13:**

మీడియా టుడే తెలుగు జాతీయ దినపత్రిక మరియు ఇంగ్లీష్ డైలీ న్యూస్ పత్రిక,మీడియా టుడే టీవీ, చీ24 న్యూస్ సంస్థల చైర్మన్ మరియు మేనజింగ్ డైరెక్టర్, ఆాజీూా అల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ కే. కోటేశ్వరరావు (ఎనెతీ)గారి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేసి తాను స్వయంగా రాసిన పాట ను డీవిడీ లో అనువదించి ఎనెతీ గారి చేతుల మీదుగా ఆవిషరించడం జరిగింది.ఈ సందర్బంగా విశ్వశ్వర్ రావు తాను రాసిన పాట గురించి అక్షర రూపంలో తెలియచేశారు.(ఎ`ల్లవి:)ఎవరు ఆ యోధుడు... ఎవరు ఆ వీరుడు...చీకటి జీవోలపై యుద్ధం చేసిన ధీరుడు...జర్నలిస్టు గుండెల్లో జ్యోతి వెలిగించిన నాయకుడు...ఒక పేరు... ఒక నినాదం...డాక్టర్ కేకేయార్... డాక్టర్ కేకేయార్...!(చరణం-1)ఏపీలో చీకటి జీవో రద్దు కోసం పోరాడిన సింహమే...తెలంగాణ గర్జనగా నిలిచి ధ్వజమెత్తిన వీరుడే...జంతర్ మంతర్ వీధుల్లో సమరభేరి మోగించినా... పత్రికా స్వేచ్ఛ కోసం ఢిల్లీని కదిలించినా...న్యాయం కోసం అడుగేస్తే వెనుకడుగు తెలియదయ్యా...అన్యాయం కనిపిస్తే నిప్పులై రగిలేదయ్యా... ర్నలిస్టు హక్కుల కోసం జాతీయ గళమయ్యా...డాక్టర్ కేకేయార్... మా ఉద్యమ... పతాకమయ్యా... (పల్లవి)ఎవరు ఆ యోధు... ఎవరు ఆ వీరుడు...చీకటి జీవోలపై యుద్ధం చేసిన ధీరుడు... జర్నలిస్టు గుండెల్లో జ్యోతి వెలిగించిన నాయకుడు.. .డాక్టర్ కేకేయార్... డాక్టర్ కేకేయార్. ..!(చరణం -- 2)కరోనా కాలమొచ్చినప్పుడు కన్నీళ్లు తుడిచినవాడు.. .నిర్లక్ష్య ప్రభుత్వాలను ప్రజాక్షేత్రంలో నిలిపినవాడు...మనోజ్ మరణం వెనుక నిజం ప్రపంచానికి చెప్పినవాడు. ..జర్నలిస్టు బాధలన్నీ దేశానికి వినిపించి నవాడు...పీటీఐ కార్మికులకు న్యాయం సాధించిన పోరాటం... వందల కుటుంబాలకు మళ్లీ వెలిగించిన దీపం...అలుపెరుగని పట్టుదలతో విజయగాథ రాసినవాడు. .కేకేయార్ అంటే ఉద్యమమే అని చాటినవాడు...(చరణం -3)ఎద విద్యార్థుల కలలకు విద్యాదీపం వెలిగించి...హరితహారం స్వచ్ఛభారత్ సేవా మార్గం చూపించి...స్త్రీజ్యోతి ఫౌండేషన్‌తో సమాజానికి తోడై...సేవలోనే సంతోషమని జీవితాన్ని అంకితమై...అవినీతి గుట్టురట్టు చేస్తూ కలాన్ని ఖడ్గం చేశాడు...ప్రజల పక్షాన నిలబడి నిజం జెండా ఎగరేశాడు...(బ్రిడ్జ్)వృత్తులు ఎన్నో ఉండొచ్చు.. అందరూ జర్నలిస్టులు కాలేరు...జర్నలిస్టులు ఎందరో ఉండొచ్చు... అందరూ ఉద్యమనేతలు కాలేరు...ద్యమనేతలు ఎందరో ఉండొచ్చు...అందరూ కేకేయార్ కాలేరు...అందరూ కేకేయార్ కాలేరు...(ఫైనల్ పల్లవి)జర్నలిస్టుల గుండె చప్పుడు...ప్రజల హక్కుల యుద్ధనాదం...నిజం కోసం నిరంతర పోరాటం...అదే మా కేకేయార్ మార్గం...జై జై కేకేయార్...జర్నలిస్టుల సింహగర్జన...

# ఆల్బండాజోల్ మాత్రలు పంపిణీ



**రాయికల్-మీడియా టుడే-జూలై 13:**

రాయికల్ మండలంలోని పాఠశాలల్లో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు సోమవారం ఆల్బండాజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఒడ్డెలింగాపూర్ ప్రాథమిక పాఠశాల, ఉప్పుమడుగు కేజీబీవీలో వైద్యాధికారి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో సర్పంచ్ నాగుల మానస సాయిరాజ్, మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు విద్యార్థులకు మాత్రలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేతులను శుభ్రంగా కడుగు కోవడం వలన ఎనబై శాతం అంటువ్యాధులు రాకుండా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రేవతి, ఎచ్ఈఓ సత్యనారాయణ, సూపర్వైజర్ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది రాహుల్, భూమయ్య, సంగీత, దేవాలక్ష్మి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాటమయ్య కిట్టు గౌడన్నకు రక్షణ కవచం



**రాయికల్-మీడియా టుడే-జూలై 13:**
కాటమయ్య కిట్టు గౌడన్నకు రక్షణ కవచం అని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలం ఒడ్డెలింగాపూర్ గ్రామంలో ఒడ్డెలింగాపూర్, చింతలూరు, తాట్లవాయి గ్రామాల కల్లుగీత కార్మికులకు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 100శాతం సబ్సిడీతో 160 కాటమయ్య రక్షణ కిట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గీతా కార్మికుల వృత్తి కత్తిమీద సాము లాంటిదని, కాటమయ్య కిట్లు గౌడన్నల పాలిట రక్షణ కవచమని, కుల వృత్తులు కుల సంఘాల అభివృద్ధికి నిధులు మంజూరు చేశామని అన్నారు. కాటమయ్య కిట్లు అందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మానస సాయికుమార్, ఆకుల మల్లేశం, బనావత్ రమేష్, జ్యోతి సంతోష్, బీసీ వెల్ఫేర్ అధికారి జయరాజ్, ఎంపిడిఓ చిరంజీవి, ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ రావు, నాయకులు ఏనుగు మల్లారెడ్డి, సంధ్యారాణి, కోల శ్రీనివాస్, ముఖీద్, సురేందర్ నాయక్, దుమల రాజ్ కుమార్, ప్రసాద్, మహేందర్, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంకా ఓటర్లకు అందని సర్ పత్రాలు

**క్షేత్ర స్థాయిలో సిబ్బంది ఆలసత్వం -గడువు లోపు లక్ష్యం సాధ్యమేనా**



**రాయికల్-మీడియా టుడే-జూలై 13:**
రాయికల్ పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా దాదాపు 60మంది బిఎల్వోలకు సర్ సర్వే పూర్తి చేయుటకు విధులు అప్పగించరు. అయితే ఇప్పటికి ఇంకా చాలా మంది ఓటర్లకు సర్ పత్రాలు అందలేదు. అధికారులు అర్భాటం చేస్తున్న...క్షేత్ర స్థాయిలో సర్ పనులు అనుకున్నంతా వేగంగా సాగటం లేదు. మండలంలో తాట్లవాయి, శ్రీరాంనగర్ రెండు చోట్ల మాత్రమే వంద శాతం సర్వే పూర్తి అయింది. సర్ పత్రాలు అందని ఓటర్లు భవిష్యత్ లో తమ ఓటు ఉంటుందో...లేదో అని ఆందోళన చెందుతున్నారు. కొన్ని చోట్ల బిఎల్వోలు మారడం... మరి కొన్ని చోట్ల అందుబాటులో లేకపోవడంతో ఓటర్లకు సమాచారం ఇచ్చే వారు కరువైనారు. ఇప్పటికి ఇంకా కొంత మంది ఓటర్లకు సర్ పత్రాలు అందకపోవడంతో ఈనెల 24 లోపు సర్ సర్వే పూర్తి అవుతుందా లేదా అనే సందేహంలో ఓటర్లు ఉన్నారు.

# ప్రజావాణి అర్జీలను అత్యంత ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూలై 13:**
ప్రజావాణి అర్జీలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ప్రజల సమస్యల పరిష్కారం కొరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి?అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 71దరఖాస్తులను స్వీకరించారు.?ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్వయంగా అర్జీదారులను చెప్పండి... మీ సమస్య ఏంటి? అంటూ అడిగితెలుసుకున్నారు. అనంతరం బాధితుల నుండి దరఖాస్తులను స్వీకరించి, సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు.అనంతరం అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును అధికారులు అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించాలని ఆదేశింశారు. ప్రజలు తమ సమస్యలుపరిష్కారమవుతాయనే నమ్మకంతో కలెక్టరేట్‌కు వస్తున్నారని, అధికారులందరూ వారి వారి దరఖాస్తులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని స్పష్టంచేశారు. నిబంధనల ప్రకారం అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపాలన్నారు.?ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్ఓ వసంత కుమారి, ఆర్డిఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టేకుమట్ల మండలంలో రూ.2.50 కోట్లతో సీసీ రోడ్ల ప్రారంభం శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు

**భూపాలపల్లి /టేకుమట్ల వీడియో టుడే జూలై 13**



టేకుమట్ల మండలంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద సుమారు రూ.2.50 కోట్లతో గర్మిళ్లపల్లి, పంగిడిపల్లి, వెంకట్రావుపల్లి, దుబ్యాల, టేకుమట్ల గ్రామాల్లో నిర్మించిన పలు సీసీ రోడ్లను భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే తెలంగాణ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, పశుపోషణ, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మహిళా సంఘాల బలోపేతం, మౌలిక వసతుల కల్పనకు ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి పథకం సహా అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు.అనంతరం టేకుమట్ల మండలానికి చెందిన 26 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అర్హులైన పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహానికి ప్రభుత్వం ?1,00,116 ఆర్థిక సహాయం అందిస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో పంచాయతీరాజ్ శాఖ అధికారులు, తహసీల్దార్, ఎంపీడీవో, స్థానిక సర్పంచులు, ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కార్లు, రీల్లు కాదు.. జిల్లా ప్రజల కరువు తీర్చండి

**బిజెపి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్**

**మీడియా టుడే, జూలై13/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లాకు ఆదివారం రోజు వచ్చిన మంత్రి వందల కోట్లతో పనులు చేస్తున్నమని సోషల్ మీడియా, పేపర్ ప్రకటనలలో ప్రచారం చేసుకుంటున్నారు..కానీ వాస్తవానికి జిల్లా పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉంది. గంధమల్ల, పిలాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి కాల్వలు ఎక్కడివి అక్కడే అన్న చందంగా ఉన్నవి. కాల్వలు పూర్తికాక, రైతులు కరువుతో గోసపడుతున్నారు. బీటీ రోడ్లు గుంతల మయమై వర్షాకాలం ప్రజలకు మరింత ఇబ్బంది కరంగా మారుతున్నాయి. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించక విద్యార్థులు హరికోశపడుతున్నారు. ఉద్యోగుల కోసం ఇంటర్వ్యూలకు వెళితే ఒరిజినల్ సర్టిఫికెట్స్ అడుగుతున్నారు. ఫీజు బకాయిలు చెల్లిస్తేనే ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇస్తామంటున్న కాలేజీల యజమాన్యం. మధ్యాహ్న భోజన (మహిళా సంఘాల) కార్మికులకు వేతనాలు ఇవ్వట్లేదు.కనీసం వారిని పట్టించుకునే నాధుడు లేదు.
కోమటిరెడ్డి, బీర్ల ఒకరికొకరు మంత్రి, ముఖ్యమంత్రి అంటూ సెల్ఫ్ డబ్బాలు కొట్టుకోవడం కాదు.మీ ఉద్యోగాల ప్రమోషన్ల గోల ఆపండి.రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను నట్టేట ముంచారు. ప్రైవేట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేస్తామని హామీ ఇచ్చి తుంగలో తొక్కారు. నిరుద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించండి.ఆశ వర్కర్లను పర్మినెంట్ చేస్తామని చెప్పి మోసం చేశారు. మహిళకు 2500 ఇస్తామని నయవంచన చేశారు.రిటైర్ అయిన ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్లు ఇవ్వలేని దౌర్భాగ్య స్థితిలో ఈ ప్రభుత్వం ఉన్నది. ప్రభుత్వ పెద్దలు ఎందుకు పట్టించుకోవడం లేదు.వెంటనే ఎన్నికల హామీలన్నిటిని నెరవేర్చాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది అని యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ అన్నారు.

# పెద్దదగడ గ్రామవాసి కనిపించట్లేదు

**చిన్నంబావి, మీడియా టుడే న్యూస్ జూలై 13**



చిన్నంబావి మండలం పెద్ద దగడ గ్రామానికి చెందిన పోతుగంటి కురుమయ్య (70) గత నాలుగు రోజులుగా కనిపించడం లేదు. ఈ నెల 8వ తేదీ ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆయన తిరిగి రాలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. బంధువులు, సమీప గ్రామాల్లో గాలించినప్పటికీ ఆచూకీ లభించలేదన్నారు. కురుమయ్య ఎక్కడైనా కనిపించినా లేదా ఆయన గురించి సమాచారం తెలిసినా 7670839557 లేదా 9177339490 నంబర్లకు తెలియజేయాలని కుటుంబ సభ్యులు కోరారు.

# వైటీడి బోర్డు సభ్యులు ఈశ్వరమ్మ పై అనుచిత వ్యాఖ్యలపై యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన నాయకులు

**మీడియా టుడే, జూలై13/ఆలేరు ఆర్సీ:**




యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ పై యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి ఒక బీసీ మహిళని చూడకుండా తల్లి లాంటి మహిళాపై అనుచిత అసభ్య పదజాలాలతో వ్యాఖ్యలు చేశారని వెనకబడిన కులాల వారు పెద్ద పదవులు నిర్వహిస్తే ఓర్వలేని తనంతో ఇంత దారుణమైన వాక్యాలు చేయడం దారుణమని ఈ సంఘటనపై న్యాయపరమైన విచారణ జరిపించాలని డిమాండ్ చేసిన నాయకులు.యాదగిరిగుట్ట పట్టణంలో భీమగాని నర్సింహ గౌడ్ ఆధ్వర్యంలో జక్కిడి శివ చరణ్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పట్టణ పోలీస్ స్టేషన్లో నాయకులు భీమగాని నరసింహ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జక్కుల చంద్రయ్య యాదవ్,గుణగంటి బాబురావు గౌడ్,శ్రీశైల,భీమగాని వెంకటేష్, మాటూరి సురేష్,అరె సుధాకర్, నవీన్,ఐలయ్య,ఇతరులు కలిసి ఫిర్యాదు చేసి చట్ట ప్రకారం వారిని అరెస్టు చేయాలనీ డిమాండ్ చేశారు.

# విద్యార్థి ని విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

**ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యం**

**మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు గ్రామ సర్పంచ్ తుమ్మల కనకయ్య**

**మార్కూక్ జూలై 13 మీడియా టుడే**



తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం.సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం శివార్ వెంకటాపూర్ ఎంపీ యుపిఎస్ పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆల్బెండజోల్ (ఆల్బండాజోలు) మాత్రల పంపిణీ కార్యక్రమంఆశా వర్కర్ నవనితా ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులు మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు గ్రామ సర్పంచ్ తుమ్మల కనకయ్య పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు నులి పురుగుల మాత్రలు వేశారు .. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణ విద్యార్థుల్లో రక్తహీనతను నివారించడం శారీరక మానసిక ఎదుగుదలను పెంపొందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని నేటి బాలలే రేపటి పౌరులని, వారు ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువులో రాణించగలరని పేర్కొన్నారు.పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించడానికి, చురుకుదనాన్ని పెంచడానికి ఈ ఆల్బెండజోల్ మాత్రలు ఎంతో దోహదపడతాయని వివరించారు. అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూచిరెడ్డి తుమ్మ కుమార్ ముత్తయ్య ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ఒక్క ఓటరుకు కూడా అన్యాయం జరగవద్దు

**జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే జూలై 13:**



పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎస్ఐఆర్ బి ఎల్ ఓ లు నియోజకవర్గం ఇన్చార్జ్ ధరావత్ సురేష్ నాయక్ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో అర్హులైన ఒక్క ఓటర్ కు కూడా అన్యాయం జరగకుండా బిఎల్ ఓ లు బాధ్యత వహించాలని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎస్ఐఆర్ ప్రోగ్రాం బిఎల్ఓ ఇంచార్జ్ ధరావత్ సురేష్ నాయక్ కోరారు. సోమవారం రోజు కొడకండ్ల మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడుతూ కొడకండ్ల మండలంలో ఇప్పటికే 70 శాతం పూర్తవడం అభినందనీయమని అన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా నూరు శాతం కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆయన కోరారు. గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పోలింగ్ బూతుల ఇన్చార్జిలు కార్యక్రమంలో మరింత భాగస్వామ్యులై ప్రత్యేక ఓటర్ జాబితా కార్యక్రమాన్ని మండలంలో విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. బిఎల్ఓ లకు సహకరిస్తూ ఓటర్లకు సహకారం అందించాలని, ముఖ్యంగా జీవనోపాధి నిమిత్తం వలస వెళ్లిన వారి ఓట్లు కూడా తొలగిపోకుండా బాధ్యత వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ తో పాటు జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.

# హామీలు నెరవేర్చలేకనే మంత్రుల పర్యటన రద్దు - బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి

**పినపాక జూలై 13(మీడియా టుడే ):**



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, అందుకే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన రద్దు చేసుకున్నారని బీఆర్ఎస్ పినపాక మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి ఆరోపించారు.సోమవారం పినపాక మండలం ఏడూళ్లబయ్యారం క్రాస్‌రోడ్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన సీతారామ ప్రాజెక్టు పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 31 నెలలు గడిచినా ముందుకు తీసుకెళ్లలేదన్నారు.పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పిలుపు మేరకు సీతారామ ప్రాజెక్టు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని, ఎన్నికల హామీలను అమలు చేయాలని వినతిపత్రం అందజేయాలని నిర్ణయించగా, బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు.రైతులకు యాప్ విధానాన్ని రద్దు చేసి నేరుగా ఎరువులు అందించాలని, సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసి సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావును హౌస్ అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ గుమ్మడి గాంధీ, సీనియర్ నాయకులు దాట్ల వాసుబాబు, సహకార సంఘ చైర్మన్ రవివర్మ, పోలిశెట్టి సత్తిబాబు, కొండేరు రాము, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, కాయం శేఖర్, రాయల బాబు తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల్లో ఫైర్ సేఫ్టీ నిబంధనలు అమలు చేయాలని అగ్నిమాపక అధికారికి తెలంగాణ విద్యార్థి పరిషత్ (టీజీవిపి) వినతి

**మీడియా టుడే నిజామాబాద్ జిల్లా (జూలై 13):**



బోధన్ డివిజన్‌లోని ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల్లో విద్యార్థుల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని తక్షణమే సమగ్ర ఫైర్ సేఫ్టీ తనిఖీలు నిర్వహించాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ (టీజీవీపి) డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బృందం స్థానిక అగ్నిమాపక అధికారి కి కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా. (టీజీవీపి) డివిజన్ అధ్యక్షులు మీసాలే నాగేష్ మాట్లాడుతూ, డివిజన్ పరిధిలోని అనేక ప్రైవేట్ విద్యాసంస్థల్లో అగ్నిప్రమాదాల నివారణకు అవసరమైన కనీస ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు పాటించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వందలాది మంది విద్యార్థులు చదువుకునే భవనాల్లో భద్రతా ఏర్పాట్లు లేకపోవడం వారి ప్రాణాలతో చెలగాటమేనని మండిపడ్డారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో తెలంగాణ విద్యార్థి పరిషత్ ప్రధాన డిమాండ్లు తెలియజేశారు డివిజన్ పరిధిలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో అగ్నిమాపక శాఖ ప్రత్యేక తనిఖీలు చేపట్టాలి. ప్రతి విద్యాసంస్థకు చెల్లుబాటు అయ్యే ఫైర్ సేఫ్టీ సర్టిఫికేట్ ఉందో లేదో పరిశీలించాలి. ఫైర్ ఎక్స్టింగ్విషర్లు, ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లు, ఫైర్ అలారం వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తున్నాయో తనిఖీ చేయాలి. నిబంధనలు ఉల్లంఘించి విద్యార్థుల ప్రాణాలతో ఆడుకునే యాజమాన్యాలపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. విద్యార్థులు, సిబ్బందికి అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. విద్యార్థుల అమూల్యమైన ప్రాణాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే స్పందించాలని నాగేష్ కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి పరిషత్ డివిజన్ కార్యదర్శి నిఖిల్, పట్టణ కార్యదర్శి వీరేశ్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతిక సారధి కళాకారుడు మైసా శంకరయ్య ఎర్రన్న బదిలీచేస్తూఉత్తర్వులు జారి

**రాష్ట్ర సంస్కృతిక శాఖ సభ్య కార్యదర్శి ఏనుగు నరసింహా రెడ్డి**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూలై 13:**



తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారునిగా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే లక్ష్యంతో క్షేత్ర స్థాయిలో కళాజాత కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించిన మైసా శంకరయ్య (ఎర్రన్న)ను బదిలీ చేస్తూ రాష్ట్ర సాంస్కృతిక శాఖ సభ్య కార్యదర్శి ఏనుగు నరసింహ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.ఈ ఉత్తర్వుల మేరకు విధుల నుండి విడుదల అవుతున్న సందర్భంగా సోమవారం డిపిఆర్వో కార్యాలయంలో శంకరయ్యకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా డిపిఆర్ఓ శీలం శ్రీనివాస్ మాట్లాడుతూ శంకరయ్య టీము లీడర్ గా తన విధుల నిర్వహణలో అందర్నీ సమన్వయం చేస్తూ నిబద్ధతతో పనిచేసి ప్రభుత్వ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేశారని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో కళాజాత కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించడంలో ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు.తన సేవలకు గుర్తింపుగా శంకరయ్యను సత్కరించి, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది రంజిత్, శ్రీనివాస్, కుమార్, ప్రవీణ్, రవి, రజిత, శ్యామల, శిరీష, స్వప్న, స్వాతి, నాగమణి పాల్గొని శంకరయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థులకు ఆల్బెండాజోల్ మాత్రల పంపిణీ

**ముధోల్, జూలై 13 మీడియా టుడే జిల్లా ప్రతినిధి :**



జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నిర్మల్ జిల్లా ముధోల్ మండలం తరోడ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సోమవారం ఆల్బెండాజోల్ మాత్రలను పంపిణీ చేశారు. తరోడ ఆరోగ్య ఉపకేంద్ర దానికి చెందిన ఎంఎల్‌హెచ్‌పీ వైద్యులు అసరర్ సిద్దిక్ విద్యార్థులకు ఆల్బెండాజోల్ మాత్రలను అందజేసి వాటి ప్రాముఖ్యతను వివరించారు. చిన్నారుల్లో నులిపురుగుల నివారణ, రక్తహీనత తగ్గింపు, శారీరక మరియు మానసిక ఎదుగుదలకు ఈ మాత్రలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ప్రతి విద్యార్థి ఆరోగ్య శాఖ సూచనల మేరకు ఆల్బెండాజోల్ మాత్రలను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం, గోర్లు చిన్నగా ఉంచుకోవడం వంటి ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, ఏఎన్ఎమ్ సరస్వతి, ఆశ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆల్బెండాజోల్ మాత్రలను స్వీకరించారు.